సాహిత్యం
గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం  fb.com/vaartha

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

10-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 253 పేజీలు: 14 వెల: 6.50

ఢిల్లీ ఎన్నికలకు ఆప్ ఒంటరి పోటీ

జపాన్ పార్లమెంటును రద్దు చేసిన ప్రధాని

5లో



## దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా ఇక లేరు

**ముంబయి, అక్టోబరు 9:** టాటాసన్స్ ఛైర్మన్ ఎమిరిటస్, దిగ్గజపారిశ్రామికవేత్త రతన్ టాటా బుధవారం రాత్రి కన్నుమూసారు. గతకొంత కాలంగా ఆయన ఆరోగ్యసమస్యలపై బాధపడు తుండటంతో రెండోసారి ముంబయి ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయన్ను ఆసుపత్రి వైద్యులు ఐసియులోచేర్చి ప్రత్యేకనిపుణుల బృందం పరీక్షలు చేసింది. వృద్ధాప్యసంబంధిత సమస్యలతో రతన్ టాటా బాధపడుతున్నట్లు తెలిసిందే. 86ఏళ్ల రతన్‌టాటా తరచూ వైద్యపరీక్షలకు వెళుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా ఆయన ఆరోగ్యసమస్యల కారణంగానే ఐసియులో చేరినట్లు తెలుస్తోంది. టాటాసన్స్ ఛైర్మన్‌గా వైదొలిగిన తర్వాత మొత్తం టాటాసన్స్ గ్రూప్‌కంపెనీల బోర్డుకు ఛైర్మన్ ఎమిరిటస్‌గా వ్యవహరిస్తున్నారు. 1991లో స్టీల్ ఆటోస్‌కి ఛైర్మన్‌గా వచ్చారు.



బుధవారం బెజవాడ కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు తీసుకెళుతున్న సిఎం చంద్రబాబు దంపతులు

## దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 9, ప్రభాతవార్త :** బెజవాడ కనకదుర్గమ్మ బుధవారం శ్రీ సరస్వతీ దేవిగా భక్తులను అనుగ్రహించారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్ర సమర్పణ గావించారు. ముందుగా ఆలయ ఇఒ కెఎస్ రామారావు, ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ, ఆలయ కార్యాలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఆశీర్వచన మంత్రముల నడుమ మంగళవాయిద్యాలతో >>2

# జమిలి ఎన్నికలు సబబే

### మద్యం పాలసీలో జోక్యం చేసుకునే మంత్రులు, ఎమ్మెల్యేలను సహించను..

### నన్ను జైల్లో పెట్టి హింసించారు.. అందుకు కక్ష తీర్చుకోను: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో జమిలి ఎన్నికల విధానం స్వాగతించదగిన అంశమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. హర్యానాలో ఎన్డీఏ కూటమి హాట్రిక్ విజయం సాధించడం శుభపరిణామం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు చిరస్థాయిగా ఉండాలని కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఏటా ఏదో ఎన్నికలు ఒక రాష్ట్రంలో ఎన్నికలు రావడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకే సారి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందన్నారు. అన్నింటి ఒకేసారి ఎన్నికలు జరిగితే అభివృద్ధిపై దృష్టి సారించవచ్చు,ఇతర దేశాల్లో వృద్ధుల సమస్య పెరుగుతుంది. యువత,మన దేశానికి గొప్పబలం, విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం ధ్వంసం అయిందో గత అయిదేళ్లలో మనం రాష్ట్రంలో చూసామన్నారు. సుపరిపాలన వలనే వచ్చే లాభం చూసినందునే హరియాణాలో ఎన్డీఏ గెలిచిందన్నారు.రాష్ట్రంలో దేవాలయాలను పర్యాటకులను, భక్తులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేస్తామన్నారు.మూల నక్షత్రం సందర్భంగా సంప్రదాయకంగా శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్నామన్నారు.తన కుటుంబ సభ్యులంతా అమ్మవారి దర్శనానికి తరలివచ్చానన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను వేడుకున్నా అన్నారు. తెలుగు రాష్ట్రాల, దేశంలో ఉన్న దూర్గదేవి భక్తులకు దసరా శుభాకాంక్షలు అత్యంత విశిష్టమైన అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజు కనకదుర్గ అమ్మవారినిదర్శించుకోవడం నా అదృష్టం. దుర్గమ్మపై భక్తిభావం, విశ్వాసంతో రోజూ లక్షలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు.

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పించడం ఆనవాయితీ, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగ చేసుకుంటాం. రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లోముందుకెళ్లేలా



బుధవారం విజయవాడలో మీడియాతో సిఎం చంద్రబాబు

దీవించాలని అమ్మవారిని ప్రార్థించా అని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. దసరా శరన్నవరారతి ఉత్సవాల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కనకదుర్గ అమ్మవారికి చీర సారె సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం >>2

## రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్



దేవిడ్‌బెకర్ | డెమిస్ హాసబిస్ | జాన్ ఎం జంపర్

### ప్రొటీన్ల డిజైన్లపై వినూత్న ఆవిష్కరణ చేసిన బెకర్, హాసబిన్, జంపర్‌లు అత్యున్నత పురస్కారానికి ఎంపిక

**స్టాక్‌హోం, అక్టోబరు 9:** రసాయన శాస్త్రంలో విశేషకృషిచేసినందుకుగాను ముగ్గురు శాస్త్రవేత్తలకు 2024 సంవత్సరం నోబెల్‌పురస్కారాలు లభించాయి. ప్రొటీన్ల డిజైన్లకు సంబంధించిన పరిశోధనలకుగాను శాస్త్రవేత్తలు డేవిడ్‌బెకర్,డెమిస్ హాసబిస్, జాన్ ఎం జంపర్‌ను ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఎంపికచేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్‌సైన్సెస్ ప్రకటించింది కంప్యూటేషనల్ ప్రొటీన్ డిజైన్‌కుగాను బెకర్; ప్రొటీన్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్‌కుగాను డెవిడ్ జంపర్ >>2

## మలబార్ 2024 ఘనంగా ఆరంభం

### పాల్గొన్న భారత్,ఆస్ట్రేలియా, జపాన్, యుఎస్

### 18 వరకు సముద్ర మధ్యంలో విన్యాసాలు

**విశాఖపట్నం, అక్టోబరు 9 ప్రభాతవార్త:** తూర్పు నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో మలబార్ 2024 వేడుకలు బుధవారం ఇండియన్ నేవల్ షిప్ సాత్పురాలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల నుండి సీనియర్ నావికా , సైనిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పు నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్‌మాట్లాడుతూ బహుళ జాతీయ సముద్ర >>2





మలబార్ 2024లో పాల్గొన్న వివిధ దేశాల నావికా, సైనిక అధికారులు

## మద్యం దుకాణాలకు భారీగా దరఖాస్తులు

### తుదిగడువు 11కి పెంపు

**విజయవాడ,.అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మద్యం దుకాణాల లైసెన్సులకు భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. ఇప్పటి వరకు 3396 మద్యం దుకాణాలకుగానూ 39259 అప్లికేషన్లు రాగా వీటి ద్వారా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి రూ.785.18 కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తం 3396 షాపులకు రూ.2 లక్షల నాన్ రిఫండబుల్ అమౌంట్‌తో ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్‌తో పాటు ఆఫ్లైన్‌లోనూ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇవాళ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు నమోదు చేసుకునేందుకు అవకాశముంది.ఇక అక్టోబరు 11 >>2

## 14 నుంచి గ్రామాల్లో 'పల్లె పండుగ'

### పేదరికాన్ని పారద్రోలేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి: మంత్రి దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి, దేశ స్థాయిలో ప్రణాళికలను రూపొందించేటప్పుడు క్షేత్రస్థాయి ప్రజలు భాగస్వామ్యం ఎంతో అవసరం అని, ఆ దిశగా వివిధ రంగాలకు సంబంధించి దేశ స్థాయిలో వికసిత్ భారత్, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర ఎట్‌దరేట్‌ఆఫ్ 2047 రూపకల్పనకు అవసరమైన ప్రణాళికలను రూపొందించే క్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రాఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వాసిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, వివిధ రంగాల్లోని నిపుణులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ స్థాయిలో వికసిత్ భారత్, రాష్ట్ర ప్రభుత్వం స్థాయిలో స్వర్ణాంధ్ర ఎట్‌దరేట్‌ఆఫ్ 2047 పేరులో నవంబర్ 1వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విజన్ పత్రం రూపకల్పన దిశగా క్షేత్రస్థాయిలో పరిగణలోనికి తీసుకున్న అంశాలను జిల్లా స్థాయిలో సమీక్షించి రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ప్రణాళికలు రూపొందించే సమయంలో పైనుంచే చెప్పేవి అమలు చేస్తారని, కాని క్షేత్రస్థాయిలో చెప్పే సమస్యలు తావువుందనే విమర్శలు ఉన్నాయని, ఇటువంటి వివాదాలకు తావు ఇవ్వకుండా పారదర్శకంగా ఆర్థికాభివృద్ధి, సామాజి కాభివృద్ధి, వాతావరణ సుస్థిరతలపైన దృష్టి సారించి దార్శనియక పత్రం రూపకల్పన చేయాలన్నారు.

విజనరీ ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజన్ 2020 రూపకల్పన చేసి ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. భారతదేశం సమగ్రాభివృద్ధి సాధించాలనే లక్ష్యంగా 2047 నాటికి వికసిత్ భారత్.. స్వర్ణాంధ్ర ఎట్‌దరేట్‌ఆఫ్ కింద ప్రపంచ మూడు అగ్రగామి ఆర్థిక శక్తుల్లో ఒకటిగా ఎదగాలని కోరుకోవడం జరుగుతుందన్నారు.

# 2028 దాకా ఉచిత రేషన్

### • ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ • సరిహద్దుల్లో రూ.4406 కోట్లతో 2280 కి.మీ. రోడ్ల నిర్మాణం • కేంద్ర కేబినెట్ నిర్ణయాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకాన్ని వచ్చే 2028 డిసెంబరు వరకూ పొడిగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకంలో ప్రజలకు పౌష్టికాహారలోపం నివారణకు అనుగుణంగా ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీచేసేందుకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలని నిర్ణయించింది. ప్రదాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం ఈ పథకాన్ని 2028 డిసెంబరువరకూ పొడిగించాలని నిర్ణయించింది. ఈపథకం వల్ల దేశంలో 80 కోట్లమధ్య ప్రజలకు మేలు జరుగుతుందనిపూర్తిగా కేంద్రనిధులతోనే అమలుచేస్తున్నట్లు కేంద్ర సమాచారమంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. ఆహార సబ్సిడీలోభాగంగా కేంద్ర ప్రభుత్వం నూరుశాతం నిధులతో బలవర్ధక వరి కార్యచరణను అమలుచేస్తోంది. ప్రధానమంత్రి గరీబ్‌కల్యాణ్ యోజన కింద ఈపథకం అమలుచేస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూడా జాతీయ పౌష్టికాహార భద్రత ప్రాధాన్యతను గుర్తుచేసారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారానే ఈఫోర్టిఫైడ్ బియ్యాన్ని పంపిణీచేసేందుకు నిర్ణయించారు. ఇతర సంక్షేమపథకాలు సమీకృత శిశు అభివృద్ధిసేవలు, పిఎం పోషన్ పథకం కింద అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో అమలుకు నిర్ణయించింది. రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు ఈపథకాన్ని ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 2022 ఏప్రిల్‌లోనే రూపకల్పనచేసి 2024 మార్చినుంచి అమలుచేసేందుకు నిర్ణయించారు. మొత్తంమూడుదశల్లోను పూర్తిగా అమలు చేసారు.

దేశవ్యాప్తంగా ఈ ఫోర్టిఫైడ్ బియ్యం ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని సంక్షేమపథకాల్లోను అమలు చేయాలని నిర్ణయించిన లక్ష్యం మార్చినెలాఖరు నాటికే అధిగమించినట్లు ప్రజాపంపిణీశాఖ ప్రకటించింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేప్రకారం చూస్తే 2019-2021 మధ్యకాలంలో భారత్‌లో రక్తహీనత అనేది ప్రబలంగాఉంది. దీనివల్ల చిన్నారులు, మహిళలు నడివయసు దాటిన పురుషులో కూడా ఈసమస్య పెరుగుతూ వస్తోంది. వారి ఆర్థికవనరులు కూడా అంతంతమాత్రంగానే ఉండటంతో ఈ కుటుంబాలు అనారోగ్యం బారినపడుతున్నాయి. ఇనుము, ఇతర విటమిన్లు, ఖనిజ వనరుల లోపాలు బిటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్ వంటి లోపాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. దీనివల్ల జనాభా ఉత్పాదకతపైనా ప్రభావంచూపిస్తోంది. రక్తహీనతను అధిగమించేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఫోర్టిఫైడ్ ఆహార పథకాన్ని ఎక్కువ వినియోగిస్తున్నారు. ఇందులో సూక్ష్మస్థాయిలో పౌష్టిక వనరులుఅందించేందుకు బియ్యం ఒక్కటే సరైన వనరుగా నిర్ణయించారు. దేశంలో 65శాతం జనాభా గింజ ఆహార ఉత్పత్తులనే వినియోగిస్తున్నారు. అంటే బియ్యాన్నే ఆహారంగా ఎక్కువ తీసుకుంటారు. ఫోర్టిఫైడ్‌బియ్యం ఉత్పత్తులవల్ల ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి పౌష్టికవనరులు దండిగా ఉంటాయని ఎఫ్ఎస్ఎస్ఎఐ అధీకృత బియ్యంమాత్రమే పంపిణీ చేయాలనికేబినెట్ సూచించింది. అలాగే రాజస్థాన్ పంజాబ్‌లలో ఉన్న సరిహద్దు రోడ్లనిర్మాణానికి కూడా నిధులు కేటాయించింది. 2280 కిలో మీటర్లరోడ్లను 4406 కోట్లరూపాయలతో నిర్మించి సరిహద్దుల్లోమౌలికవనరులు పెంచుకునేందుకు కృషిపెంచాలనినిర్ణయించింది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధితరహాలోనే



సరిహద్దుల్లో మౌలికవనరులు పెంచుకునేందుకు ఈ నిర్మాణాలు దోహదంచేస్తుందన్నారు. సరిహద్దుల్లో రోడ్లు, టెలికాం, జలవనరుల సరఫరా, ఆరోగ్యం, విద్య రంగాలుకూడా అభివృద్ధిచెందుతాయి. గ్రామీణ జీవనోపాధి పెరుగుతుందని, సరిహద్దుల్లో రవాణా కనెక్టివిటీ పెంచుకోవచ్చని హైవేకు సమాంతరంగా సరిహద్దురోడ్లు నిర్మాణంజరగాలని కేబినెట్‌లోచర్చించి ఆమోదించారు. అలాగే గుజరాత్‌లో నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్‌ను నిర్మించేందుకు కేబినెట్ ఆమోదించింది. గుజరాత్‌లోని లోథల్‌లో ఈకాంప్లెక్స్‌ను నిర్మించాలని నిర్ణయించారు.

# రెడ్ బుక్‌కు భయపడం 'గుడ్ బుక్'లు రాస్తాం

### -మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి



**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెడ్‌బుక్ అంటూ నాటకాలకు తెరలు తీస్తున్నారని ఎపి మాజీ సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ఆరోపించారు.ఎర్రబుక్ అనేదేమన్నా పెద్ద పనా, ఎప్పుడులేని దుష్ట సంప్రదాయాన్ని చంద్రబాబు ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు.ఆయన బుధవారం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిపై ప్రజల్లో సానుకూల భావన లేదన్నారు.ఆ కూటమి డొల్లతనం బయట పడిందన్నారు.నారా లోకేష్ సొంత నియోజకవర్గం మంగళగిరిలో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో జగన్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్‌బుక్‌లు తమ వాళ్లు చాలానే సిద్ధం చేస్తున్నారన్నారు.ఇప్పుడు నేను వద్దని చెప్పినా మా వాళ్లు కుడా బుక్స్ మెయింటెన్ చేయడం మొదలుపెడుతున్నారు.అన్యాయం చేసే వారి పేర్లను,అలాంటి అధికారుల పేర్లను రాసుకుంటున్నారు.అదే సమయంలో మేము గుడ్‌బుక్‌కూడా రాసుకోవడం మొదలు పెట్టామన్నారు. పార్టీకి మంచి చేసిన వారిని కష్టపడే వారిపేర్లను కూడా రాసుకుంటున్నామన్నారు.వారికి తప్పకుండా అవకాశాలు, ప్రమోషన్లు ఉంటాయన్నారు.

మనం అన్ని విషయాలో ధైర్యంగా అడుగులు వేసామన్నారు.పార్టీ పరంగా కొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నామన్నారు. ఇప్పుడు పరిస్థితులు ఏంటో మీరు చూడండన్నారు.ప్రతి అంశంలోను తిరుగోమనం కనిపిస్తోందన్నారు. వివక్ష,పక్షపాతం కనిపిస్తున్నాయి.కష్టాల నుంచే నాయకులు పుడతారు. నన్ను 16 నెలలు జైలుల్లో పెట్టి తీవ్రంగా వేధించారు.అయినా ప్రజల ఆశీస్సులతో ముందడుగు వేసాం,ఇప్పుడు వేస్తాం. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం అన్నారు.

## దుర్గగుడి అధికారులపై వేటు

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ దుర్గగుడి అంతరాలయం గేటు తాళాలు తీసి మూలనక్షత్రం బుధవారం రోజున ఒక వైకాంగ్రెస్ నేతకు అంతరాలయం దర్శనం చేయించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. దీంతో ఆలయ కార్యనిర్వహణాధికారి అందుకు బాధ్యుడిగా రహస్య కెమెరాలు,ప్రత్యక్షసాక్షులు కథనం మేరకు రత్నారెడ్డి అనే ఎగువ స్థాయి గుమాస్తా ఇందుకు బాధ్యుడని గుర్తించారు. వెంటనే అంతరాలయం గేటు తాళాలు తీసిన రత్నారెడ్డిపై వేటు వేసారు.ఈ కేసులో ఆలయ సూపరింటెండ్ హయగ్రీవరావు,జూనియర్ అసిస్టెంట్ బలరాంపైన కార్యనిర్వహణాధికారి క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.శ్రీదుర్గమ్మవారి ప్రత్యేక దర్శనాలకు విఐపీ పాస్‌లతో రావడం కుడా తీవ్ర విమర్శకు దారి తీసింది. అన్య మతాలకు చెందిన కొందరికి విఐపీ పాస్‌లు ఇచ్చారని ఇది ఎలాసాధ్యమనే ప్రశ్నలు తలెత్తున్నాయి.ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ జి.సృజన ఇటువంటి వాటిని అరికట్టేందుకు విఐపీ పాస్‌లను నిర్దేశింత స్లాట్‌లో అనుమతించే విదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



బుధవారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన మోపిదేవి,బీదా

## టిడిపి గూటికి మోపిదేవి, బీదా

**విజయవాడ.అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల వైకాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజ్యసభ మాజీ సభ్యులు మోపీదేవి వెంకటరమణ, బీదా మస్తాన్‌రావు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు వ్యక్తిగత మజిలీ కార్యాయలంలో ఆయన సమక్షంలో వారు టీడీపీ చేసారు.వారిని పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాధరంగా చంద్రబాబు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పలువరు మంత్రులు,ఎంపీలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఆగస్టులో వైకాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంత పాటు ఆ పార్టీ ద్వారా ఎన్నకైన రాజ్యసభ సభ్యత్వానికి రాజనీమా చేసారు.వారి రాజీనామాలను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆమోదించారు.ఈ నేపథ్యంలో వారు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేసారు.



బుధవారం బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో వేదపండితుల ఆశీర్వచనం అందుకుంటున్న సిఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు

# పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం

>> పూలమాలలతో సిఎం నారా చంద్రబాబు నాయుడు దంపతులను, నారా లోకేష్ దంపతులను స్వాగతించారు. అమ్మవారికి పట్టువస్త్ర సమర్పణ అనంతరం సిఎం చంద్రబాబు నాయుడుకుటుంబ సభ్యులకు వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అమ్మవారి దర్శనానంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంద్రకీలాద్రిపై మీడియాతో మాట్లాడుతూ తెలుగురాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో ఉన్న దుర్గమ్మ భక్తులందరూ శుభిక్షంగా వుండాలని ఆకాంక్షిస్తున్నామని, అఖిలాండకోటి బ్రహ్మాండాలకు అధినాయకిగా విరాజిల్లే కనకదుర్గమ్మ సకల విద్యలను ఒసగే చదువుల తల్లిగా శ్రీ సరస్వతీ దేవిని జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం రోజున దర్శించుకోవడం నా భాగ్యంగా భావిస్తున్నాను. అమ్మవారిపై భక్తిభావంతో భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ఆనవాయితీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పణ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా మనం దసరా పండుగ జరుపుకుంటున్నాం. మంచి అభివృద్ధి పదంలో నడిచేలా అమ్మవారిని ప్రార్థించానన్నారు. భక్తుల పరంగాను, ఆదాయ పరంగాను శ్రీ వెంకన్న స్వామి ఆలయం తరువాత దుర్గమ్మ ఆలయం అతి పెద్ద విశిష్టతను కలిగి వుంది. దుర్గమ్మను దర్శించుకుంటే విజయానికి ఢోకా వుండదనేది భక్తుల విశ్వాసం. అలాగే దుష్టశక్తులను పారద్రోలుతుందనే విశ్వాసం భక్తులకు ఉంది. భక్తివున్నవాళ్లు మాత్రమే దేవాలయానికి రావాలి. అప్పుడే భక్తికి సార్ధకత ఏర్పడుతుంది అన్నారు. మంగళవారం వరకు 5,85,651మంది, బుధవారం మధ్యాహ్న 1గంటలోపు 67,936 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నార న్నారు. లక్షా ఏడు వేల మందికి అన్న ప్రసాదం, 8,76,100 మంచినీటి బాటిళ్లను, 12 లక్షల 55వేల నీటిప్యాకెట్లను, 1,23,000 మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు అందించడం జరిగింది. ఈ సంవత్సరం జరిగిన ఏర్పాట్లు అభినందనీయమ న్నారు. దేవాదయ శాఖ మంత్రి, దేవాదయ కమీషనర్ సత్యనారాయణ, ఆలయ ఇఒ కెవిస్ రామారావు తదితర అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు దసరా ఉత్సవాల ఏర్పాట్లలో భాగస్వాములు అవ్వడం చాలా సంతోషకరమని, ఆలయ అలంకరణ పారిశుధ్యం, తాగునీటి సరఫరా, అన్న ప్రసాద వితరణపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ సంవత్సరం దుర్గమ్మ దయవల్ల వర్షాలు బాగా పడ్డాయి. ఎన్నడూలేనివిధంగా కృష్ణమ్మ పొంగి పొర్లుతోందని, పేదరికం లేని సమాజం కోసం అందరూ ఒక లక్ష్యంగా పనిచేయాలని దేవాలయాల్లో, ప్రార్థనాలయాల్లో భక్తుల మనోభావాలకు నుగుణంగా నడచుకునే విధంగా సంప్రదాయాలను పాటిస్తామని, చట్టాలను గౌరవిస్తామని, ఒక ఆనవాయితీగా ప్రతి ఆలయానికి పూర్వ వైభవం వచ్చేవిధంగా కార్యక్రమాలు చేపడతామన్నారు.

# జమిలి ఎన్నికలు సబబే

>> సిఎం మాట్లాడుతూ తిరుమల శ్రీవారి తరువాత రెండో అతిపెద్ద దేవాలయం విజయవాడ కనకదుర్గమ్మ , దుర్గమ్మను తలచుకున్నా పూజ చేసినా విజయానికి ఢోకా ఉండదనేదిభక్తుల నమ్మకం. దేవాలయాల్లో పవిత్రతను ఆద్యాత్మిక స్ఫూర్తిని పెంచే భాద్యత అందరిపైనా ఉంది. వినూత్నంగా ఈ ఏడాది సేవా కమిటీ సభ్యులను నియమించి భక్తులకు సేవలు అందించేలా చేశాం. దేవాలయాలకు వచ్చే ప్రతి వ్యక్తి నమ్మకంతో వస్తే జీవితం సార్ధకం అవుతుంది అన్నారు.

రాబోయే రోజుల్లో ఆలయాలకు ఆదాయం వీఐపీల కంటే పేదల ప్రజలే ధ్యేయంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా పాలకమండలి నిర్ణయాలు ఉంటాయి. దేవాలయాల సాంప్రదాయాల చట్టాలను ఆనవాయితీలను గౌరవిస్తాం. ప్రతి దేవాలయానికి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం అని సిఎం అన్నారు. రాష్ట్రం వచ్చే అయిదేళ్లలో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి సాధించడం ఖాయమన్నారు.

గత అయిదేళ్లలో అందరికంటే ఎక్కువ ఇబ్బంది పడింది తానేనని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. 53 రోజులు జైల్లో ఉన్నది తానేనన్నారు. తనని చంపాలని చూసారనే ప్రచారం జరిగిందన్నారు. తాను ఉన్న ఉన్న జైలుపై డ్రోన్లు కుడా ఎగుర వేసారన్నారు. తన ప్రతి కదిలికను గమనించడానికి జైలు గదిలో సిసి కెమెరా కూడా పెట్టారన్నారు. కనీసం వేడి నీళ్ల ఇవ్వకపోగా, దోమలు కుడుతుంటే కనీసం దోమ తెర లేకపోవడంతో ఎంతో ఇబ్బంది పడ్డానన్నారు. ఇంత అనుభవించిన తాను బయటకు రాగానే ముందు కక్ష తీర్చుకోవాలి కదా అన్నారు. తనది ఆ స్వభావం కాదన్నారు. గత అయిదేళ్ల బాధలు పడిన వారి సంగతులన్ని తనకు తెలుసునన్నారు.

అన్యాయంగా వారిపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. తప్పులు చేసిన వారిని తమ ప్రభుత్వం కచ్చితంగా శిక్షిస్తుందన్నారు. మద్యం వ్యవహారంలో జోక్యం చేసుకునే మంత్రులు, ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను సహించనన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, మంత్రులు కొల్లు రవీంద్ర ,ఆనం రామనారాయణరెడ్డి, విజయవాడ పశ్చిమ ఎంఎల్ఏ యలమంచిలి సత్యనారాయణ (చౌదరి)పాల్గొన్నారు.



బుధవారం దుర్గమ్మను దర్శించుకున్న డి.సిఎం పవన్ కల్యాణ్‌ను, ఆయన కుమార్తె ఆద్యను సత్కరిస్తున్న ఆలయ అధికారులు,అర్చకస్వాములు

## కుమార్తెతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్న

# డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయవాడ కనక దుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కుమార్తె ఆద్యతో కలసి విచ్చేశారు. మూలా నక్షత్రంలో సరస్వతిదేవి అలంకారంలో ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన కోసం ప్రత్యేక పూజలు చేసారు. ఆయనకు ఆయన కుమార్తె ఆద్య క్షేమం కోరుతూ వేదాశీస్సులు అందించారు. ఆయనకు ఆలయం తరపున అమ్మవారి చిత్రపటం ప్రసాదం, పట్టువస్త్రాలు అందించారు. ఆయనను అనుసరించి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ఇరిగేషన్ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు దుర్గమ్మను దర్శనం చేసుకున్నారు. ఈ రోజు మూల నక్షత్రం కావడంతో అమ్మవారి సరస్వతి దేవి అలంకృతమయ్యారు. శారదాదేవిగా ఆమెను దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు జి,సృజన ఆధ్వర్యంలో భక్తులకు పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.

# ముగ్గురికి నోబెల్

>> ఈపురస్కారాలు అందుకుంటున్నారు. ప్రొటీన్ల నిర్మాణక్రమానికి సంబంధించి వర్చువల్‌గా 200 మిలియన్ ప్రొటీన్లను శాస్త్రవేత్తలు గుర్తించారని కమిటీ వెల్లడించింది. వైద్యవిభాగంలో మొదలైన నోబెల్‌పురస్కారాలప్రధానం ఈనెల 14వరకూ కొనసాగుతుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలనుప్రకటించగా ముందురోజు భౌతిక శాస్త్రంలో నోబెల్ అవార్డులు ప్రకటించారు. రసాయన శాస్త్రంలో నోబెల్ విజేతలు ప్రకటించిన తర్వాత గురువారం సాహిత్యం, శుక్రవారం నోబెల్ శాంతిబహుమతి 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లు ఉంటాయి. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్ వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్‌పేరిట ప్రపంచంలోని వివిధరంగాల్లో విశేష సేవలందించినవారికి ఈ అవార్డునుప్రధానం చేస్తున్నారు. 1896లో ఆల్‌ఫ్రెడ్‌నోబెల్ మరణించగా 1901నుంచి ఆయన ట్రస్టుద్వారా ఈ అవార్డులను ఏటా ప్రధానంచేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్‌క్రోనార్లు అంటే పదిలక్షల డాలర్ల నగదు అందుతుంది. డిసెంబరు 10న నిర్వహించే కార్యక్రమంలోనే విజేతలకు అవార్డులు పంపిణీచేస్తారు. గత ఏడాది కెమిస్ట్రీలో ముగ్గురికి అందచేసారు.

క్వాంటం డాట్‌లపై చేసినకృషికి ముగ్గురికి అవార్డులు వచ్చాయి. ప్రకాశవంతమైన రంగుల కాంతిని విడుదలచేసే కొన్ని నానోమీటర్ల వ్యాసం కలిగిన చిన్న కణాలు, రోజువారి జీవితంలో ఎలక్ట్రానిక్స్, మెడికల్ ఇమేజింగ్ వంటి వాటి అప్లికేషన్లపై ముగ్గురుశాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలకుగాను ఈ అవార్డులు లభించాయి.

## రాష్ట్రంలోని సాగునీటి సంఘాలకు

# 16న నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ, అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని సాగునీటి సంఘాలకు ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు ఎపి ఇరిగేషన్‌శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. 6219 సాగునీటి సంఘాలు, 252 డిస్ట్రిబ్యూటరీలు, 56 ప్రాజెక్టుక కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాగునీటి సంఘాల ఎన్నికలపై కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, ఎస్ఈలతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి మాట్లాడారు. కొత్త జిల్లాల ప్రకారమే సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఇంజినీర్ ఇన్‌చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు కూడా కమిషనర్ రామసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# దరఖాస్తులు

>> వరకు మద్యం షాపుల దరఖాస్తుల గడువును పెంచినట్లు అబ్కారీ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. మద్యం షాపుల కోసం నిర్దేశించిన దరఖాస్తుల సమర్పణ గడువును అక్టోబరు 11 వరకు పొడిగించినట్లు అబ్కారీ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. ఆన్‌లైన్‌తో సహా అన్ని విధానాలలో దరఖాస్తులకు అదే రోజు సాయంత్రం 7 గంటల వరకు అవకాశం ఉంటుంద న్నారు. అక్టోబరు 12,13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి, 14వ తేదీన ఆయాజిల్లాలలో కలెక్టర్ల పర్యవేక్షణలో మద్యం షాపుల కోసం లాటరీతీస్తారని వివరించారు. అదే రోజు కేటాయింపు ప్రక్రియను పూర్తిచేస్తామని అక్టోబరు 16వ తేదీ నుంచి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రైవేటుమద్యం షాపులు అందుబాటు లోకి వస్తాయని నిషాంత్ కుమార్ పేర్కొన్నారు.

# నేడు కేబినెట్ భేటీ

## కీలక అంశాలపై చర్చ

**విజయవాడ,అక్టోబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సచివాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు సిఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరుగనుంది. ఈ భేటీలో పలు కీలక ప్రతిపాదనలపై చర్చించనున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీ షెడ్యూల్‌లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినిహాయింపుపై కేబినెట్ నిర్ణయించే అవకాశం ఉంది. చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణకు కేబినెట్ ముందుకు ప్రతిపాదన రానుంది. దేవాలయాల పాలక మండలిని 15 మంది నుండి 17 మందికి పెంచే ప్రతిపాదప పైనా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. దేవాలయాల్లో చైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామ కానికి గ్రీన్ సిగ్నల్‌ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 5 లక్షల కంటే ఎక్కు ఆదాయం ఉన్న 1200 పైగా దేవాలయాల్లో ఈ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వ యోచిస్తోంది.

**THE GOVERNMENT OF BODOLAND**

Results of 09/10/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 007204
2nd Prize Rs.7000/- 12812
3rd Prize Rs.3500/- [illegible]

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 568067
2nd Prize Rs.7000/- 77992
3rd Prize Rs.3500/- [illegible]

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 415731
2nd Prize Rs.7000/- 25962
[illegible]

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 182634
2nd Prize Rs.7000/- 95034
[illegible]

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 335116
2nd Prize Rs.7000/- 24911
[illegible]

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 872985
2nd Prize Rs.7000/- 77833
[illegible]

**THE GOVERNMENT OF BODOLAND**

Results of 09/10/2024

M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 599199
2nd Prize Rs.7000/- 05495
3rd Prize Rs.3500/- [illegible]

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 671652
2nd Prize Rs.7000/- 64479
3rd Prize Rs.3500/- [illegible]

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 774371
2nd Prize Rs.7000/- 94166
[illegible]

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 463590
2nd Prize Rs.7000/- 17741
[illegible]

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 281927
2nd Prize Rs.7000/- 73544
[illegible]

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 523743
2nd Prize Rs.7000/- 16348
[illegible]

# ఘనంగా ఆరంభం

>> వ్యాయామం 28వ ఎడిషన్ గా ఈ నెల 18 వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశంతో పాటు ఆస్ట్రేలియా, జపాన్, యుఎస్ దేశాలు పాల్గొంటాయని చెప్పారు. భారతదేశం, యూఎస్ మధ్య ద్వైపాక్షిక వ్యాయామంగా 1992 లో మొట్టమొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. హార్బర్ వద్ద సముద్రంలో రెండు విభిన్న దశల్లో ఈ వ్యాయామం నిర్వహిస్తున్నామని మలబార్ 2024 ప్రత్యక్ష ఆయుధ కాల్పులు, సంక్లిష్టమైన ఉపరితలం, వాయు నిరోధక, జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ కసరత్తులు, ఉమ్మడి విన్యాసాలను చేస్తారని ఆయన వివరించారు. హైటెంపో ఈ వెంట్‌లో డిస్ట్రాయర్‌లు, ఫ్రిగేట్‌లు, కొర్వెట్‌లు, ఫ్లీట్ సపోర్ట్ షిప్‌లతో పాటు లాంగ్‌రేంజ్ మారిటైమ్ పెట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్, జెట్ ఎయిర్ క్రాఫ్ట్, ఇంటిగ్రల్ హెలికాప్టర్లు తోపాటు సబ్‌మెరైన్‌లు పాల్గొంటాయని చెప్పారు. ఇతర దేశాలతో మిత్రత్వం తోపాటు లక్ష్యాలను సాధించడానికి కీలకమైన సినర్జీని ఏర్పాటు చేసుకోవడానికి ఈ శిక్షణ ,ఉమ్మడిగా పనిచేసే సామార్థ్యాన్ని మరెంత మెరుగుపరచడానికి ఈ ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ వ్యాయామంలో అన్ని దేశాలను ఒక చోట చేర్చుతోందని భారత ప్రభుత్వ ధృక్పథం తోపాటు భద్రత మెరుగుపడుతుందని తెలియ జేశారు. జనరల్ యోసిహిడే యోషిడా, ఛీఫ్ ఆఫ్ స్టాఫ్, జాయింట్ స్టాఫ్, జపాన్ , అడ్మిరల్ స్టీఫెన్ కోహ్లర్, యుఎస్ పసిఫిక్ కమాండర్, వైస్ అడ్మిరల్ కట్సుషి ఒమాచి, జపాన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫ్లీట్ కమాండర్ ఆస్ట్రేలియన్ ఫ్లీట్ తోపాటు నావికదళల కమాండర్‌లు పాల్గొన్నారు.

# ఎపిలో కాంగ్రెస్‌ను పటిష్టం చేద్దాం

## రాహుల్ నాయకత్వంలో మళ్లీ మంచి రోజులు:

## తెలంగాణ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**తిరుపతి,అక్టోబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభంజనం మళ్లీ ప్రారంభమైందని, యువనేత,ఎంపి రాహుల్‌గాంధీ నాయకత్వంలో పార్టీకి మంచిరోజులు వస్తున్నాయని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మన మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత చేసేందుకు తనవంతు కృషి, సహకారం అందిస్తామని చెప్పారు. కాబోయే దేశ ప్రధాని రాహుల్‌గాంధీ అని, ఆయన ప్రధాని కాకుండా ఎవరూ ఆపలేరని అన్నారు. తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తిరుమల శ్రీవారి దర్శనానంతరం బుధవారం ఉదయం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు, తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు,రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, బిసిసెల్ మాజీరాష్ట్ర ఉపాధ్యక్షుడు బుల్లెట్‌రవి, చిత్తూరుజిల్లా ఎస్సీ విభాగం మాజీ అధ్యక్షుడు చిత్తూరుశివశంకర్, కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు విచ్చేసి గౌడ్‌కు పుష్పగుచ్ఛాలతో అపూర్వస్వాగతం పలికారు. తిరుపతిలోని ఓ హోటల్‌లో జరిగిన తిరుపతి, చిత్తూరుజిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. దేశంలో రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీకి పూర్వప్రభంజనం వస్తుందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్‌ను అధికారంలోకి రానీవ్వబోమని, అడ్డుకుంటామన్న వాళ్ళు నేడు తమ ఉనికిని చాటుకోలేకపోతున్నారన్నారు. ఎపిలో కూడా కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆహ్వానిస్తే తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలసి తానుకూడా కృషి చేస్తానన్నారు. పేద,బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అండఅని, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ్‌ను దుశ్శాలువతో సత్కరించారు.

# సిహెచ్‌సిలో ఐవి సూదులు కొరత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రౌతులపూడి సిహెచ్‌సిలో ఐవి సూదులు కొరత ఉన్నాయని, ప్రైవేట్ మెడికల్ షాపులో కొనుక్కుని తెస్తే సెలైన్ బాటిల్స్ పెడతారని వైద్యులు చెబుతున్నారని పలువురు పేషెంట్లు పేర్కొన్నారు. బయట ఒక్కో షాపు వద్ద ఒక్కొక్క రేటుతో అమ్ముతున్నారని వారు వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రి అని వైద్యం కోసం వస్తే ప్రైవేట్‌లో సూదులు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉందని బహిర్గతంగా వెల్లడిస్తున్నారు. సొమ్ములు లేకుండా వస్తే ఐవి కొనుక్కోలేని పరిస్థితితో వెనుదిరగాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఐవి సూది లేకపోతే సెలైన్ పెట్టే పరిస్థితి లేదు. 30 పడకల ఆసుపత్రికి వచ్చే బడ్జెట్ వల్ల కొరత ఉన్నట్లు హాస్పిటల్ సిబ్బంది తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 10-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
సప్తమి మ.12.32,
పూర్వాషాఢ తె.5.40
వర్జ్యం : మ.3.01-4.38
దు.ఉ.10.04-10.51 2) మ.2.48-3.35
శుభసమయం: ఉ.7.30-8.15,
సా.6.45-7.20
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కాంట్రాక్టలు అతికష్టం మీద దక్కించుకొంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును.

**వృషభం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. ఆస్తి వ్యవహారాలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయ సహకారాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభాలు.

**కర్కాటకం :** కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** ఆస్తి వ్యవహారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి. వివాహం ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**కన్య :** సన్నిహితుల సహాయంతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలకు, వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**మీనం :** మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మీడియా సమావేశంలో మంత్రులు అనిత, అనగాని, నారాయణ

# ప్రభుత్వం ఇన్ని పనులు చేస్తే జగన్‌కు కనిపించలేదా?

## మంత్రుల మండిపాటు

**విజయవాడ,.అక్టోబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మంత్రులు అనిత, అనగాని సత్యప్రసాద్ నారాయణ విమర్శించారు. వరద సాయంపై అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సుమారు 110 రోజుల పాలనలో ఎన్ని మంచి పనులు చేశామో తెలుసుకోవాలన్నారు. ఇకనైనా బురద రాజకీయాలు మానుకొని చేస్తున్న మంచి పనులు గుర్తించాలన్నారు. జగన్ పార్టీ అనుకూల ప్రచురణ,ప్రసార మాధ్యమాలు తప్పుడు కథనాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. పదేపదే దుష్ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వరద సాయం కింద మొత్తం ఖర్చయింది. రూ.601 కోట్లు. ఆహారానికి రూ.92.5 కోట్లు, తాగునీటికి రూ.11.2 కోట్లు మెడికల్ కేర్‌కు రూ.4.55 కోట్లు పారిశుద్ధ్యానికి రూ.22.56 కోట్లు ఖర్చయింది. ఎన్టీఆర్ జిల్లాల్లో రూ.139.44 కోట్లు ఖర్చు పెట్టాం.

వరదలతో తీవ్రంగా నష్టపోతే ఆదుకోవాల్సిందిపోయి విమర్శలు చేస్తారా? విపత్తు సమయంలో ఒకవైపు వరద, మరోవైపు వర్షపు నీటితో అతులాకుతమైంది. నాలుగు రోజులు నీళ్లఓనే ఉండటం వల్ల తాగునీటి సరఫరా లేదు. యుద్ధ ప్రాతిపదికన నీళ్లు ఇచ్చాం. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టే సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు మాకు ఆదేశాలిచ్చారు. పాలు బిస్కెట్లు ఇలా అన్నిరకాల వస్తువులు బాధితులకు వెంటనే అందజేశాం. పారిశుద్ధ్య నిర్వహణ కోసం బయట ప్రాంతాల నుంచి 7 వేల మందిని పలిపించాం.

మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 3 వేల మంది పనిచేశారు. మొత్తం 10 వేల మంది నిద్రాహారలు మానుకొని రాత్రింబవళ్లు కష్టపడ్డారు. రోడ్లు, ఇళ్లలో పేరుకున్న బురదను ఫైరింజన్ల ద్వారా శుభ్రం చేయించాం. ప్రభుత్వం ఇన్ని పనులు చేస్తే జగన్‌కు కనిపించలేదా? తేనుకూల మాధ్యమాలు ఉన్నాయని నోటి కొచ్చినట్లు అవాస్తవాలు రాస్తే, ప్రసారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

## మరణవార్త తట్టుకోలేక భార్య ఆత్మహత్య

**విజయవాడ,.అక్టోబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రేమించి వివాహం చేసుకుని జీవితాంతం తోడుగా ఉంటానన్న భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తట్టుకోలేక భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన విజయవాడలో చోటుచేసుకుంది. కొన్ని గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు మృతి చెందడం స్థానికంగా విషాదం నెలకొంది. ఎన్టీఆర్ జిల్లా అయోధ్యనగర్‌కు చెందిన రాచపూడి నాగరాజు (27) ప్రసాదంపాడులో ఒక హోటల్‌లో టిఫిన్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఉష అనే యువతిని ప్రేమించి నాగరాజు వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి వీరిద్దరూ అయోధ్యనగర్‌లో నివాసం ఉంటున్నారు. ప్రతిరోజు ద్విచక్రవాహనంపై నాగరాజు ప్రసాదంపాడుకు వెళ్లి ఉద్యోగం చేసి తిరిగి వస్తుంటాడు. ఇదే క్రమంగా మంగళవారం తెల్లవారుజామున ద్విచక్రవాహనంపై వెళుతుండగా వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని భార్య ఉషకు సమాచారం అందించారు. కుటుంబసభ్యులతో హుటాహుటిన బయలుదేరి వచ్చిన ఉష తన భర్త రక్తపుమడుగులో విగతజీవిగా పడి ఉండటంతో కన్నీరుమున్నీరుగా విలపించింది. అనంతరం గుణదల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేసి ఉష తన ఇంటికి వెళ్లిపోయింది. పది నిమిషాలలో వస్తానని వెళ్లిన ఉష ఎంతసేపటికీ రాకపోవడంతో ఆమె తల్లి ఆదిలక్ష్మి ఇంటికి వెళ్లింది. అప్పటికీ ఉష ఫ్యానుకు చీరతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. కొనఊపితో ఉన్న ఆమెను వెంటనే స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికీ ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దంపతులు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారని స్థానికులు పేర్కొన్నారు. ఒకరిని విడిచి మరొకరు ఉండలేని పరిస్థితి వారిద్దరి మధ్య నెలకొని ఉండేదని ఆ కుటుంబంతో చనువుగా ఉంటే పొరుగువారు తెలిపారు. భర్త లేకపోవడంతో తాను జీవించి ఉండలేనని భావించిన ఉష ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గుణదల, అజీత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించారు.

# అవగాహనతో సమష్టి కృషిగా సమన్వయ సేవలు

## - గరుడసేవ విజయవంతంపై అభినందనలు



**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యం లక్షమంది భక్తులు వస్తున్న తిరుమల కొండపై ఒక్కసారిగా 2.50 లక్షలమందికి సేవలుచేయడం టిటిడికి పెద్ద క్లిష్టమైన సమస్యకాదు....ఆపై వార్షిక బ్రహ్మోత్సవాల వేళ .అయితే టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీసుబ్బరాయుడు కొత్తవారు కావడం,బ్రహ్మోత్సవాల పై అనుభవం లేకపోయినా తమకున్న నైపుణ్యంతో మంగళవారం రాత్రి జరిగిన అత్యంత విశిష్టమైన దేవుని గరుడసేవరోజు విచ్చేసిన అశేషభక్తులకు నిరంతరాయంగా ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, టీ ఇతరత్రా ఆహారపదార్థాలు నిరంతరాయంగా పంపిణీచేయడం మాటలు కాదు. ఇదంతా నెలరోజుల క్రిందట నుండే పోలీసు,శ్రీవారిసేవకులు, విజిలెన్స్,టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయం సమిష్టి కృషితోనే సాధ్యమైంది. అత్యంత ప్రధానమెన గరుడవాహనసేవను విజయవంతం చేసి భక్తులకు సకల సేవలందించిన టిటిడి అధికారులు,సిబ్బంది, పోలీసు, స్కౌట్స్ గైడ్స్, శ్రీవారిసేవకుల సమిష్టి కృష్టిని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి,టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు,టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఇంజనీరింగ్ విభాగం,వైద్యవిభాగం ఉద్యోగుల, సిబ్బంది సేవలను బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. గరుడసేవకు భారీసంఖ్యలో భక్తులు తిరుమలకు తరలిరావడం, మాఢవీధుల్లోని గ్యాలరీల్లో దాదాపు 2.10లక్షలమంది భక్తులు వుండటం, చిన్నపాటి కొరత రానీయకుండా సకల సౌకర్యాలు,సేవలందించి భక్తుల మన్ననలు అందుకోవడం విశేషంగా పేర్కొన్నారు. దాదాపు 13,14గంటలు ఏమాత్రం కష్టమనిపించుకోకుండా ఆలయ మాఢవీధుల్లో చలించకుండా కూర్చున్న భక్తులకు ఉదారత భావంతో అన్నివిభాగాలు సేవలందించి భక్తులు ప్రశాంతంగా గరుడసేవను వీక్షించేలా చూశారు. సకల సౌకర్యాలు కల్పించి,భక్తుల ఆనందానికి కృషిచేసిన ,సేవలందించిన ప్రతి ఒక్క ఉద్యోగి, సిబ్బందిని, అన్ని విభాగాలను పేరుపేరునా టిటిడి ఉన్నతాధికారులు అభినందించడం రానున్న బ్రహ్మోత్సవాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఉద్యోగులు తెలిపారు.

# కాళరాత్రి అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. బుధవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాళరాత్రి అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకొసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరథాన్ని తీర్చుతున్నారు. రాహుకాల సమయంలో దేవి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి. కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు ముత్యాలమ్మగుడివీధి, పిట్టలవారి సందు మార్గంలోంచి కొండపైకి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పిండిదీపాలను వెలగించారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ వచ్చిన భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలు కల్పించటమే కాకుండా సకల సదుపాయాలు కల్పించాలన్నారు. ఆలయంలోనే కాకుండా అనుంబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. పోటీలు పడి అలంకారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి. పూర్వ కాలం నుంచి దసరా ఉత్సవాలంటే కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయమే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గుర్తింపు. ఇక్కడ 9 రోజులపాటు ఉత్సవాలను నిర్వహిస్తారు.

# లోబావిలోని సత్రాల నిర్వహణ అధ్వాన్నం

## - ఇఒ ఆకస్మిక తనిఖీల్లో బయటపడ్డ బాగోతాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సిబ్బంది పని తీరు అస్తవ్యస్తంగా మారింది. బుధవారం ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఆలయానికి సమీపంలోని లోబావిలో వందల కోట్లు వెచ్చించి నిర్మించిన అతిథి గృహాలకు సంబంధించిన నిర్వహణపై ఆయన తీవ్ర అసంతృప్తి చెందారు. దేవస్థానం నుంచి జీతాలు తీసుకుంటూ బాధ్యతగా విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులు విధులకు దుమ్మాకొట్టి ఎక్కడున్నారో అంతుతెలియని స్థితి చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తుల సౌకర్యార్థం లోబావిలో రూ.16కోట్లతో 125 గదులతో గంగా సదన్, కైలాసనదన్‌లు నిర్మించారు. అలాగే టిటిడి రూ.5కోట్లతో చక్కటి డార్మెంటరీలతో కూడిన భవనాలు నిర్మించారు. చక్కటి వాతావరణంలో నిర్మించిన అతిథి గృహాలకు సంబంధించి సరైన ప్రచారం లేక కోట్లు వెచ్చించినా భక్తులకు సదుపాయాలు చేకూరటం లేదు. ఇక్కడకు వెళ్ళాలంటే ట్రాన్స్‌పోర్టు సమస్యగా మారింది. అయితే దేవస్థానం అధికారులు ఈ ప్రాంతాన్ని మరో ప్రపంచంలా తీర్చి దిద్దారు. బుధవారం ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఎవ్వరికి సమాచారం ఇవ్వక స్కూటిలో తానొక్కడే అతిథి గృహాల వద్దకు వెళ్ళారు. అక్కడ పని చేసే సిబ్బంది లేదు. దాంతో ఇఒకు ఎక్కడలేని ఆగ్రహం వచ్చింది. అక్కడ పని చేసే ఉద్యోగులు ఎవరు? అని ఆరా తీసారు. ఇక్కడ నుంచే ఓ మహిళ ఉద్యోగికి సంబంధించి మెసేజ్ పెట్టారు? మేడమ్ ఎక్కడ? అని. సత్రాల నిర్వహణ బాధ్యత ఎవరిది? ఆవరణను చక్కగా తీర్చి దిద్ది చెత్తాచెదారంతో నిండి ఉండటాన్ని గుర్తించారు. ఇక మూడు సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా బెడ్స్ పడేసారు. పనికి రాని వస్తువులు అడ్డదిడ్డంగా పడేసి ఉండటాన్ని గుర్తించిన ఇఒ ఇంజనీరింగ్ అధికారులపై కస్సు బుస్సు అన్నారు. వెంటనే వాటిని వేలం వేసి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అక్కడ నుంచి నక్షత్ర వనానికి వెళ్ళారు. అక్కడ నిర్వహణ పరమ అధ్వాన్నంగా ఉన్నట్లు గుర్తించారు. ఓ చోట బోర్డు ఉంది కానీ చెట్టు లేదు. దాంతో ఆయన ఇక్కడ ఎవరు పని చేస్తున్నారంటూ సిబ్బందిపై చిర్రుబుర్రు లాడారు. దేవస్థానం సొమ్ములు లక్షలలకు లక్షలు జీతాలు తీసుకుంటూ కనీసం చెట్టను కాపాడలేరా? అంటూ ఆవేదన వ్యక్తం చేసారు. అక్కడ నుంచి గోశాలకు వెళ్ళి పరిశీలించారు. అక్కడ నోరులేని జీవాలకు గడ్డి వేసారు. కానీ నీళ్లు పెట్టలేదు? ఇదేమి చోద్యమంటూ ఆయన తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. కాగా సమీపంలోని నందనవనం,హరితాభివృద్ధి అమలు పరిస్తితిని పరిశీలించారు. ఇక్కడ పని చేయాల్సిన సిబ్బంది ఎక్కడంటూ అందుబాటులో ఉన్న వారిని ప్రశ్నల వర్షంలో ముంచెత్తారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇఒ ఒక్క క్షణం కార్యాలయంలో కూర్చోటం లేదు. ప్రతిరోజూ ఆకస్మిక తనిఖీలు, పరిశీలనల పేరుతో గడ గడ లాడిస్తున్నారు. ఏ క్షణంలో ఇఒ ఎక్కడ దర్శన మిస్తారో అని దిన దిన గండంగా విధులు నిర్వహిస్తున్నారు. ఐదేళ్ళలో వ్యవస్థ బాగా దారి తప్పింది. లోబావిలో పని చేసే హరితాభివృద్ధి సిబ్బంది అంతా పలుకుబడితో ఆలయంలో తిష్టవేసారు. అక్రమ సంపాదనలకు అలవాటు పడ్డారు. ఇప్పుడు అధికారి ఖచ్చితంగా వ్యవహారించటంతో సిబ్బందికి మింగుడు పడటం లేదు.



అడ్డదిడ్డంగా పడివున్న వస్తువులు, చెట్టు లేని చోట బోర్డు ఉన్న దృశ్యం



# సరస్వతిమాతగా దుర్గాదేవి అభయం

**తిరుపతి,అక్టోబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంతో పవిత్రమైన దేవీనవరాత్రుల సందర్భంగా నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్ల దత్తాత్రేయమందిరంలో కొలువుదీరిన దుర్గాదేవి బుధవారం సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చదువుల తల్లి సరస్వతీదేవిగా అలంకరించిన దత్తాత్రేయమందిరం అర్చకులు ఉదయం నుండి సాయంత్రంవరకు ప్రత్యేక పూజలు, నివేదనలు చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ దంపతులు అమ్మవారికి ప్రత్యేకంగా ప్రసాద వితరణ చేసి భక్తులకు పంచి పెట్టారు. నవరాత్రుల్లో అమ్మవారి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

## మంత్రి సవిత



**విజయవాడ అక్టోబరు 9 ప్రభాత వార్త ప్రతినిధి:** బ్రాహ్మణుల సంక్షేమా నికి సీఎం చంద్ర బాబు నేతృత్వం లోని ఎన్డీయే ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని వారిని ఆర్థికంగా ఆదుకోడానికి చర్యలు చేపట్టిందని రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత తెలిపారు. బుధవారం ఆమె విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బ్రాహ్మణ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏయే పథకాలు అమలు చేస్తున్నారు. వాటి వల్ల ఎంతమందికి లబ్ది కలుగుతుంది అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్ పరిధిలో ఉన్న భూములు ఆస్తులు పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. బ్రాహ్మణుల్లో ఉన్న పేదరిక నిర్మూలనకు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను 2014లో సీం చంద్రబాబు ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎండీ ఎం.మహేశ్వరరెడ్డి జీఎం నాగ సాయి. అసిస్టెంట్ కమిషనర్ సుభ్రద తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

## తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్,



**తిరుమల,అక్టోబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే మనసు ఎంతో హాయిగా ఉంటుందని, బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి ఆశీస్సులందు కోవడం మరింతగా ఆనందం కలిగిం చిందని పలువురు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలేశుని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంఎల్‌సి శంబీపూర్‌రాజు, సినీనిర్మాత, దర్శకుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

# మాగుంట పార్వతమ్మ ఉత్తరక్రియలు



**నెల్లూరు,అక్టోబరు9 ప్రభాతవార్త-విద్య** ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామరెడ్డి సతీమణి, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ ఉత్తర క్రియలను బుధవారం నగరంలోని స్థానికి సరస్వతి నగర్‌లోని మాగుంట స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, వ్యాపార వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులైన ఎంపీమాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట రాఘవరెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణిగా, ఒంగోలు మాజీ ఎంపీగా, కావలి ఎమ్మెల్యేగా తనదంటూ ప్రత్యేక స్థానాన్ని పార్వతమ్మ సంపాదించుకుందని కొనియాడారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## హనుమంతునిపై 'వేంకటాద్రిరాముడు'



**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు బుధవారం ఉదయం ప్రియదాసభక్తుడైన ఆంజనేయుడిపై వేంకటాద్రిరాముడుగా మలయప్ప ఊరేగి భక్తులకు దర్శనమిచ్చాడు. తిరుమలలో జరుగుతున్న దేవదేవుని బ్రహ్మోత్సవాలలో బుధఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకు న్న తరువాత ఆలయం నుండి మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రో చ్ఛరణల నడుమ స్వామివారిని హనుమంత వాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతు లిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయవ మాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామి వారి వాహనం ముందు భక్తులు ఆదపమొక్కుల వాడా.... గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. హనుమంతుడు భగవత్‌భక్తులలో అగ్రగణ్యుడు. ఆంజనేయుడు వేంకటాద్రిరాముని మూపునవహించి తిరువీధులలో దర్శనమివ్వడం భక్తకోటికి ఆనందంకలిగించింది. అంజనీసుతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతి ప్రసాదిస్తున్నాడు. ఈ వాహనసేవలో పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారావు, సిఎం పేషీ కార్యదర్శి ఎవి రాజమౌళి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.

# 'స్వర్ణ' రథంపై 'శేషాద్రివాసుడు'

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలకొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీనివాసుడు బుధవారం సాయంత్రం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరో హించి భక్తులను కటాక్షించాడు. తిరుమలలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆరవరోజు బుధ వారం సాయంత్రం బంగారుదేవుడు శ్రీదేవిభూదేవిసమేతుడై బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. సంధ్యా సమ యంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణ రథోత్సం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్దనుండి బయలుదేరింది. సాయంత్రం 4గంటలకు శ్రీదేవిభూదేవిమలయప్పస్వామివారిని అర్చకులు విశేషాభరణాలతో అలంకరించారు. విశేషించి దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. ఈ స్వర ్ణ రథోత్సవంలో కల్యాణకట్టమిరాశీదారులు సమర్పించిన ఒక సువర్ణ ఛత్రాన్ని తొలుత రథంపై అలంకరించారు. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

FORM No. 3 (See Regulation-15(1)(a)/16(3)
DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

O.A. No.319 OF 2023

Bank of Baroda
And
M/s. Mani Cartoons represented by it's Partners and others

To,
D1: M/s. Mani Cartoons, represented by it's Managing Partner : Smt. Mani Angati, D.No.5-85, Anandapuram, Visakhapatnam - 530052.

SUMMONS

WHEREAS, OA /319/2023 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 20/12/2024.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.67,87,517.92/- (Application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 20/12/2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date 07th October, 2024
Sd/- Signature of the Officer
Authorized to issue summons

FORM No. 3 (See Regulation-15(1)(a)/16(3)
DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

Case No.: O.A. No.935 OF 2019

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Bank of Baroda
And
Sri Jillemudi Ramanjaneyulu and 2 others

To,
D1: Sri Jillemudi Ramanjaneyulu, S/o. Sri Srinivasa Rao, D.No.2-338, Guttikonda Village, Piduguralla (Mandalam), Guntur - 522413.
D2: M/s. Buzi Enterprises, rep.by it's Prop: Sri S. Umamaheswara Rao, D.No. 8-45B, B.C. Colony, Jogampeta, Golugonda, Visakhapatnam District - 531084.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA /935/2019 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 13/12/2024.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.60,23,607.14/- (Application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 13/12/2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date 07th October, 2024
Sd/- Signature of the Officer
Authorized to issue summons

# విశాఖ సాగరతీరానికి టిసిఎస్ హారం

## - టాటా గ్రూప్‌ని ఒప్పించి రప్పించిన మంత్రి లోకేష్
## - టాటా కన్సల్టెన్సీ సర్వీస్ విశాఖ ద్వారా 10వేల ఉద్యోగాలు


-ముంబైలో టాటా సన్స్ చైర్మన్ ఎం చంద్రశేఖరన్ తో లోకేష్ భేటీ

**విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త** అందాల విశాఖ సాగరతీరంలో టాటా కన్సల్టెన్సీ సర్వీస్ మణిహారంగా మెరవనుంది మెరుగైన జీతభత్యాలు అందించే 10వేల ఐటీ ఉద్యోగాలు యువతకు లభించనున్నాయి. యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఏపీకి ప్రఖ్యాత ఐటీ కంపెనీలు రప్పించి లక్షలాది మందికి స్థానికంగా ఉపాధి కల్పిస్తానని మాటిచ్చారు. ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా విశ్వప్రయత్నాలు చేసి టాటా గ్రూపు చైర్మన్ పెద్దలను ఒప్పించి విశాఖకు టీసీఎస్ ని రప్పించారు. ముంబై నగరంలోని టాటా సన్స్ ఆఫీస్ బాంబే హౌస్‌లో టాటా సన్స్ చైర్మన్ ఎం చంద్రశేఖరన్‌తో మంగళవారం ఏపీ ఐటీ ఎలక్ట్రానిక్స్ మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎంవో అడిషనల్ సెక్రటరీ కార్తికేయ మిశ్రా టాటా గ్రూప్ అధికారులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం కలిప్తున్న సౌకర్యాలు విశాఖలో ఐటీ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. వెంటనే టాటా కన్సల్టెన్సీ సర్వీస్ తమ సెంటర్‌ను విశాఖలో నెలకొల్పుతామని 10వేల ఉద్యోగాలు కల్పిస్తామని టాటా గ్రూప్ ప్రకటించింది. ఏపీ రాష్ట్రంలో ఈవీ ఎయిరో స్పేస్ స్టీల్ హోటల్‌స టూరిజం రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలు పరిశీలిస్తామని లోకేష్ కివివరించారు. ఈసందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ విశాఖలో ఏర్పాటు చేసి 10వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీ ్పడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీ ప్రఖ్యాత కంపెనీలను స్వాగతివస్తోందన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ పారిశ్రామికాభివృద్ధి లో ఏపీని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపేందుకు టిసిఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ పెట్టుబడి తొలి అడుగు కానుందని హర్షం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో దూసుకెళ్తామని ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటించారు. సీఎం ఆదేశాలతో తాను యువతకి రాష్ట్ర ప్రజలకి ఇచ్చిన మాట మేరకు మంత్రి నారా లోకేష్ ప్రఖ్యాత కంపెనీలను రప్పించేందుకు విశ్వప్రయత్నాలు చేసి విజయవంతం అయ్యారు. లులు,. ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్ సుజలాన్ ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఇప్పుడు లోకేష్ ఐటీ అభివృద్ధి లో గేమ్‌ఛేంజర్ కానున్న టాటా గ్రూప్‌ని ఒప్పించి మెప్పించి టీసీఎస్ రప్పించారు. టీసీఎస్ రాకతో ఐటీ హబ్‌గా విశాఖ, ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా మారనుంది ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రం కానున్నది అని అన్నారు.

# గుళ్లపల్లి జ్యోత్స్నకు న్యాయమూర్తుల నివాళి

## న్యాయవాది 'సుంకర'కు పరామర్శ
## నివాళులర్పించిన హైకోర్టు బార్ ప్రెసిడెంట్ చిదంబరం
## నేడు ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత


జ్యోత్స్నకు నివాళుర్పిస్తున్న ఎంఎస్‌జె సత్యానంద్ తదితర న్యాయమూర్తులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 9,ప్రభాతవార్త** ఉద్యమ కర్త,తరుణీ తరంగటాలు,సేఫ్ స్థాపనలో కీలక భూమిక వహించిన గుళ్ళపల్లి జ్యోత్స్న భౌతికకాయాన్ని సీతారామపురం లోని ఆమె ఇంటి వద్ద మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయమూర్తి ఎ.సత్యానందద్, న్యాయమూర్తులు ఇందిర,నాగేశ్వరరావు,లక్ష్మి,శ్రీధర్,శ్రీదేవి,సిబిఐ కోర్టు న్యాయమూర్తి,హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఎవి.శేషసాయి, తదితర న్యాయమూర్తులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. బార్ మాజీ అధ్యక్షులు చేకూరి శ్రీపతిరావు,కిలారు బెనర్జీ,శావన్నారాయణ,చోడిశెట్టి మన్మథరావు,పారిశ్రామికవేత్త కోగంటి సత్యన్నారాయణ,నగర ప్రముఖులు చలువాది మల్లిఖార్జునరావు,అమరావతి జెఎసి నాయకులు సుధాకర్,యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు,టిడిపి,వైసిపి,బిజెపి లీగల్ సెల్ న్యాయవాదులు,ఐఎల్ నాయకులు షరీఫ్,సుధాకర్ రెడ్డి,కార్పొరేటర్లు చెన్నుపాటిఉపారాణి,కుక్కల అనిత,విజయవాడ లోని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు,న్యాయాస్థాన సిబ్బంది,ఖమ్మం,నెల్లూరు,పశ్చిమగోదావరి,గుంటూరు తదితర జిల్లాలకు చెందిన ఇండియన్ లాయర్స్ యూనియన్ నాయకులు,ఎఐఎల్‌యూ రాష్ట్ర కార్యదర్శి నల్లూరి మాధవరావు,ఐలూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యన్నారాయణ,ఎపి హైకోర్టు బార్ అధ్యక్షులు కె.చిదంబరంలు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. బార్ కౌన్సిల్ సభ్యులు నర్రా బత్తుల మల్లేశ్వరరావు, చలసాని అజయ్‌కుమార్,ముప్పాళ్ళ సుబ్బారావు,పివి కృష్ణారెడ్డి,బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ ఘంటా రామారావు,సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబూరావు, దోనేపూడి కాశీనాథ్, సిపి ఎం పార్టీ మాజీ కార్యదర్శి పి.మధు,సిఐటియూ రాష్ట్ర నాయకులు వి.ఉమామహేశ్వరరావు,వైసిపి నాయకులు దేవినేని అవినాష్,శాసనసభ్యులు బోడె ప్రసాద్,గద్దె రామ్మోహన్,బోండా ఉమ,మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్,మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు,సిపిఎం పార్టీ కార్యదర్శి వి.శ్రీనివాసరావు,కె.సరోజ,సిపిఐ నాయకులు అక్కినేని వనజ,జి.కోటేశ్వరరావు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు,ఎపి బార్ కౌన్సిల్ చైర్మన్ ధ్వారకానాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ కృష్ణమోహన్,యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు,ఇతర జిల్లాల్లోని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు,ఎఐఎల్‌యూ రాష్ట్రకార్యదర్శి నల్లూరి మాధవరావు,ఐలూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యన్నారాయణ,ఇరు రాష్ట్రాల్లోని ఐలు నాయకులు, సేఫ్ ఆర్గనైజేషన్ నాయకులు, కార్యకర్తలు, స్వర్గీయ జ్యోత్స్నతో ఉద్యమ సాన్నిహిత్యం ఉన్న అనేక మంది నాయకులు పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ్ ఫోన్‌లో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్,గుళ్ళపల్లి జ్యోత్స్న భర్త సుంకర రాజేంద్రప్రసాద్‌ను ఫోన్‌లో పరామర్శించారు. ఐలా నాయకులు సంపర శ్రీను,ఆలూరి సుధాకరరావు,వేము కోటేశ్వరరావు, సప్పా రమేష్,వి.రాజారత్నం,సిపీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సిపిఎం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు, సిఐటియూ రాష్ట్రనాయకులు వి.ఉమా మహేశ్వరరావు తదితరులు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

గురువారం మధ్యాహ్నం 3 గంటలకు జ్యోత్స్న పార్థివ దేహాన్ని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలకు మెడికల్ విద్యార్థుల పరిశోధన నిమిత్తం అప్పగించనున్నట్లు జ్యోత్స్న భర్త సీనియర్ న్యాయవాది,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ తెలిపారు.

# సిఎంఆర్ పై సోషల్ మీడియాలో ట్రోలవుతున్న ప్రచారాన్ని నమ్మొద్దు

## -వైజాగ్ పటం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కంకటాల మల్లిక్




**విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త** సీఎంఆర్ పై సోషల్ మీడియాలో ట్రోలవుతున్న ప్రచారాన్ని నమ్మొద్దు అని వైజాగ్ పటం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంకటాల మల్లిక్ తెలిపారు. ఈనేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ సీఎంఆర్ షాపింగ్ మాల్ గత 4దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలలో సుపరిచితమైన బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకుని వేడుక ఏదైనా సిఎంఆర్ తోనే శుభారంభం అనే నానుడితో ప్రతి ఇంటా చెరగని ముద్రవేసిన సంస్థగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఇటీవల కాలంలో కొంతమంది పోటీదారులు సిఎంఆర్ ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో కావాలనే ఒక షోషల్ మీడియా పోస్టులో మార్ఫింగ్ చేసి మాల్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని ది వైజాగపట క్లాత్ మర్చంట్స్ అసియేషన్ ప్రెసిడెంట్ కంకటాల మల్లిక్ ఖండించారు. దీనివలన ప్రజలలో మంచి గుర్తింపు ఉన్న సంస్థలపై వ్యతిరేక భావం కలుగుతుందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తగినటువంటి ఆధారాలతో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో సైబర్ క్రైమ్ మాస్టారు ఉన్న ప్రతి పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయటం జరిగింది. కావున సిఎంఆర్ షాపింగ్ మాల్ పై ఇటువంటి దుష్ప్రచారాన్ని తెలిసీ తెలియక మరెవరికైనా పైన తెలిపిన పోస్టును ఫార్వార్డ్ చేసినయెడల సైబర్ క్రైమ్ చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనబడునని సీఎంఆర్ చైర్మన్ ఫౌండర్ మావూరి వెంకటరమణ విలేకరులసమావేశంలో ఆయన చెప్పడం జరిగింది. సిఎంఆర్ అంటే ప్రజలలో ఒక నమ్మకం కలిగిన సంస్థ సీఎంఆర్ తన వ్యాపార రంగంలోనే కాకుండా సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుండే సంస్థ దీనిపై ఇటువంటి తప్పుడు పోస్టులు ఎవరైనా పోస్ట్ చేసినప్పుడు ప్రజలందరూ దీనిని గమనించాలని కోరారు. ఏదైనా పోస్టు చేసినప్పుడు అది అవునా కాదా అని నిర్ధారణ చేసుకోవాలని కోరారు. ప్రజలలో మంచి గుర్తింపు ఉన్న సంస్థలపై వ్యతిరేకభావం కలుగుతుందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ది వైజాగపటం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ చైర్మన్ సిఐఐ ఆంధ్రప్రదేశ్ మురళీకృష్ణ అన్నారు. సీఎంఆర్ సంస్థల మీద సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం జరుగుతుంది మతపరమైన అంశాల్ని జోడించి ఫేక్ పోస్టులతో ప్రచారం చేస్తున్నారు. అలాంటి పోస్టర్ని ఎప్పుడు సిఎంఆర్ కూడా ముద్రించలేదు ఈ విషయాన్ని గమనించాలి దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఇటువంటి ఫేక్ పోస్టులను ఫార్వార్డ్ చేయవద్దని కోరుతున్నామన్నారు. దీనిపై ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై విచారణ జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ పూర్వపు ప్రెసిడెంట్ పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు.

# ఎఎన్‌యు దూరవిద్యలో 10సైన్స్ కోర్సులకు యుజిసి బ్యూరో అనుమతి

## - దరఖాస్తులకు ఆహ్వానం - దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వేంకటేశ్వర్లు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 9,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లోని రాజధాని వర్సిటీగా విరాజిల్లుతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులకు గుడ్‌న్యూస్ చెప్పింది. సైన్స్ కోర్సులు చదవాలని ఆకాంక్షతో ఉన్న ఉద్యోగులు,గృహిణులు,విద్యార్థులకు సువర్ణ అవకాశం లభించింది.యూజీసీ పరిధిలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్)కు పీజి సైన్స్ కోర్సుల కొనసాగింపు కోసం దరఖాస్తులు చేసుకున్నారు.ఆ దరఖాస్తులనున పరిశీలించిన డెబ్ తాజాగా 2024‘-25 విద్యాసంవత్సరానికి గాను 10సైన్స్ కోర్సులకు అనుమతి ఇచ్చారు.అందులో పిజి లో ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్,ఫుడ్ అండ్ న్యూట్రి షన్ సైన్స్,సైకాలజీ, స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్స్, మైక్రో బయాలజీ,కెమిస్ట్రీ, ఫిజిక్స్, జువాలజీ, బోటనీ కోర్సులకు అనుమతులు లభించాయి, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్స్ కోర్సులు పూర్తి చేయాలనుకున్న వారికి సదవకాశమని తెలిపారు.పది కోర్సులకు దరఖాస్తు చేసుకోగా అన్ని కోర్సులకు అనుమతి లభించడం సంతోషమని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ సందర్భంగా వర్సీటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు, రెక్టార్ఆచార్య రత్నషీలా మణి,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలంన, దూర విద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్,ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్‌ఎ స్‌ఎన్ రవికుమార్‌లు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో కు కృతజ్ఞతలు తెలిపారు.సైన్స్ కోర్సుల అనుమతి కోసం కృషిచేసిన దూర విద్య కేంద్ర డైరెక్టర్ ఆచార్య వేంకటేశ్వర్లు,సిబ్బందిని వారు అభినందించారు.

# రాష్ట్రంలోని జటిలమైన సమస్యలను కేంద్ర సాయంతో పరిష్కరిస్తాం

## - విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరాం.. - పోలవరం డయాఫ్రం వాల్ పనులు త్వరలోనే ప్రారంభం.. - స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ పై ప్రధానికి వివరించాం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,.అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జటిలమైన సమస్యలన్నింటికీ కూటమి అధికారం చేపట్టిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం కనుకొంటూ వస్తున్నాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటన అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం విజయవాడ చేరుకున్నారు. తమ పర్యటన వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. రాష్ట్రంలో వైకాంగ్రెస్ హయాంలో జరిగిన విధ్వంసానిన సరిదిద్దుతూనే స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్న విషయాన్ని ప్రధానికి వివరించానని తెలిపారు. నవంబరు 1 నాటికి అది తయారవుతుందన్నారు. పోలవరం తొలిదశ నిర్మాణాన్ని రేండేళ్లలో పూర్తిచేయనున్నట్లు ప్రకటించారు. భోగాపురంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించినట్లు వెల్లడించారు. 2026కల్లా అమరావతి నుంచి దక్షిణాది రాష్ట్రాల్లోని నాలుగు ప్రధాన నగరాలకు బుల్లెట్ రైళ్లకు సంబంధించిన లైన్ల విశాఖ రైల్వే జోన్ కు గత ప్రభుత్వం భూమి ఇవ్వకుండా కాలయాపన చేసింది. కూటమి ప్రభుత్వం రాగానే రైల్వే జోన్‌కు భూమిని కేటాయించాం. డిసెంబర్ లో విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తాం. విశాఖ రైల్వే జోన్‌లోనే వాల్తేరు రైల్వే డివిజన్ ఉంటుంది. జఠిలమైన సమస్యను పరిష్కరించాం. హౌరా నుండి చెన్నై రెండు రైల్వే లేన్లను 4 లేన్లగా మార్చుతున్నారు. దీంతో గూడ్స్ రైళ్ల రాకపోకలు పెరుగుతాయి. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు ప్రతి పట్టణం అను సంధానం అవుతుంది.. తద్వారా ఏకకాలంలో ఎకనమిక్ పోర్టు డెవలెప్మెంట్ తో పాటు పెరగనున్న ఉపాధి అవకాశాలు. విజయవాడ నుంచి అమరావతి లైన్‌కుకేంద్రం అంగీకరించింది. మచిలీపట్నం నుంచి రేపల్లె రైల్వే లైనుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. బుల్లెట్ ట్రైన్ ద్వారా అమరావతి , చెన్నై , హైదరాబాద్ బెంగుళూరు పట్టణాల అనుసందానం చేయాలని కోరాం. దేశంలోని కీలకమైన ఎకనమికల్ హాబ్‌ల గుండా బులెట్ ట్రైన్ ప్రయాణం జరుగుతుంది.

# సరస్వతీదేవి అవతారంగా కనకదుర్గ అమ్మవారు


మంత్రి సవితకు అమ్మవారి చిత్రపటం అందజేత

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** బెజవాడ కనకదుర్గమ్మ బుధవారం శ్రీ సరస్వతీ దేవిగా భక్తులను అనుగ్రహించారు. మూలానక్షత్రం సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్ర సమర్పణ గావించారు. ముందుగా ఆలయ ఈవో కెఎస్ రామారావు, ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ, ఆలయ కార్యాలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఆశీర్వచన మంత్రముల నడుమ మంగళవాయిధ్యములతో పూలమాలలతో సిఎం నారా చంద్రబాబు నాయుడు దంపతులను, నారా లోకేష్ దంపతులను స్వాగతించారు. అమ్మవారికి పట్టువస్త్ర సమర్పణ అనంతరం సిఎం చంద్రబాబు నాయుడుకుటుంబ సభ్యులకు వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అమ్మవారి దర్శనానంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంద్రకీలాద్రిపై మీడియా వేదికపై మాట్లాడుతూ తెలుగురాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో ఉన్న దుర్గమ్మ భక్తులందరూ శుభిక్షంగా వుండాలని ఆకాంక్షిస్తున్నామని, అఖిలాండకోటి బ్రహ్మాండాలకు అధినాయకిగా విరాజిల్లే కనకదుర్గమ్మ సకల విద్యలను ఒసగే చదువుల తల్లిగా శ్రీ సరస్వతీదేవిని జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం రోజున దర్శించుకోవడం నా భాగ్యంగా భావిస్తున్నాను. అమ్మవారిపై భక్తిభావంతో భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ఆనవాయితీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పణ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా మనం దసరా పండుగ జరుపుకుంటున్నాం. మంచి అభివృద్ధిపదంలో నడిచేలా అమ్మవారిని ప్రార్థించానన్నారు. భక్తుల పరంగాను, ఆదాయ పరంగాను శ్రీ వెంకన్న స్వామి ఆలయం తరువాత దుర్గమ్మ ఆలయం అతి పెద్ద విశిష్టతను కలిగి వుంది. దుర్గమ్మను దర్శించుకుంటే విజయానికి ఢోకా వుండదనేది భక్తుల విశ్వాసం. అలాగే దుష్టశక్తులను పారద్రోలుతుందనే విశ్వాసం భక్తులకు ఉంది. భక్తివున్నవాళ్లు మాత్రమే దేవాలయానికి రావాలి. అప్పుడే భక్తికి సార్థకత ఏర్పడుతుంది అన్నారు. మంగళవారం వరకు 5,85,651మంది, బుధవారం మధ్యాహ్న 1గంటలోపు 67,936 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. లక్షా ఏడు వేల మందికి అన్న ప్రసాదం, 8,76,100 మంచినీటి బాటిళ్లను, 12 లక్షల 55వేల నీటిప్యాకెట్లను, 1,23,000 మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు అందించడం జరిగింది. ఈ సంవత్సరం జరిగిన ఏర్పాట్లు అభినందనీయమన్నారు. దేవాదయ శాఖ మంత్రి, దేవాదయ కమీషనర్ సత్యనారాయణ, ఆలయ ఈవో కెఎస్ రామారావు తదితర అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు దసరా ఉత్సవాల ఏర్పాట్లలో భాగస్వాములు అవ్వడం చాలా సంతోషకరమని, ఆలయ అలంకరణ పారిశుధ్యం, తాగునీటి సరఫరా,

అన్న ప్రసాద వితరణపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ సంవత్సరం దుర్గమ్మ దయవల్ల వర్షాలు బాగా పడ్డాయి. ఎన్నడూలేని విధంగా కృష్ణమ్మ పొంగిపొర్లుతోందని, పేదరికం లేని సమాజం కోసం అందరూ ఒక లక్ష్యంగా పనిచేయాలని దేవాలయాల్లో,

ప్రార్థనాలయాల్లో భక్తుల మనోభావాలకు నుగుణంగా నడచుకునే విధంగా సంప్రదాయాలను పాటిస్తామని, చట్టాలను గౌరవిస్తామని, ఒక ఆనవాయితీగా ప్రతి ఆలయానికి పూర్వ వైభవం వచ్చేవిధంగా కార్యక్రమాలు చేపడతామన్నారు.



# మంత్రి లోకేష్ సాయంతో అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

## - జనసేన, బిజెపి నాయకులతో కలసి ప్రారంభించిన శాప్ చైర్మన్ రవినాయుడు

**మంగళగిరి,అక్టోబర్ 9,ప్రభాతవార్త :** రాష్ట్ర విద్య, ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పురుషులు,మహిళల కబడ్డీపోటీలను శాప్ చైర్మన్ రవి నాయుడు జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరుపార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో కలసి బుధవారం ప్రారంభించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి క్రీడాకారుల నుంచి మార్చ్‌పాస్ట్ గౌరవ వందనం స్వీకరించారు.కొద్దిసేపు కబడ్డి ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.నాలుగు రోజుల పాటు నిర్వహించే పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 14పురుషుల జట్లు,14మహిళా జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు.ఆడుదాం ఆంధ్ర పేరుతో గత వైసీపి ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తసుకుంటామని చెప్పారు.పోటీల్లో గెలుపొందిన పురుషుల జట్టుకు ప్రధమబహుమతిలక్ష రూపాయలు జవ్వాది కిరణ్ చంద్,ద్వితీయ బహుమతి కింద రూ.75వేల నందం అబద్దయ్య, తృతీయ బహుమతి కింద రూ.50వేలు నగదు గద్దె శ్రీనివాస్, జంపాల సుబ్బారావు,

నగదు బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల జట్లకు ప్రధమ బహుమతి రూ.లక్షను రవి కిరణ్, ద్వితీయ బహుమతి కింద రూ. 75 శ్రీనివాసరావు,తృతీయ బహుమతి రూ.50వేల నగదును వెంకట్రావు అందజేస్తున్నట్లు చెప్పారు.

# పర్యావరణం హితం అనేది పరిశ్రమల బాధ్యత: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## విజయవాడలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వర్క్ షాపు ప్రారంభించి ప్రసంగించిన మంత్రి

**విజయవాడ,.అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణం హితం అనేది పరిశ్రమల బాద్యత కావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదె అభివృద్ధిలో భాగమయ్యే పరిశ్రమలు భావి తరాలకు చక్కటి పర్యావరణం అందించడం కూడా తమ బాద్యతగాగుర్తించాలని ఉప ముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కావాలి. అభివృద్ధి అవసరం అయిన నేటి తరుణంలో పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయంలో సాధ్యమైనంతగా కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని చెప్పారు. విజయవాడలోని ఓ హోటల్ లో బుధవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఎన్జీవోలు నిపుణులు, ఇతర శాఖల అధికారులతో నిర్వహించిన వర్క్ షాపును పవన్ కల్యాణ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ భావి తరాలకు భవిష్యత్తు లేకుండా చేసి అభివృద్ధి సరికాదు. కాలుష్య నియంత్రణ మండలి అనగానే పరిశ్రమలకు వ్యతిరేకం అనే భావన సరికాదు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణాన్ని కాపాడుకోవడం అభివృద్ధి పథంలో ముందుకు సాగడం అనేవి రెండూ కీలకమైనవే. దీనికి తగిన మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది .నిపుణులు దీనిపై దృష్టి పెట్టాలి. విశాకపట్నంలో



కాలుష్యం విషయంలో కాని ఇతర ప్రాంతాల్లో తీవ్రమవుతున్న కాలుష్యం విషయంలో శాశ్వత మూన పరిష్కారం. అందరూ ఆమో దించేలా విధానం తీసుకురావల్సిన అవసరం ఉంది.

# కోడికి ఈత నేర్పుతూ తండ్రి, ఇద్దరు కుమారుల దుర్మరణం

**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** దసరా సెలవులు ఆ ఇంట్లో విషాదాన్ని నింపాయి. చదువుకునే పిల్లలు సరదాగా కోడిపుంజుకు ఈత నేర్పుదామని కాలువలో దిగి కొట్టుకుపోయారు. వారిని రక్షించబోయి తండ్రి చనిపోయాడు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం కవ్వగుంట గ్రామంలో బుధవారం ఈ విషాద సంఘటన చోటు చేసుకుంది. పందెం కోళ్ళు బలం పుంజుకోవడం కోసం నీళ్లలో ఈతను కూడా నేర్పుతారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అతని కుమారులు ఇద్దరు మణికంఠ సాయికుమార్ కోడి పుంజును తీసుకుని పోలవరం కుడి కాలువలో దిగారు. కాలువ ఫుల్‌గా ఉండటంతో వారు నీళ్లలో కొట్టుకుపోయారు. కోడి పారిబోతుండగా దానిని పట్టుకునేందుకు లోతైన నీళ్లలోకి వెళ్లిపోవడంతో వారు తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. అది గమనించిన తండ్రి వెంకటేశ్వరరావు వారి వెనుకే వెళ్లడంతో అతను కూడా ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. మృతదేహాల కోసం గాలించగా వెంకటేశ్వరరావు మణికంఠ మృతదేహాలు దొరికాయి. మరో కుమారుడు సాయికుమార్ మృతదేహం కోసం గాలిస్తున్నారు.

# విద్వేషాలను రెచ్చగొడుతున్న కాంగ్రెస్

## మహారాష్ట్రలో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా ఎన్నికల జోష్‌తో రానున్న జార్ఖండ్‌మహారాష్ట్ర ఎన్నికల్లోకూడా కాంగ్రెస్ పార్టీకి గట్టిగుణపాఠం చెప్పాలని బిజెపి నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ప్రధాని మోడీ ఇప్పటినుంచే కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించడం షురూచేసారు. అత్యంత బాధ్యతారాహిత్యమైన పార్టీ అని విద్వేషాలను ప్రచారం చేసే పార్టీగాను ఆరోపించారు. ముస్లింలలో భయాందోళనలను రెచ్చగొడుతున్నదని దీని ద్వారా మైనార్టీ వర్గాల ఓట్లను రాబట్టుకోవాలని కుట్రలుచేస్తోందని అన్నారు. బిజెపి హర్యానా ఎన్నికల్లో గెలిచిందని మహారాష్ట్రలో కూడా అంతకుమించిన విజయం సాధిస్తామని ప్రధాని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారంనుంచే షురూచేసిన మోడీ హిందీ హార్ట్‌లాండ్ రాష్ట్రంలో బిజెపి హ్యాట్రిక్ విజయం సాధించిందని, దేశ ప్రజల ధోరణిని బట్టే పార్టీ ముందుకువెళుతుందన్నారు. ఎన్నికలకు వస్తున్న మహారాష్ట్రలో భారీ ప్రాజెక్టులను మోడీ ప్రారంభించారు. మహారాష్ట్రలో బిజెపి అజిత్‌పవార్ ఎన్సీపీ, షిండేశివసేనతో పొత్తులు నడుపుతున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగానే ప్రధాని తన ఎన్నికల ప్రచారంలోభాగంగా కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. విద్వేష రాజకీయాలు నడుపుతున్నదని దేశాన్ని విచ్ఛిన్నంచేసే కుట్రలు చేస్తోందని ప్రధాని మండిపడ్డారు.

మనం మొత్తం ఈ దుస్థితినుంచి ప్రమాదంనుంచి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

మహారాష్ట్ర ప్రజలు మరోసారి సమైక్యంగా నిలిచి బిజెపికే ఓటువేస్తారని, మహాయుతి ప్రభుత్వాన్ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ ఏడాదిలోనే మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాలు ఎన్నికలకు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ హర్యానా ఎన్నికల్లో అధ్వాన్నమైన పనితీరుచూపించడంతో శివసేన థాకరే ఛీఫ్ ఉద్ధవ్‌థాకరేనుంచి తీవ్రస్థాయి విమర్శలు ఎదుర్కొంది. మహారాష్ట్ర ఎన్నికలకోసం థాకరే శివసేన అటు శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్‌లతో చర్చలుజరపాల్సిన తరుణంలో థాకరే వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి.

హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు ఈ చర్చల్లో మొత్తంప్రభావితం చేయవచ్చని అంచనా. దీనికితగినట్లుగానే ప్రధానమంత్రి కూడా ఇప్పటినుంచే విమర్శలు షురూచేసారు. దళితుల్లో అవాస్తవాలను ప్రచారంచేస్తున్నారని దుయ్యబట్టారు. దళితులనుంచి రిజర్వేషన్లు లాక్కుని వారిఓటుబ్యాంకుకు పంపిణీచేసేందుకు నిర్ణయించారన్నారు. కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పరుగులుపెడుతోం దని, దళితుల్లో అవాస్తవాలనుప్రచారంచేస్తోందని అన్నారు. ఈపరిస్థితులను ముందుగా గమనించే హర్యానా దళితులు బిజెపికే మద్దతుపలికారన్నారు. గత సార్వత్రిక ఎన్నికలనుంచీ కూడా ప్రధానిమోడీ కాంగ్రెస్‌పార్టీని దళితుల రిజర్వేషన్లపరంగా విమర్శలు సంధిస్తూనే వచ్చారు. ఇపుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలకు కూడా ఇదే అస్త్రంప్రయోగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో రిజర్వేషన్లపరిమితిని బలహీనవర్గాలకు దళితులు వంటి వారికి పెంచాలని నిర్ణయించిందని, సుప్రీంకోర్టు 50శాతం పరిమితిని కూడా అధిగమిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ హామీపైనే బిజెపి విమర్శలు ఎక్కుపెట్టింది. ఈ హామీ ముస్లిమ్ లీగ్ ఇంప్రింట్‌గా ఆ వర్గాలకు న్యాయంచేసేందుకేనని అన్నారు. అలాగే హర్యానా ఎన్నికల్లో రైతులను కూడా భయాందోళనలకు గురిచేసిందని, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఇతర రాష్ట్రాలనుంచి కూడా రైతులనుచేరదీసి కేంద్ర వ్యవసాయ చట్టాలపై ఆందోళనలకు రెచ్చగొట్టిందని, ఎంఎస్‌పికి చట్టబద్ధత ఇస్తామనిప్రకటించినా ప్రభుత్వంపై అవాస్తవాలు చెప్పిందన్నారు. ఇపుడు హర్యానారైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, 24 పంటలకు కనీస మద్దతుధరలు ప్రకటించామని గుర్తుచేసారు. కాంగ్రెస్ పార్టీతోపాటుద ఆని అర్బన్ నక్సల్ మిత్రుల విషపూరిత వలలో పడొద్దంటూ మోడీ తన ప్రచారంలో పదే పదే విజ్ఞప్తిచేయడంచూస్తే ఎన్నికలకు ఓటర్లను సమాయత్తంచేస్తున్నట్లేననిపించింది.



# ఇజ్రాయెల్ అమ్ముల పొదిలో మరో అధునాతన అస్త్రం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** యుద్ధ రంగంలో శత్రుదేశాలను దెబ్బతీసేందుకు ఎప్పటికప్పుడు కొత్త అస్త్రాలు వాడుతున్న ఇజ్రాయిల్ తాజాగా మరో అధునాతన ఆయుధాన్ని రూపొందించింది. డ్రోన్లు, క్షిపణులను కాంతి వేగంతో కూల్చివేయగల సామర్థ్యం కలిగిన ఈ ఆయుధం పేరు లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టం. చూసేందుకు బడా ఫంక్షన్లలో ఆకాశంలో భారీ కాంతితో కనిపించే లైట్ల మాదిరిగా వుండే లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టం తమ దేశంపై దూసుకువచ్చే డ్రోన్లతో పాటు క్షిపణులను క్షణాల వ్యవధిలో దారి మళ్లించి జనావాసాలకు దూరంగా గల ప్రాంతాలలో కూల్చి వేస్తోంది. వాస్తవానికి ఈ ఆయుధం 2025 చివరి నాటికి అందు బాటులోకి రావాల్సి వున్నా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తలు, హమాస్, హిజ్‌బుల్లా, హౌతి ఉగ్రవాద సంస్థల దాడుల నేపథ్యంలో ఈ ఏడాది ఆగస్టు నెలలోనే ఈ కొత్త ఆయుధాన్ని ఇజ్రాయిల్ అందుబాటులోకి తెచ్చినట్లుగా తెలుస్తోంది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ రెండు నెలల క్రితం వాడినడ్రోన్లను, తాజాగా ప్రయోగించిన క్షిపణులను ఇజ్రాయిల్ ఇదే ఆయుధంతో కూల్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఆయుధాన్ని మరికొన్ని రోజుల్లో అమెరికాలోని వాషింగ్టన్ డిసిలో ప్రదర్శించేందుకు దీనిని అభివృద్ధి చేసిన ఇజ్రాయిల్‌కు చెందిన రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టం సన్నాహాలు చేయసాగింది.

పశ్చిమాసియా దేశమైన ఇజ్రాయిల్‌కు పొరుగు దేశాలతో నిత్యం గొడవలుండడం తెలిసిందే. పొరుగునే వుండే ఏ దేశంతోనూ ఇజ్రాయిల్‌కు సఖ్యత లేక పోవడం విదితమే. ఈ క్రమంలోనే ఇజ్రా యిల్‌పై ఉగ్రవాదసంస్థలతో పాటు నేరుగా సరిహద్దులు లేని ఇరాన్ కూడా తొలిసారిగా క్షిపణులను ప్రయోగించింది. ఇజ్రాయిల్‌పై ఇప్పటి వరకు హమాస్, హిజ్‌బుల్లా, హౌతి ఉగ్రవాద సంస్థలు డ్రోన్లతో పాటు క్షిపణులను వాడి దాడులు చేస్తుండగా దీనికి ప్రతీగా ఇజ్రాయిల్ వాటి స్థావరాలను లక్ష్యం చేసు కుని వైమానిక దాడులకు పాల్పడుతోంది. ఈ మూడు ఉగ్రవాద సంస్థల స్థావరాలు పాలస్తీనాలోని గాజా, లెబనాన్, యెమన్‌లలో వుండగా వాటిపై ఇజ్రాయిల్ వరుసగా దాడులకు పాల్పడుతుండడం పలు గల్ఫ్ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇదే సమయంలో ఇరాన్‌కు అతిథిగా వచ్చిన పలువురు నేతలను ఉగ్రవాదులుగా ముద్రవేస్తూ ఇజ్రాయిల్ రహస్య ఆపరేషన్ల ద్వారా అంతమొందిం చింది. దీంతో ఇరాన్ క్షిపణులతో ఇజ్రాయిల్‌పై దాడులకు దిగింది. ఈ క్షిపణుల వల్ల ఇజ్రాయిల్‌కు కొంతమేర ఆస్తి నష్టం జరిగినా ప్రాణ నష్టం జరగలేదని వార్తలు వచ్చాయి. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను ఇజ్రాయిల్‌లోని ఐరం డోం రక్షించిందని అందరు అనుకున్నారు. కానీ వాస్తవానికి ఈ క్షిపణు లను విజయవంతంగా కూల్చివేసింది లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టంగా తాజాగా వెల్లడయ్యింది. శత్రు దేశాలను దెబ్బ తీసేందుకు ఇజ్రా యిల్ ఇప్పటికే యాంటి డ్రోన్ ట్యాంక్‌ను వాడుతుండగా దీనికి తోడుగా లైట్ భీం లేజర్ ఇంటర్ సెప్షన్ సిస్టం అందుబాటులోకి వచ్చింది. ఈ కొత్త ఆయుధ శక్తిసామర్థ్యాలను ఇజ్రాయిల్ రక్షణ విభాగం ఏడాదిక్రితమే పరీక్షించి అంతా సవ్యంగా వుందని నిర్ధారణకు వచ్చినట్లుగా తెలుస్తోంది.



## హరికేన్‌లో చిక్కుకున్న పరిశోధక విమానం

**ఫ్లోరిడా(యుఎస్), అక్టోబరు 9:** అమెరికాలోని ఫ్లోరిడా హరికేన్ మిల్టన్ ప్రభావంతో కునారిల్లుతోంది. అయితే నేషనల్ ఓ షియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ సంస్థకు చెందిన ఒక పరిశోధక విమానం ప్రమాదవశాత్తూ హరికేన్‌లోకి దూసుకువెళ్లింది. ఈ విడియోను ఎన్‌ఓఎఎ సోషల్‌మీడియాలో వైరల్‌చేసింది. హరికేన్ ప్రభావితప్రాంతంలో భారీ వర్షంకురుస్తుంటే అదే సమయంలో మిస్ పిగ్గీ లఖీద్ డబ్ల్యుపి 3డి ఓరియన్‌ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదవశాత్తూ హకేన్‌లోకి దూసుకుపోయింది. ఈ ఘటన సమయంలో విమానంలో నలుగురు పరిశోధకులు ఉన్నట్లు ఎన్‌ఓఎఎ వెల్లడించింది. తుపాను ధాటికి విమానం తీవ్ర కుదుపులకు గురవడంతో వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి. పరిశోధకులు తీవ్రంగా శ్రమించి విమానాన్ని మరోవైపు తీసుకెళ్లడంతో సురక్షితంగా బయటపడ్డారు. ఈ విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేషన్స్ సెంటర్‌పబ్లిక్ అఫైర్స్ స్పెషలిస్టుజోనాథన్ షానన్‌మాట్లాడుతూ మా నోవా డబ్ల్యుపి 3డి ఓరియన్ విమానం దాదాపు 50 ఏళ్లుగా తుపాన్లను తట్టుకుంటూ ప్రయాణిస్తోందన్నారు. కాగా హరికేన్ మిల్టన్‌ప్రభావంతో ఫ్లోరిడాలో గంటకు 290 కిలోమీటర్ల వేగంతోప్రచండ గాలులు వీస్తున్నాయి. దీనిని ఇప్పటికే కేటగిరి ఐదుగా ప్రకటించిన అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని పౌరులకు సూచించారు. తుపానుపై అధ్యక్షుడు జోబైడెన్ మాట్లాడుతూ వందేళ్లలో అమెరికాఎదుర్కొన్న అత్యంత ప్రమాదకర తుపాన్లలో ఇదీ ఒకటి కావచ్చని భావిస్తున్నామన్నారు.

## ఏకపక్షంగా ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్ చేస్తే

# సుప్రీంకోర్టుకు వెళ్లక తప్పదు: ఒమర్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్ముకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి పగ్గాలుచేపడుతున్న తరుణంలో కాబోయే ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కేంద్రం నామినేట్‌చేసే ఐదుగురు ఎమ్మెల్యేలపై ఫోకస్ పెంచారు. ఈ నామినేషన్లలో పక్షపాతం చోటుచేసుకుంటే అనవసరమైన రాజకీయ వివాదానికి బీజం వేసినవారవుతారని అటు కేంద్రాన్ని ఇటు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను హెచ్చరించారు. జమ్ముకాశ్మీర్ పాలనా నిబంధనలప్రకారంచూస్తే లెఫ్టినెంట్ గవర్నర్‌కే ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్‌చేసే అధికారాలున్నాయి. ప్రస్తుతం 90 మంది ఎమ్మెల్యేలున్నారు. ఈఐదుగురు నామినీలు బిజెపినుంచే వచ్చేవారయితే అసెంబ్లీ బలం మొత్తం 95కు పెరుగుతుంది. మెజార్టీ మార్కు 46 నుంచి 48కి పెరుగుతుంది.

ఈ ఐదుగురు ఎమ్మెల్యేలను నామినేట్ చేసినంత మాత్రాన ప్రభుత్వాన్ని మార్చలేరని, అందువల్ల ఈ నామినేషన్లతో ఉప యోగం ఏమిటని మీరు అనవసరంగా ఐదుగురు ఎమ్మెల్యేలను ప్రతిపక్షంలో కూర్చోడంకోసం నియమిస్తున్నారని అబ్దుల్లా ఎద్దేవాచేసారు. బిజెపి 29 మంది ఎమ్మెల్యేలను గెలుచుకోగా ఎన్సీ కాంగ్రెస్‌కూటమికి మెజార్టీ మార్కుకు ఒకే ఒక్క సీటు తేడాతో ఉంది. స్వతంత్ర అభ్యర్థులు ఇపుడు మాతో మాట్లాడుతున్నారని, వారుకూడా మాతో కలుస్తారని దీనితో మా ఆధిక్యం మరింత పెరుగుతుందని అబ్దుల్లా పేర్కొన్నారు. నామినేషన్ల



చేసేందుకు ముందుకువెళితే మేం న్యాయ పోరాటం చేస్తామని, మేం మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్లాల్సి ఉంటుందని, నియామకాలపై అప్పీలు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంతో జమ్ముకాశ్మీర్ సంబంధాలు మరింతగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇరు వైపులా పరస్పర సహకారం ఈ కీలక సమయంలో అవసరమవుతుందని, నామినేషన్లు అంటూ జరిగితే పాలన మొదలయిన మొదటి రోజునుంచే వివాదాలుప్రారంభం అవుతాయని ఒమర్ స్పష్టంచేసారు. 370వ అధికరణం రద్దయినతర్వాత జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు కూటమిగా ఏర్పడి మొత్తం 90 స్థానాల్లో 49 స్థానాలు గెలిచాయి. అబ్దుల్లా అయితే బుద్గాం, గందేర్‌బాల్ రెండు స్థానాలనుంచి మెజార్టీతో గెలిచారు. 42 స్థానాలు నేషనల్ కాన్ఫరెన్స్, ఆరుస్థానాలు కాంగ్రెస్‌కు వచ్చాయి. అలయన్స్ 46 స్థానాల మెజార్టీ మార్కును దాటింది. బిజెపి 29 స్థానాలు గెలిచింది. 2014లో 25 స్థానాలనుంచి కొంతమేర మెరుగుపడింది. అయితే పాలనకు ఎంతమాత్రం ఈస్థానాలు సరిపోవు. సిపిఎం ఒక స్థానం పిడిపి మూడు స్థానాలు గెలిచింది. 2014లో 28 స్థానాలు గెలిస్తే ఇపుడు కేవలం మూడింటికే పరిమితం అయింది. సిపిఎం మహ్మద్ యూసుఫ్ తరిగామి కుల్గామ్‌లో ప్రముఖ వ్యక్తి. నేషనల్ కాన్ఫరెన్స్ మరోసారి జమ్ముకాశ్మీర్‌లో పాలనపగ్గాలు చేపడుతోంది. రాజకీయంగా సున్నిత వాతావరణం నెలకొన్న జమ్ముకాశ్మీర్‌లో ఇపుడు ఏ ప్రభుత్వం ఏర్పడినా సవాళ్లతో కూడుకునే ఉంటుంది. బిజెపి అభ్యర్థులను నామినేట్ చేయాలని భావించినా తమను సంప్రదించకుండా ఎలాంటి కార్యాచరణ చేపట్టినా స్థానిక నాయకత్వం నిర్మూలించేందుకు కుట్రలుచేస్తే టెన్షన్లు మళ్లీప్రారంభం అవుతాయని, ముందు ప్రభుత్వం ఏర్పాటుకానీయాలని, వారిని సలహాలు ఇచ్చేందుకు సహకరించాలని, ఆ ప్రాతిపదికన మాత్రమే ఎల్జీ నామినేట్ చేయాలని ఆయన కోరారు. నేషనల్ కాన్ఫ రెన్స్‌కు ఉపాధ్యక్షుడుకూడా అయిన ఒమర్ అబ్దుల్లా కేంద్రంతో మంచి సంబంధాలే కోరుకుంటున్నామని అయితే అందుకే కేంద్ర సహకారం కూడా అవసరమని అన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రాంతంలో ఎన్నో సంక్లిష్టమైన సమస్యలున్నాయని, కేంద్రంతో మంచిసంబంధాలనే కోరుకుంటున్నామని ఢిల్లీ నాయకత్వంతో వివాదాస్పదం కావడం జమ్ముకాశ్మీర్ నాయకత్వానికి ఎంతమాత్రం ఇష్టంలేదని అన్నారు.

## కాంగ్రెస్ గ్రాఫ్ క్షీణతపై విరుచుకు పడుతున్న మిత్రపక్షాలు

### యుపి ఎన్నికలపై హర్యానా ప్రభావం



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా ఎన్నికల్లోను, జమ్ముకాశ్మీర్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ పేలవమైన ఫలితాలు సాధించడంతో ఆప్రభావం ఇపుడు ఇండియా కూటమి పార్టీలపై పడింది. ఇప్పటికే శివసేన థాకరే పార్టీ కాంగ్రెస్‌పై విరుచుకు పడుతోంది. మితిమీరిన విశ్వాసం అహంకారమే ఓటమికి కారణమయిందని థాకరే నేతలు పేర్కొంటున్నారు. ఇక ఉత్తరప్రదేశ్‌లో జరిగే పది అసెంబ్లీ స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో కూడా ఇపుడు ఈ ఓటమి ప్రభావం సమాజ్‌వాది, కాంగ్రెస్ పార్టీలమధ్య పోరును రాజేస్తోంది. అఖిలేష్ యాదవ్‌పార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమిలో అత్యంత క్రియాశీలకంగా ఉంది. పదిస్థానాల్లో ఆరుస్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ పదిస్థానాల్లో ఐదు కావాలని కోరుతోంది. దీనిపై ఎస్పీ విముఖంగా ఉంది. రెండుపార్టీల పనితీరు ఏప్రిల్ జూన్‌నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చూపిన పనితీరుకు ఆధారంగానే టికెట్ల కేటాయింపు ఉంటుందని చెపుతున్నారు. మొత్తం 62 స్థానాలకు పోటీచేస్తే ఎస్పీ 37 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో పోటీచేస్తే ఆరుస్థానాల్లో గెలిచింది. దీనితో కాంగ్రెస్ పార్టీకి 109 స్థానాలువచ్చాయి. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీ కంటే కాంగ్రెస్‌కు తక్కువ వచ్చాయి. ఇపుడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి మూడు స్థానాలు మాత్రమే ఇస్తామని చెపుతోంది. కాంగ్రెస్ పార్టీ మొత్తం ఈ ఆరుపేర్లను ప్రకటించడంపై అభ్యంతరాలువ్యక్తంచేసింది. పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మాట్లాడుతూ మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఇండియా కూటమి సమన్వయ కమిటీలో కూడా ఎలాంటి చర్చలు లేవని కమిటీ తీసుకున్న నిర్ణయాలకు తాము బద్ధులై పని చేస్తామని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో తామేమీ మితిమీరిన విశ్వాసంతో లేమని సంస్థాగతంగా మరింత పటిష్టతను కోరుకుంటున్నామని అన్నారు. ఉప ఎన్నికలకు సన్నాహకాలు ఆరంభం అయ్యాయని, కూటమి అవకాశాలు ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయని పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి అన్నారు. ఎన్నికల సంఘం ఇంకా నోటిఫికేషన్ వెలువరించకముందే ఆరుగురు అభ్యర్థులను ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. హర్యానాలో కూడా రెండుపార్టీలు సీట్ల పంపకంపై చర్చలుజరిపాయి. కాంగ్రెస్ పార్టీ అరవింద్ కేజ్రీవాల్‌తో సీట్ల పంపకాలపై వెనుకడుగు వేసింది. అయితే ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. ఇపుడు యుపిలో జరిగే ఈ పదిస్థానాల ఉపఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి లిట్మస్ టెస్ట్‌గా మారుతున్నాయి. ఇక రానున్న కాలంలో మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నందున ఈరెండు పార్టీల ప్రభావం కూడా ఎక్కువ చూపిస్తుందని పరిశీ లకుల అంచనా.

అయితే ఈసందర్భంగానే మధ్యప్రదేశ్ ఎన్నికల్లో సీట్ల పంపకంలో వ్యతిరేకించిన కాంగ్రెస్ ఈసారి కూడా తమతో కలిసి రాకపోవచ్చని అఖిలేష్ యాదవ్ అన్నారు. హర్యానాలో చేసినట్లుగానే కొనసాగితే మధ్యప్రదేశ్‌లో తమ సొంత అభ్యర్థులను పోటీకి దించుతామని అన్నారు. ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్‌ల తరహాలోనే వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్‌లో కూడా ఓటమి చవిచూస్తుందని యాదవ్ జోస్యం చెపుతున్నారు. బెంగాల్‌సీఎం మమతా బెనర్జీ కూడా కాంగ్రెస్ పార్టీపై విమర్శలదాడిచేస్తున్నారు. సీట్ల పంపిణీ వివాదాలే కాంగ్రెస్‌తో పొత్తులకు దూరంచేసాయి. సార్వత్రిక ఎన్నికలనుంచి ఈవివాదం కొనసాగుతూనే ఉంది. గతంలోకూడా పనితీరు అధ్వాన్నంగా మారడంతో ఇపుడు రాష్ట్రంలో ఉన్న 42 స్థానాల్లో కేవలం రెండు స్థానాలకు మించి భవిష్యత్తులోఅంగీకరించకపోవచ్చని చెపుతున్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరి పోటీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అంచనాలు తల్లకిందులు కావడంపై ఆపార్టీలో అంతర్మథనం ప్రారంభం అయింది. అటు ఇండియా కూటమి పక్షాలు సైతం కూటమిలో కొనసాగడంపట్ల పునరాలోచనలోపడ్డాయి. దేశరాజధానిలో మరికొన్ని నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీచేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయం ప్రకటించింది. కాంగ్రెస్ అతివిశ్వాసం మితిమీరిపోయిందని విమర్శలుచేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీచేస్తుంది. అతివిశ్వాసంతో ఉన్న కాంగ్రెస్, అహంకార పూరిత బిజెపిపై పోటీచేసే సామర్థ్యం మాకుందని ఆప్‌ప్రతినిధి ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. తనభాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పట్టించుకోలేదని వారికి అతివిశ్వాసం మరింతగా పెరిగిపోవడంతోనే ఓటమి చవి చూడాల్సి వచ్చిందని ఆరోపించింది. ఢిల్లీలో పదేళ్లుగా ఒక్క అసెంబ్లీసీటు గెలవని కాంగ్రెస్‌కు ఇటీవల లోక్‌సభలో మూడు సీట్లు ఇచ్చామని అయినప్పటికీ హర్యానా ఎన్నికల్లో మిత్రపక్షాలకు తోడుగా నిలవలేదని ఆప్ విమర్శలుచేసింది.

హర్యానా ఎన్నికల్లో పొత్తుకోసం ఇండియా కూటమిచేసిన ప్రయత్నాలన్నింటినీ కాంగ్రెస్ పెడచెవినపెట్టిందని మండిపడింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీట్లక ఏటాయింపులపరంగా కాంగ్రెస్ ఆప్‌లమధ్య చర్చలు విఫలం అయ్యాయి.

దీనితో రెండు పార్టీలు స్వతంత్రంగాపోటీచేసి ఓటమి చవిచూసాయి. మెజార్టీ మార్కుకు కాంగ్రెస్ దూరం కాగా ఆప్ అసలు ఖాతాయే తెరవలేదు. దీనితో హ్యాట్రిక్ విజయం బిజెపి సొంతంచేసుకుంది.

## హర్యానాలో బిజెపికే జై కొడుతున్న స్వతంత్ర ఎమ్మెల్యేలు

**చండీఘర్, అక్టోబరు 9:** దేశంలోనే అత్యంత సంపన్నురాలైన మహిళగా రికార్డులకెక్కిన పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్‌తోపాటు మరో ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు రాష్ట్రంలో బిజెపికే మద్దతు పలికేందుకు సిద్ధం అయ్యారు. కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్; త్రిపుర మాజీ సీఎం బిప్లబ్‌దేబ్‌ను కలిసి చర్చలు జరిపినతర్వాత సావిత్రితోపాటు మరో ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు ఇప్పటికీ బిజెపికే మద్దతివ్వాలని నిర్ణయించుకున్నారు.

దీనితో రాష్ట్రంలో బిజెపికి సంఖ్యాబలంగా మద్దతు 51కి పెరిగింది. ఆమెకు ఎంతో పట్టున్న హిసార్ నియోజకవర్గంనుంచే ఆమె స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. బిజెపికి చెందిన కమల్ గుప్తాపై ఆమె గెలిచారు. 74 ఏళ్ల సావిత్రి జిందాల్ భూపీందర్ హుడా ప్రభుత్వంలో కూడాపనిచేసారు.

ఆమె కుమారుడు బిజెపిలోకి చేరడంతో ఆమెసైతం కాంగ్రెస్ పార్టీనుంచి వైదొలిగారు. అంతకు ముందు బుధవారం స్వతంత్ర ఎమ్మెల్యేలు దేవేందర్ కద్యాన్, రాజేష్ జూన్‌లు కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ నివాసంలో ఆయన్ను కలిసి చర్చలు జరిపిన తర్వాత బిజెపిలో చేరుతున్నట్లుప్రకటించారు. రాష్ట్ర బిజెపి ఛీఫ్ మోహన్‌లాల్ బదోలి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పుతిన్‌కు ట్రంప్ సీక్రెట్ ఫోన్‌కాల్స్ ఉత్తిదే: క్రెమ్లిన్



**వాషింగ్టన్, అక్టోబర్ 9:** అమెరికా అధ్యక్ష పదవి నుంచి దిగిపోయిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ అత్యంత రహస్యంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో టచ్‌లో ఉన్నట్లు ఓ ప్రముఖ జర్నలిస్టు తన పుస్తకంలో వెల్లడించడం సంచనంగా మారింది ఈ కథనాలపై తాజాగా రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ స్పందించింది. వాటిల్లో ఎలాంటి వాస్తవం లేదు అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. వార్ పేరుతో జర్నలిస్ట్ బాబ్ వూడ్‌వర్డ్ రాసిన పుస్తకం అక్టోబర్ 15న విడుదల కానుంది. ఈ లోపే ఇందులోని కొన్ని ముఖ్యాంశాలను అమెరికా మీడియా సంస్థలు తమ కథనాల్లో ప్రచురించాయి. ఈ యేడాది ఆరంభంలో ట్రంప్ తన ఫ్లోరిడా ఎస్టేట్ నుంచి పుతిన్‌తో అత్యంత రహస్యంగా ఫోన్‌కాల్ మాట్లాడినట్లు జాబ్ తన పుస్తకంలో వెల్లడించారు. ఆ సమయంలో గదిలో ఎవరూ ఉండవద్దని తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. 2021లో ట్రంప్ అధ్యక్షపదవి నుంచి దిగిపోయిన నాటి నుంచి వీరిద్దరూ కనీసం 7 సార్లు రహస్యంగా మాట్లాడుకున్నట్లు రచయిత తన పుస్తకంలో తెలిపారు. అంతేగాక అధ్య క్షుడిగా ఉన్న సమయంలో ట్రంప్, పుతిన్‌కు సీక్రెట్‌గా కొవిడ్ కిట్లను పంపినట్లు వెల్లడించారు. 2020లో కొవిడ్ మహమ్మారి వ్యాప్తి మొదలైన సమయంలో టెస్టు కిట్ల కొరత విపరీతంగా ఉన్న సంగతి తెలిసిందే.

ఆ సమయంలో పుతిన్ వ్యక్తిగత వినియోగం కోసం కొన్ని కొవిడ్ కేర్ టెస్టు కిట్లను గిఫ్ట్‌గా పంపించారని జాబ్ పేర్కొన్నారు. అయితే వీటిని పంపించిన విషయాన్ని రహస్యంగా ఉంచాలంటూ పుతిన్ నాడు ట్రంప్‌నుకోరినట్లు తెలిపారు. ఆవిషయం బయటకుచెబితే ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి ఉంటుందని రష్యా అధినేత చెప్పినట్లు పుస్తకంలో ప్రస్తావించారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ విషయాలు చర్చనీయాంశంగా మారాయి. అయితే ట్రంప్, పుతిన్‌లమధ్య బంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గతంలోనూ పలు మార్లు రష్యా అధినేతను ఈ రిపబ్లికన్ నేత బహిరంగంగానే ప్రశంసించిన సందర్భాలున్నాయి.

# జపాన్ పార్లమెంటును రద్దుచేసిన ప్రధాని ఇషిబా

**టోక్యో, అక్టోబరు 9:** జపాన్‌ప్రధానమంత్రి షిగేరు ఇషిబా పార్లమెంటును రద్దుచేసారు. ఈనెల 27వ తేదీనే ఎన్నికల నిర్వహణకుగాను ముందుగా పార్లమెంటును రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆయనకున్న హనీమూన్ పాపులారిటీని ఈ ఎన్నికల్లో సొమ్ముచేసుకునేందుకు ఆయన ప్రయత్నంచేస్తున్నారు. పార్టీ విజయానికి అనుగుణంగానే ఇషిబా లిబరల్ డెమొక్రటిక్ పార్టీ జపాన్‌లో దశాబ్దాలతరబడి పాలనపగ్గాలు చేపట్టింది. అయితే తరచూ నాయకత్వ మార్పులు మాత్రం జరిగాయి. ఇటీవలే షిగేరు ఇషిబా కూడా ప్రధాని అభ్యర్థిగా ఎంపికయ్యారు.

దీనితోనే ఎన్నికల ద్వారా తన నాయకత్వాన్ని మరింత పటిష్టంచేసుకునేందుకు పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు పిలుపునిచ్చారు. జపాన్ భౌగోళిక స్వరూపంలో ఎదురవుతున్న సంక్షోభం నివారణ, రక్షణరంగంలో వ్యయం పెంపుదలపై ఇషిబా ప్రత్యేక దృష్టిసారించి దేశప్రజలను ఆకర్షించారు.

ఈ ఎన్నికలు నిష్పాక్షికంగా నిజాయితీతో ఎదుర్కొంటామని, ప్రజల విశ్వాసం పొందుతామని ఇషిబా బుధవారం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. జపాన్ చక్రవరినత రాజముద్రతో ఉన్న ప్రధాని లేఖను పార్లమెంటు స్పీకర్ సభలో చదివి వినిపించారు. సభలో ప్రజాప్రతినిధులు బాన్‌జాయ్ అంటూ పెద్దగా నినాదాలు చేసినప్పటికీ స్పీకర్ ఆ లేఖను చదివివనిపించారు. ఇషిబాకు ముందున్న ప్రధాని ఫుమియో కిషిడాకు ప్రజామోదం తగ్గింది. నిధుల కుంభకోణంలో ఇరుక్కోవడంతోప్రజల్లో అసంతృప్తిపెరిగింది. దీనికితోడు ధరలను నియంత్రించలేకపోయారన్న అపవాదును ఎదుర్కొన్నారు. ఇషిబా కేబినెట్ ఆమోదం రేటింగ్స్ 45 నుంచి 50శాతంవరకూ ఉన్నట్లు తేలింది. అదే కిషిడాకు చివరినెలలో 20 నుంచి 30శాతం ఆమోదం లభించింది.

కాన్‌స్టిట్యూషనల్ డెమొక్రటిక్‌పార్టీ అధిపతి యోషిహికో నోడా మాట్లాడుతూ నిధుల కుంభకోణంనుంచి తప్పించుకునేందుకే ఈ ఎన్నికల ప్రహసనాన్ని తెరపైకి తెచ్చారన్నారు. దీన్నిబట్టిచూస్తే దేశ రాజకీయాలు ఎప్పటికీ మారవని, అలాగే సవరణ కూడా ఉండదని నోడా అన్నారు.

కుంభకోణాల్లో ఉన్నవారిని ఎన్నికల్లో పోటీకి అర్హత ఉండదని ఇషిబా ఇప్పటికే ప్రకటించారు. దీన్నిబట్టిచూస్తే కిషిదా మళ్లీపోటీచేసే అవకాశం లేదని తెలుస్తోంది. చైనాను కౌంటర్ చేసేందుకుగాను ఇషిబా కొత్తగా నాటో తరహాలో ప్రాంతీయ సైనికకూటమిని ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామని చెప్పారు. దీనిపై రాజకీయ పండితులు కూడా మూలకుపడిన సీటో ఒప్పందాన్ని తెరపైకి తీసుకురావడమేనని చెపుతున్నారు. జపాన్‌జనాభా పరంగా సంక్షోభం ఎదుర్కొంటున్నది. వృద్ధుల జనాభా పెరుగుతుంటే అందుకు అనుగుణంగా కొత్త జననాలు తగ్గిపోయాయి. దీనితోనే ఇషిబా ఇదొక అత్యయిక స్థితిని తలపిస్తున్నదని చెప్పారు.

## సరస్వతి దేవీ అవతారంలో శ్రీ విజయదుర్గాదేవి

### మూలానక్షత్రం రోజున పోటెత్తిన భక్తులు



మధురవాడ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని మధురవాడ టైలర్స్ కోలనీలో వేంచేసిన శ్రీవిజయ దుర్గాదేవి శరన్నవరాత్రి వేడుకలో వైభవంగా జరుగుతున్నాయి. బుధ వారం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారు సరస్వతి దేవి అవతా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ దర్మకర్తలు బంగారు సుబ్బా రావు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారు వివేష మూలా నక్షత్ర యుక్త అష్టోత్తరనామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమ ర్పించారు. మూలా నక్షత్రం సందర్భంగా ఆలయంలో చిన్నారులకు అక్షరా భ్యాసం చేయించారు. దీనికోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనానికి స్థానిక ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, బంగారు అశోక్‌కుమార్, బంగారు ఝూన్సీ తెంటు మాధవి పాల్గొన్నారు.

## సరస్వతీదేవిగా ఉమాదేవి అమ్మవారు



జగదాంబ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో గల దేవాదాయధర్మాదాయశాఖ శ్రీశివరామకృష్ణ దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఉమాదేవి సరస్వతీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనంఇచ్చారు.న ఆలయ ర్చకులు జి.భార్గవశర్మ సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ రమాభాయి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, మన్మధరెడ్డి ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గవర్నమెంటు ఇనిస్టిట్యూట్ ఆఫ్‌కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశం

### -కోరమాండల్ ఇంటర్నేషనల్‌లో



మధురవాడ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ విశాఖలో గవర్నమెంటు ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీ రింగ్ కళాశాలకు చెందిన పది మంది విద్యార్ధిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. ఎనిమిదిమంది అబ్బాయిలకు, ఇద్దరు అమ్మాయిలకు నిమాయకపత్రాలు సమర్పించారు. మొదటి సంవత్సరం సుమారు ఏడాదికి 2లక్షలు, రెండవ సంవత్సరంల నుంచి సుమారు మూడు లక్షల జీతం ఇవ్వనున్నారు. ఎంపిక అయిన వారు విజయ్‌కార్తిక్, ఆళ్ళ మౌనికప్రియ, శ్రావణ్ శృతి, ఆదరి గణేష్, జగదీష్ చక్రి, మోహన్‌కుమార్, లక్ష్మణ్‌చరణ్ జి.బాలాజీ, ఎంవి సురేష్ వర్మ, బి. షణ్ముఖరావు విద్యార్ధులకు శుభాకాంక్షలు డా.కెవి రమణ, ప్రధానచార్యులు విభాగాధిపతులు డా.చబి వి.లక్ష్మణ రావు, సిహెచ్ జయప్రకాశ్‌రెడ్డి, దామోదర్, డా.ఎస్.ప్రశాంతకుమార్, కేబీవీఎస్ ఎస్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీమహాకామేశ్వరి పీఠంలో రుద్రాభిషేకం-క్షీరాభిషేకం



జగదాంబ,అక్టోబర్ 9, ప్రభాతవార్త

పెందుర్తి శ్రీరాంపురంలో గల శ్రీమహాకామేశ్వరీపీఠంలో స్వర్గీయ మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకళ్యానంద భారతీస్వామి పాదపద్మములకు నమస్కరించి శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం గురుప్రార్థన, గోపూజ, శ్రీమహాకామేశ్వరి అమ్మ వారి పీఠానికి రుద్రాభిషేకము-క్షీరాభిషేకము, పది గంటలకు సామూహిక కుంకు మార్చన, సామూహిక సువాసిని అర్చన, మహలింగార్చన శ్రీదేవీనవావరణ అర్చన, పుష్పాలంకారసేవ, రాత్రి 8గంటలకు భక్తి సంగీతం, దశవిధహారతులు, కర్పూర నీరాజనం, మంత్ర పుష్పం,శాంతి మంత్రాలు నిర్వహించారు. పీఠం మహామహ దేవి, విజయ, రాజీ, పండితుల బృందం, భక్తులు పాల్గొన్నారు.

## 15న ప్రారంభం కానున్న హుండాయ్ మోటర్ ఐపిఓ

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

హుండాయ్ మోటార్ ఇండియా తమ షేర్లను ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను 2024అక్టోబర్ 15, మంగళవారం ప్రారంభించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ దానికిఒకపని రోజు ముందున సోమవారం నాడు ఉంటుంది. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ 2024అక్టోబర్ 17 గురువారంగా ఉంటుంది. క్రిసిల్ నివేదిక ప్రకారం సీవై 2023 లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలపరంగా ప్రపంచంటనే మూడో అతి పెద్ద ఓఈఎం గా ఉన్న హుండాయ్ మోటార్ గ్రూప్‌లో హోండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ భాగంగా ఉంది ఐపీవో కి సంబంధించి ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ.1,865నుంచి రూ.1,960 వరకు ఉంటుంది. కనీసం 7ఈక్విటీ షేర్లకు ఆ తర్వాత 7ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఐపీవో కింద ఆఫర్ ఫర్ సేల్ విధానంలో 2,42,194,700షేర్లను హుండాయ్ మోటార్ కంపెనీ విక్రయించనుంది.

## వైభవంగా సామూహిక కుంకుమ అర్చన

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



వైభవంగా సామూహిక కుంకుమ అర్చన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా బుధవారం సామూహిక కుంకుమ అర్చన అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితులు విశ్వనాథ్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన కుంకుమ అర్చన కార్యక్రమాన్ని అసోసియేషన్ చైర్మన్ జీఎస్ ఆర్ ప్రసాద్, గౌరవ చైర్మన్ ఎం సింహాద్రి రాజులు ప్రారంభించారు. సుమారు 300కు పైగా మహిళలు ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి పై భక్తి శ్రద్ధలను చాటి చెప్పారు. అసోసియేషన్ మహిళా విభాగ సారథులు సి సుజని, కె సావిత్రి జీ ముఖలు రాణిలు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఐఇ బి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కే సత్తిరాజు. వైస్ చైర్మన్ కె రామారావు కోశాధికారి కె పి శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు

జగదాంబ,అక్టోబర్ 9, ప్రభాతవార్త



పెదవాల్తేరు దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధ వారం అమ్మవారు శ్రీమహాసరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన పోలమాంబ అమ్మవారు, ఉపాలయ సన్నిధిలో శ్రీదుర్గ అమ్మవారు అమ్మవారికి కుంకుమార్చ నలు చండీ హోమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీగాయత్రీవారా సమితి వారిచే గీతా పారాయణం, మనో రంజని వ్యవస్థాపకులు జి.శారదాదే గాత్ర కచేరి, మంజుశ్రీ బృందంచే కూచిపూడి నృత్యప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాదం అందచేసారు. వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ కె.గాయత్రి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్లో జెట్టీ ఫీజులను రద్దు చేయాలి

### -ఏపీమెకనైజ్డ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి



విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

కరోనా సమయంలో ఫిషింగ్ బోట్లు వేటకు వెళ్లిన నేపధ్యంలో ఈ పీరియడ్లో విశాఖ పోర్టుకు ట్రస్టుకు చెల్లించాల్సిన జెట్టీ ఫీజును రద్దు చేయాలని లేదా వచ్చిన సెటిల్మెంట్ చేసుకొనే అవకాశం కల్పించాలని ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు కోరారు. అసోసియేషన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోటు యాజమానులు జీఎస్టి, వడ్డీలు చెల్లించాలనికోరే అనేక ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో జెట్టీ ఫీజుపై పోర్టు ట్రస్టు ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఒక్కో బోటుకు ఏడాదికి 12వేల రూపాయలకు పైగా జెట్టీ ఫీజు వసూలు చేస్తున్నారని. ఫిషింగ్ హార్బర్లు 152కోట్ల రూపాయలు వ్యయంతో అభివృద్ది చేస్తున్న నేపధ్యంలో తక్షణం సెక్యూరిటీని ఏర్పాటుచేయాలని లైటింగ్, సీసీ కెమెరాలు అమర్చాలని మైలపల్లి లక్ష్మణరావు కోరారు. బోట్లకు బజాయిడ్ ఆయిల్ సబ్సిడీ మూడు కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయా లని కోరారు. సబ్సిడీ మొత్తాన్ని 9నుండి 15రూపాయలకు పెంచాలన్నారు ఈ సీజన్లో ఇంతవరకు ఏక మెకనైజ్డ్ బోట్లు డ్యామేజ్ అయ్యాయని వాటికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. తరచూ వేట వేటకు వెళ్ళే 700బోట్లకు ట్రాన్స్‌పాండర్లు అమర్చాలని దీనివల్ల ముందుగానే వాతావరణ సూచనలు తెలిస్తాయని పేర్కొన్నారు. వ్యాటలెస్ బలిపించాలని ఉండడం వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమేనని అన్నారు. బోట్లకు ఎకో సౌండ్ సిస్టం జీపీఎస్, వీహెచ్ఎఫ్ సెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. బయో డీజిల్ ధర లీటరుకు రెండు రూపాయలు తగ్గించడం వల్ల వారం ఉపశమనం కలుగుతుందని సహకరించిన ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## హరియాణాలో బీజేపీ హ్యాట్రిక్ విజయంపై మాధవ్ హర్షం

7వ పేజీ తరువాయి..

అంచనా వేసినప్పటికి బీజేపీ కె ప్రజలు హ్యాట్రిక్ విజయం అందించడం మంచిపరిణామమని పేర్కొన్నారు. విజయం సాధించిన ఆ రాష్ట్ర శాసనసభ సభ్యులకు మాధవ్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఏపీ బీజేపీశాఖ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సరస్వతి దేవి అలంకరణలో కన్యకారమేశ్వరి అమ్మవారు

### 1500 మంది విద్యార్థులచే సరస్వతి పూజలు



విశాఖపట్నం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

కన్యకారమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు ఏడవ రోజు బుధవారం సరస్వతిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఆలయంలోని మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం, వివిధ రకాల సుగంధద్రవ్యాలు, వివిధ రకాల పండ్లు రసాలతో కలిపి 108 ద్రవ్యాలు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పూలతో, 108స్వర్ణపుష్పాలతో అమ్మవారిని నివేదించారు. అనంతరం దేవస్థాన ఆస్థాన మండపంలో సుమారు 1500 మంది విద్యార్థులచే మూడు విడతలుగా సరస్వతి దేవి పూజలు దేవస్థానం అర్చకులు చంద్రమౌళి గంగాధర మల్వేశ్వర శర్మ నేతృత్వంలో జరిపించారు. ఈ పూజలలో ఎల్కేజీ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. సామూహిక సరస్వతి పూజలలో పాల్గొన్న విద్యార్థులందరికీ పూజలకు కావలసిన సామాగ్రి, ప్రసాదములు, విద్యార్థులకు అవసరమైన పుస్తకం, పెన్ను, స్కేలు, షార్ప్‌నెర్ వంటి వస్తువులు అందజేశారు. గురువారం అమ్మవారు మహాలక్ష్మి దేవి రూపంలో సకల స్వర్ణభరణములు, కరెన్సీ నోట్లతో అలంకరణలో భక్తులకు దర్శినం ఇవ్వనున్నారు.

## విశాఖ సాగరతీరానికి..

7వ పేజీ తరువాయి..

ఉద్యోగాలు కల్పిస్తామని టాటా గ్రూప్ ప్రకటించింది. ఏపీ రాష్ట్రంలో ఈవీ ఎయిరో స్పేస్ స్టీల్ హోటల్‌స టూరిజం రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలు పరిశీలిస్తామని లోకేష్ కివివరించారు. ఈసందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ విశాఖలో ఏర్పాటు చేసి 10వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏపీ ప్రఖ్యాత కంపెనీలను స్వాగతివస్తోందన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ పారిశ్రామికాభివృద్ది లో ఏపీని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపేందుకు టిసిఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ పెట్టుబడి తొలి అడుగు కానుందని హర్షం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో దూసుకెళ్తామని ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటించారు. సీఎం ఆదేశాలతో తాను యువతకి రాష్ట్ర ప్రజలకి ఇచ్చిన మాట మేరకు మంత్రి నారా లోకేష్ ప్రఖ్యాత కంపెనీలను రప్పించేందుకు విశ్వప్రయత్నాలు చేసి విజయవంతం అయ్యారు. లులూ.. ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్ సుజలాన్ ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఇప్పుడు లోకేష్ ఐటీ అభివృద్దిలో గేమ్‌ఛేంజర్ కానున్న టాటా గ్రూప్‌ని ఒప్పించి మెప్పించి టీసీఎస్ రప్పించారు. టీసీఎస్ రాకతో ఐటీ హబ్‌గా విశాఖ, ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా మారనుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కానున్నది అని అన్నారు.

## మూలా నక్షత్రం వేళ సరస్వతి దేవిగా దుర్గమ్మ

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

శరన్నవరాత్రి దసరా ఉత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఆలయ ఈవో చంద్రశేఖర్, దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ ఆద్వర్యంలో విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మిత్రులు విశాఖకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త విక్కి కుటుంబ సభ్యులు 11లక్షల విలువైన వెండి నైవేద్య సామాగ్రిని అమ్మవారికి అందజేశారు. ముందుగా వంశీకృష్ణ శ్రీనివాస్ మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మూలా నక్షత్రం వేల సరస్వతి అమ్మవారి రూపంలో కొలువు తీరిన దుర్గమ్మ భావిస్తున్నానని అన్నారు. వాక్కు బుద్ధి విజ్ఞానం కళలకు అధిష్టాన దేవతగా సరస్వతి దేవి ఉందని ఈసందర్భంగా ఆకాంక్షించారు జనసేన పార్టీ యువనేత బాయిన సునీల్ శ్రీనివాస్ ఏఈఓ రాంబాబు భక్తులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది..

విశాఖపట్నం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

గత రెండు రోజులుగా తమ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చం ద్రబాబునాయుడుతో కలసి ఢిల్లీలో పర్యటించామని స్టీల్ ప్లాంట్ విషయంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆ శాఖమంత్రులతో మాట్లాడామని విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. బుధవారం ఎన్‌టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు లతో కలసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా స్టీల్ ప్లాంట్‌ను కేంద్రం ఆదుకోవడానికి రెండు దఫాలుగా సహాయం అందించిందని అందులో మొదటి సారిగా జీఎస్‌టీ కట్టేందుకు 5వందల కోట్లు, బ్యాంకులకు కట్టేందుకు 1150కోట్లు సహాయాన్ని అందించిందని తెలిపారు. 2019 నుండి 24 వరకు గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తీసుకొని రాలేదని ఆయన దుయ్యబట్టారు. కొంత సమన్వయం లోపించడం వలన ప్లాంట్‌లో కొంత మంది ఐడీలు ఆగాయని తరు వాత వాటిని సరిద్దిద్దామని తెలిపారు. ప్లాంట్ నష్టాలలో కారణాలు చూసి లాభాల బాటలో నడిపేందు ఏవిధంగా చర్యలు తీసుకోవాలో చర్చించి వాటిపై నిర్ణయాలు తీసుకుం టామని తెలిపారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో కూడా మాట్లాడామని కేంద్ర ఇచ్చిన 1500 వల కోట్లు డిసెంబర్ వరకు ఆదుకుంటుందని ఈ లోపు ఏమి చేస్తే మనకు ఉపయోగకరంగా ఉంటుందని ఆలోచనలు చేస్తామని తెలిపారు. ఎయిర్ పోర్టు నుండి నగరంలో కి రావడానికి ఏవిధంగా రోడ్లు డిజైన్ చేయ్యాలో మాట్లాడామని, మరో వైపు పైవంతెనలు నిర్మించడానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అయితే పై వంతెనలు నిర్మాణం జరిగితే మెట్రో నిర్మాణానికి కొంత ఇబ్బందులు ఏర్పాడతా యని అందువలన పైవంతెన తోపాటు మెట్రో రోడ్డుకూడా డిజైన్ చేయ్యాలసిన పరిస్థితి ఉందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయ్యాయని ఈ లోపు అనేక కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. 1650 కోట్లు తో ప్లాంట్ అభివృద్ధి కోసం కేంద్రం వద్ద నుండి నిధులు తీసుకొని వచ్చామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని రైల్వే జోన్ కోసం స్థలం కేటాయించామని అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## రైల్వే ప్రయాణీకుల ఇబ్బందులు స్టేషన్‌లో అధికారులకు పట్టవా...

### స్టేషన్‌లో సౌకర్యాలు అరకొర -ఉన్నతాధికారులు ఎంత చెప్పిన పెడచెవిని పెడుతున్న డివిజన్ అధికారులు -పనిచేయని ఎక్సలేటర్, లిఫ్ట్‌పై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రయాణీకులు

విశాఖపట్నం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



రైల్వే ప్రయాణికులకు స్టేషన్‌లో ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా చూడాలని సెంట్రల్ రైల్వే అధికారులు పదేపదే చెప్పుతున్నా వాల్తేరు డివిజన్‌లో అధికారులు మాత్రం వాటిని పట్టించుకోవడం లేదు. ప్లాట్‌ఫామ్ 1 నుండి 8 వరకు ప్రయాణికుల కోసం ఎన్నో సౌకర్యాలను కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేసారు. అవి ఏవిధంగా నడుస్తున్నాయో అని కనీసం కన్నెత్తి చూసే అధికారులు కూడా లేకపోవడం రైల్వే ప్రయాణికులకు అశ్చర్యం కలిగిస్తోంది. ఒక ప్లాట్‌ఫామ్ నుండి మరో ప్లాట్ ఫామ్‌కు వెళ్ళేందుకు మెట్లు ఎక్కి వెళ్ళకుండా రైల్వే లిఫ్ట్ తోపాటు ఎక్సలేటర్ లను కూడా ఏర్పాటు చేసారు. అయితే అవి ఎప్పుడు ఎప్పుడు పని చేస్తాందో ఎవరికీ తెలియదు. లిఫ్ట్‌లు సైతం సరిగ్గా పనిచేయకపోవడంతో రైల్వే ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైలు ఎక్కేందుకు వృద్ధులతోపాటు, దివ్యాం గులు, వైద్యసేవలు పొందుతున్నా వారు కూడా వస్తుంటారు. వీళ్ళు ఈ ఏర్పాట్లు అందుబాటులో లేనప్పుడు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వారి బాధలను చూసేవాళ్ళు లేకపోయారు. ఇప్పటికైనా రైల్వే ప్రయాణికుల కోసం వాల్తేరు డివిజన్ అధికారులు వీటిపై దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఘనంగా ప్రారంభమైన మలబార్ -2024

విశాఖపట్నం, అక్టోబర్ 8 ప్రభాతవార్త

తూర్పు నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో మలబార్ 2024 వేడుకలు బుధవారం ఇండియన్ నేవల్ షిప్ సాత్పురాలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిద దేశాల నుండి సీనియర్ నావికా, సైనిక ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పు నౌకాదళ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ మాట్లాడుతూ బహుళ జాతీయ సముద్ర వ్యాయామం 28వ ఎడిషన్‌గా ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశంతో పాటు ఆస్ట్రేలియా, జపాన్, యుఎస్ దేశాలు పాల్గొంటాయని చెప్పారు. భారతదేశం, యూఎస్ మధ్య ద్వైపాక్షిక వ్యాయామంగా 1992 లో మొట్టమొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. హార్బర్ వద్ద సముద్రంలో రెండు విభిన్న దశల్లో ఈ వ్యాయామం నిర్వహిస్తున్నామని మలబార్ 2024 ప్రత్యక్ష ఆయుధ కాల్పులు, సంక్లిష్టమైన ఉపరితలం, వాయు నిరోధక, జలాంతర్గామి వ్యతిరేక యుద్ధ కసరత్తులు, ఉమ్మడి విన్యాసాలను చేస్తారని ఆయన వివరించారు. హైటెంపో ఈ వెంట్‌లో డిస్ట్రాయర్‌లు, ఫ్రిగేట్‌లు, కొర్వెట్‌లు, ఫ్లీట్ సపోర్ట్ షిప్‌లతో పాటు లాంగ్‌రేంజ్ మారిటైమ్ పెట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్, జెట్ ఎయిర్ క్రాఫ్ట్, ఇంటిగ్రల్ హెలికాప్టర్లు తోపాటు సబ్‌మెరైన్‌లు పాల్గొంటాయని చెప్పారు. ఇతర దేశాలతో మిత్రత్వంతోపాటు లక్ష్యాలను సాధించడానికి కీలకమైన సినర్జీని ఏర్పాటు చేసుకోవడానికి ఈ శిక్షణ, ఉమ్మడిగా పనిచేసే సామార్థ్యాన్ని మరెంత మెరుగుపరచడానికి ఈ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వ్యాయామంలో అన్ని దేశాలను ఒక చోట చేర్చుతోందని భారత ప్రభుత్వ ధృక్పథం తోపాటు భద్రత మెరుగుపడుతుందని తెలియజేశారు. జనరల్ యోసిహిడే యోషిడా, ఛీఫ్ ఆఫ్ స్టాఫ్, జాయింట్ స్టాఫ్, జపాన్, అడ్మిరల్ స్టీఫెన్ కోహ్లార్, యుఎస్ పసిఫిక్ కమాండర్, వైస్ అడ్మిరల్ కట్సుషి ఒమాచి, జపాన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫ్లీట్ కమాండర్ ఆస్ట్రేలియన్ ఫ్లీట్ తోపాటు నావికదళల కమాండర్‌లు పాల్గొన్నారు.

## ఏయూ ఇంజనీరింగ్‌కు ..

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలకు ఐఐటీ హోదా (ఐఐటీ తత్సమాన విద్యా సంస్థగా గుర్తింపు) కల్పించే అంశం మరోసారి తెరపైకి వచ్చింది ఇటీవల నగరంలో జరిగిన సీఐఐ సదస్సుకు హాజరైన మంత్రి నారా లోకేష్ వద్ద కొందరు ఐటీ రంగ నిపుణులు ఈ ప్రతిపాదనను తెచ్చినట్టు తెలి సింది. సుదీర్ఘ చరిత్ర ఉన్న ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి ఐఐటీ హోదా ఇచ్చేందుకు 2005-2007 మధ్య కేంద్ర ఉన్నత విద్యాశాఖ సంకల్పించింది. దేశంలోని ఏడు ప్రాచీన ఉన్నత స్థాయి ప్రమాణాలతో ఇంజనీరింగ్ విద్య అందిస్తున్న కాలేజీలకు ఐఐటీ హోదా ఇవ్వాలని అప్పట్లో ఎస్‌కే జోషి కమిటీ సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులపై కేంద్ర అప్పట్లో ఎస్‌కే జోషి కమిటీ సిఫారసు చేసింది. ఈసిఫా రసులపై కేంద్రం అప్పట్లోనే రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖలతో చర్చించింది. అయితే ఐఐటీ హోదా వస్తే ఇంజనీంగ్ సీట్లన్నీ సెంట్రల్ పూల్‌లోకి వెళ్లిపోతాయని రాష్ట్ర విద్యార్థులకు ఇబ్బంది. కలుగు తుందన్న ఉద్దేశంతో ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ మరోసారి ఆనంద్‌కృష్ణన్ కమి టీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మరో ప్రత్యామ్నాయ ప్రతిపాదన చేసింది. అదే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హోదా ఈ హోదాతో సగం రాష్ట్ర స్థాయిలో సగం సీట్లు నేషనల్ పూల్‌లో భర్తీ చేసుకునే వెసులుబాటు కల్పించవచ్చునని పేర్కొంది. దీనికి ఉన్నత విద్యాశాఖ ఏయూ అధికారులు అంగీకరించలేదు ఫలితంగా ఐఐటీ ఐఐఈఎస్‌టీ హోదాలు మరుగున పడిపోయాయి.

### ఐటీ పరుగులు..

సీఐఐ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ దృష్టికి ఐఐటీ హోదా అంశాన్ని తీసుకువెళ్లారు ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి ఐఐటీ హోదా వస్తే ఐటీ రంగం జోరు పెరుగుతుందని ఐఐటీ హోదాల ఉన్న కాలేజీలు ఉన్న చోట పరిశోధన కేంద్రాలు రిసెర్చ్ హబ్స్ వంటివి ఏర్పాటవుతాయని భావిస్తున్నారు. ఐటీ రంగానికి బూమ్ వస్తుందని చెబుతున్నారు. అదే సమయంలో ఎంఎన్సఈ కంపెనీలు వచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అంటున్నారు. కేంద్రం నుంచి భారీగా నిధులు కూడా వస్తాయి దీనిపై ఉన్నత విద్యాశాఖ అధికారులతో చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

### అదే ఇబ్బంది..

ఏయూ ఇంజనీరింగ్ విభాగానికి ఐఐటీ హోదావస్తే ఇంజనీరింగ్ కాలేజీలోని సీట్లన్నీ పూర్తిగా సెంట్రల్ పూల్‌లోకి వెళ్లిపోతాయి దీంతో స్థానిక విద్యార్థులు దేశవ్యాప్తంగా విద్యార్థులతో పోటీ పడి సీట్లు సాధించాల్సి ఉంటుంది ఇది లోకల్ విద్యార్థులకు ఇబ్బందిగా మారనుందనే వాదన ఉంది అందుకే ఈ విషయంలో వర్సిటీ అధికారులు వెనిక్కి తగ్గుతున్నట్లు తెలుస్తోంది దీనిపై ప్రస్తుత వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి.శశిభధూషణరావును వివరణ కోరగా గతంలో ప్రతిపాదనలు వచ్చాయన్నారు. ప్రస్తుతానికి తాము ఎలాంటి ప్రతిపాదనలు పెట్టలేద న్నారు. దీనిపై ఉన్నత విద్యాశాఖ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపారు.

## ధరల నియంత్రణకు చర్యలు

7వ పేజీ తరువాయి..

జాయింటు కలెక్టరు జాహ్నవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసరాల ధరలు నియం త్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చర్యలలో భాగంగా ఉల్లిపాయలు, టమోటా, వంటనూనె లను ప్రత్యేక కౌంటర్ల ద్వారా అమ్మకాలు నిర్వహించుటకు చర్యలు తీసికుంటున్నట్లు తెలిపారు. కౌం టర్లలో సరుకులను సాధ్యమైనంత తక్కువ ధరలకు అందించాలని ఆదేశించారు. సరుకులు స్టాకు అమ్మ కాలపై రోజువారీ రిపోర్టు అందించాలని తూనికలు కొలతలశాఖ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక కౌంటర్లలో సరుకులు విక్రయాలు చేయటకు హోల్ సేల్ మార్కెట్లో సమాచారం సేకరించి సరుకులు ధరలు నిర్ణయించాలని మార్కెటింగు శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో అనకాపల్లి, నర్సీ పట్నం, చోడవరం, యలమంచిలి, మేజరు పంచాయితీలలో కౌంట్లరు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి టివిఎల్ఎన్ మూర్తి జిల్లా మేనేజరు సివిల్ సప్లయి పి.జయంతి మార్కెటింగ్ తూనికుల కొలతల శాఖల అధికారులు, హోల్‌సేల్ వ్యాపారులు షాపింగు మాల్స్ ప్రతినిధులు హాజరయ్యారు.

## గౌరీ సంఘం కొత్తగా నిర్మించిన..

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని అక్కయ్యపాలెంలోని గౌరీ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ముగ్గురు అమ్మవార్ల సింహద్వారాన్ని బుధవారం విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రారంభించారు అనంతరం శ్రీ అమ్మవార్లుకు విశేష పూజలు నిర్వహించారు. ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో అందిరికీ మంచి కలగాలని తెలిపారు. శ్రీ అమ్మవారి తీర్థప్రసాదముల స్వీకరించారు.

## ఫిషింగ్ హార్బర్‌లో మునిగిన..

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విశాఖ పోర్టు అధారిటీ ఆధ్వర్యంలో ఫిషింగ్ హార్బర్ వివిధ జెట్టీల వద్ద మునిగిపోయిన ఫిషింగ్ ట్రాలర్లు, బోట్ల శిధిలలను తొలగించే ప్రక్రియను శ్రీకారం చుట్టారు. ఫిషింగ్ హార్బర్ ఉన్నతీకరణ, ఆధునీకరణలో భాగంగా ఈకార్యక్రమాన్ని పోర్టు సెప్టెంబర్ 11న ప్రారంభించారు. ఫిషింగ్ హార్బర్ జట్టీలలో కొన్నేళ్లుగా పదుల సంఖ్యలో బోట్లు, ట్రాలర్లు మునిగిపోయి శిధిలవస్థలో ఉన్నాయి వీటి వలన హార్బర్లో బోట్లు కదలికలు అంతర్గత రక్షణపై ప్రభావం పడుతోంది. దీంతో వీటినితొలగించాలని నిర్ణయించారు. స్థానిక మత్స్యకారుల సహాయంతో 6ఫిషింగ్ ట్రాలర్లు 11బోట్లు సముద్రం అడుగున మునిగిపోయినట్లు గుర్తించారు. సముద్రం అడుగున ఏళ్ల తరబడి కూరుకు పోయిన బోట్లను తొలగించడం అత్యంత క్లిష్టమైన ప్రక్రియ ఏళ్ళ తరబడి నీటి అడుగున మునిగిపోయి ఉండటంతో అవన్నీ నీటి అడుగున మడ్డిలో కూరుకుపోయి నాచుపట్టి ఉన్నాయి. దీంతో ఈ శిధిలాలను తొలగించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోర్ట్ వినియోగిస్తోంది ఇందులో భాగంగా ముందుగా మునిగిపోయిన వాటిని గుర్తించిఒ వాటిని వీడియో చిత్రీకరిస్తున్నారు శిధిలాలను ముక్కలుగా కత్తిరించేందుకు అండర్ వాటర్ కట్టర్లు వినియోగిస్తున్నారు. శిధిలలో పేరుకుపోయిన మడ్డిని తొలగించేందుకు అధిక సామర్థ్యం కలిగిన జనరేటర్ కంప్రెసర్‌లను వినియోగిస్తున్నారు. నీటి అడుగున శిధిలాలను తొలగించడంలో నిపుణులైన వారి సేవలను పోర్టు వినియోగించుకుంటోంది. శిధిలాల తొలగింపునకు సుమారు 1.20కోట్ల రూపాయలను పోర్ట్ వెచ్చిస్తోంది 2024డిసెంబర్ నాటికి ఈ పనులను పూర్తి చేయాలని నిర్ణయించారు. మత్స్యకారుల సంక్షే మంతో పాటు ఫిషింగ్ హార్బర్‌లో కార్యకలాపాలను సమర్ధవంతంగా నిర్వహించడం సురక్షిత కార్యకలాపాలకు విశాఖ పోర్టు కట్టుబడి ఉంటుందని పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ మీడియాకు వివరించారు.

## దుర్గమ్మ సేవలో హోం మంత్రి అనిత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

నక్కపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ బుధవారం దర్శించు కున్నారు. ఆయనతోపాటు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితమ్మ దర్శించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారి చిత్రపటాన్ని పవన్‌కళ్యాణ్‌కి అందజేసి ఘనంగా సత్కరించారు. వారితో పాటు జనసేన నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌పై సోషల్ మీడియాలో ట్రోలవుతున్న..

7వ పేజీ తరువాయి..

తెచ్చుకుందన్నారు. ఇటీవల కాలంలో కొంతమంది పోటీదారులు సిఎంఆర్ ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో కావాలనే ఒక షోషల్ మీడియా పోస్టులో మార్ఫింగ్ చేసి మాల్‌కు వ్యతిరేకంగా దుష్ప్ర చారం చేస్తున్నారని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని ది వైజాగపట క్లాత్ మర్చంట్స్ అసియేషన్ ప్రెసిడెంట్ కంకటాల మల్లిక్ ఖండించారు. దీనివలన ప్రజలలో మంచి గుర్తింపు ఉన్న సంస్థలపై వ్యతిరేక భావం కలుగుతుందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తగినటువంటి ఆధారాలతో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో సైబర్ క్రైమ్ మాస్టోరు ఉన్న ప్రతి పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయటం జరిగింది. కావున సిఎంఆర్ షాపింగ్ మాల్‌పై ఇటువంటి దుష్ప్రచారాన్ని తెలిసీ తెలియక మరెవరికైనా పైన తెలిపిన పోస్టును ఫార్వార్డ్ చేసినయెడల సైబర్ క్రైమ్ చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనబడునని సీఎంఆర్ చైర్మన్ ఫౌండర్ మావూరి వెంకటరమణ విలేకరులసమావేశంలో ఆయన చెప్పడం జరిగింది. సిఎంఆర్ అంటే ప్రజలలో ఒక నమ్మకం కలిగిన సంస్థ సీఎంఆర్ తన వ్యాపార రంగంలోనే కాకుండా సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుండే సంస్థ దీనిపై ఇటువంటి తప్పుడు పోస్టులు ఎవరైనా పోస్ట్ చేసినప్పుడు ప్రజలందరూ దీనిని గమనించాలని కోరారు. ఏదైనా పోస్టు చేసినప్పుడు అది అవునా కాదా అని నిర్ధారణ చేసుకోవాలని కోరారు. ప్రజలలో మంచి గుర్తింపు ఉన్న సంస్థలపై వ్యతిరేక భావం కలుగుతుందని దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ది వైజాగపటం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ చైర్మన్ సిఐఐ ఆంధ్రప్రదేశ్ మురళీకృష్ణ అన్నారు. సీఎంఆర్ సంస్థల మీద సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం జరుగుతుంది మతపరమైన అంశాల్ని జోడించి ఫేక్ పోస్టులతో ప్రచారం చేస్తు న్నారు. అలాంటి పోస్టర్ని ఎప్పుడు సిఎంఆర్ కూడా ముద్రించలేదు ఈ విషయాన్ని గమనించాలి దీనిని పూర్తిగా ఖండిస్తున్నా మన్నారు. ఇటువంటి ఫేక్ పోస్టులను ఫార్వార్డ్ చేయవద్దని కోరుతున్నా మన్నారు. దీనిపై ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై విచారణ జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నా మన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ పూర్వపు ప్రెసిడెంట్ పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, YARAMATI MAHALAKSHMI W/O YARAMATI VENKATA SIVA RAMA KRISHNA, previously called YARAMATTI NAGALAKSHMI R/o 4-19-26/2, SRINAGAR, MANDAPETA, DR. BR AMBEDKAR KONASEEMA, now changed my name from YARAMATTI NAGALAKSHMI to YARAMATI MAHALAKSHMI Hence forth I will be called as YARAMATI MAHALAKSHMI for all purposes.
(Ro.No.26922)

★ I, NETHALA SUVARNA RATHNAM S/O NETHALA JOSEPH JEEVARATHNAM, previously called NETHALA RATNAM R/o 6-72K, G-1, RAVICHANDRA TOWERS, SRINIVASA NAGAR,PM PALEM, VIZAG now changed my name from NETHALA RATNAM to NETHALA SUVARNA RATHNAM Henceforth I will be called as NETHALA SUVARNA RATHNAM for all purposes.
(Ro.No.26948)

★ I, YARAMATI VEERA RAGAVAMMA W/O YARAMATI AMMIRAJU, previously called YARAMATTI NEERA RAGHAVAMMA R/o 4-19-26/2, SRINAGAR, MANDAPETA, DR. BR AMBEDKAR KONASEEMA, now changed my name from YARAMATTI NEERA RAGHAVAMMA to YARAMATI VEERA RAGAVAMMA Henceforth I will be called as YARAMATI VEERA RAGAVAMMA for all purposes.
(Ro.No.26930)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## గౌరీ సంఘం కొత్తగా నిర్మించిన సింహద్వారాన్ని ప్రారంభించిన ఎంపీ శ్రీభరత్



6లో

## దుర్గమ్మ సేవలో హోం మంత్రి అనిత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్



6లో

# విశాఖ సాగరతీరానికి టీసీఎస్ మణిహారం

టాటా గ్రూప్‌ని రప్పించిన మంత్రి లోకేష్ -టాటా కన్సల్టెన్సీ సర్వీస్ విశాఖ ద్వారా 10వేల ఉద్యోగాలు -ముంబైలో టాటా సన్స్ చైర్మన్ ఎం.చంద్రశేఖరన్‌తో లోకేష్ భేటీ -ఈవీ, ఎయిరోస్పేస్, స్టీల్, టూరిజం రంగాల్లో పెట్టుబడుల అవకాశాలు పరిశీలన -టులూ, ఒబెరాయ్, బ్రూక్ ఫీల్డ్ సుజలాన్ ఏపీకి భారీ గిఫ్ట్‌గా టీసీఎస్ -ఐటీ హాబ్‌గా విశాఖ ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా మారనున్న ఏపీ



విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

అందాల విశాఖ సాగరతీరంలో టాటా కన్సల్టెన్సీ సర్వీస్ మణిహారంగా మెరవనుంది మెరుగైన జీతభత్యాలు అందించే 10వేల ఐటీ ఉద్యోగాలు యువతకు లభించనున్నాయి. యువగళం పాద యాత్రలో యువనేత నారా లోకేష్ ఏపీకి ప్రఖ్యాత ఐటీ కంపెనీలు రప్పించి లక్షలాది మందికి స్థానికంగా ఉపాధి కల్పిస్తానని మాటి చ్చారు. ఇచ్చిన మాట నెరవేర్చే దిశగా విశ్వప్రయత్నాలు చేసి టాటా గ్రూపు చైర్మన్ పెద్దలను ఒప్పించి విశాఖకు టీసీఎస్ ని రప్పించారు. ముంబై నగరంలోని టాటా సన్స్ ఆఫీస్ బాంబే హౌస్‌లో టాటా సన్స్ చైర్మన్ ఎం.చంద్రశేఖరన్‌తో మంగళవారం ఏపీ ఐటీ ఎలక్ట్రానిక్స్ మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సీఎంవో అడిషనల్ సెక్రటరీ కార్తికేయ మిశ్రా టాటా గ్రూప్ అధికారులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విశాఖలో ఐటీ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. వెంటనే టాటా కన్సల్టెన్సీ సర్వీస్ తమ సెంటర్‌ను విశాఖలో నెలకొల్పుతామని 10వేల మిగతా 6లో

# ఘనంగా ప్రారంభమైన మలబార్ -2024

భారతదేశంతోపాటు ఆస్ట్రేలియా, జపాన్, యుఎస్ దేశాలు పాల్గొంటాయి.. ఈ నెల 18 వరకూ సముద్ర మధ్యలో విన్యాసాలు -ఈఎన్‌సీ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్




6లో




## మూలా నక్షత్రం వేళ సరస్వతి దేవిగా దుర్గమ్మ

దర్శించుకున్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ -విక్కి కుటుంబ సభ్యులు 11లక్షల విలువైన వెండి సామాగ్రి బహూకరణ -కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కమిషనర్, ఆలయ ఈవో



6లో

## మంత్రి నారా లోకేష్‌కి నరేష్‌కుమార్ అభినందన



విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

టాటా గ్రూప్‌ని ఒప్పించి రప్పించిన మంత్రి నారా లోకేష్‌కి రుషికొండ ఐటీ పార్క్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సింబోసిస్ నరేష్‌కుమార్ అభినందనల వర్షం కురిపించారు. ఈ నేపథ్యంలో ఓ నరేష్‌కుమార్ మాట్లాడుతూ టాటా కన్సల్టెన్సీ సర్వీస్ ద్వారా మెరుగైన జీతభత్యాలు అందించే 10వేల ఉద్యోగాలు యువతకు లభించనున్నాయని ఆయన తెలిపారు. ఏపీకి ప్రఖ్యాత ఐటీ కంపెనీలు రప్పించి లక్షలాది మందికి స్థానికంగా ఉపాధి కల్పిస్తారు.

## సిఎంఆర్‌పై సోషల్ మీడియాలో ట్రోలవుతున్న ప్రచారాన్ని నమ్మొద్దు

వైజాగ్ పటం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంకటాల మల్లిక్




విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

సీఎంఆర్ పై సోషల్ మీడియాలో ట్రోలవుతున్న ప్రచారాన్ని నమ్మొద్దు అని వైజాగ్ పటం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంకటాల మల్లిక్ తెలిపారు. ఈనేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ సీఎంఆర్ షాపింగ్ మాల్ గత 4దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలలో సుపరిచితమైన బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకుని వేడుక ఏదైనా సిఎంఆర్ తోనే శుభారంభం అనే నానుడితో ప్రతి ఇంటా చెరగని ముద్రవేసిన సంస్థగా గుర్తింపు మిగతా 6లో

## స్టీల్‌ప్లాంట్‌ను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది..

కేంద్రం నుండి ప్లాంట్‌కు 1650 కోట్లు నిధులు వచ్చాయి.. పై వంతెన, మెట్రో నిర్మాణాల కోసం కార్యాచరణ -రైల్వే జోన్‌కోసం ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం.. ఉచిత ఇసుక అవసరమైన అందరికీ అందేలా చూస్తాం : ఎంపీ శ్రీభరత్



6లో

# ఏయూ ఇంజనీరింగ్‌కు ఐఐటీ హోదా

ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలకు ఐఐటీ హోదా -గుర్తింపు కల్పించే అంశం మరోసారి తెరపైకి వచ్చింది. -2005-07లో ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి ఐఐటీ హోదా ఇచ్చేందుకు సిద్ధమైన కేంద్రం -సీట్లన్నీ నేషనల్ పూల్‌లోకి వెళ్తాయనే ఉద్దేశంతో అప్పట్లో నిరాకరణ - రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీ తాజాగా సీఐఐ సదస్సులో మంత్రి లోకేష్ -ముందు ఐటీ పరిశ్రమ నిర్వాహకుల ప్రస్తావన -ఉన్నత విద్యాశాఖా ఆదేశాలే ఫైనల్



6లో

## హరియాణాలో బీజేపీ హ్యాట్రిక్ విజయంపై మాధవ్ హర్షం



విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

హరియానాలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించడం పట్ల ఏపీ రాష్ట్ర బిజేపీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ఈనెల 5న ఒకే విడతగా 90స్థానాల్లో జరిగిన పోలింగ్‌లో అత్యధిక స్థానాలలో విజయంతో హ్యాట్రిక్ సాధించిందని అన్నారు. ప్రధానినరేంద్ర మోడీ బీజేపీ విధానాల పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారనడానికి ఈ ఫలితాలే నిదర్శనమ న్నారు. కాంగ్రెస్ దే గెలుపని ఎగ్జిట్ పోల్స్ మిగతా 6లో

## ధరల నియంత్రణకు చర్యలు

### జాయింట్ కలెక్టర్ జాహ్నవి



అనకాపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

నిత్యావసరాల ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు జాయింటు కలెక్టర్ ఎం జాహ్నవి తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టరు కార్యాలయంలో సమావేశమందిరంలో నిరత్యావసర సరుకులు ధరల నియంత్రణపై సివిల్ సప్లయి, మార్కెటింగ్ తూనికలు కొలతల శాఖల అధికారులు హోల్‌సేల్ వ్యాపారులు షాపింగ్ మాల్స్ ప్రతినిధులతో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి సమావేశం నిర్వహించారు. సమావేశంలో మిగతా 6లో

## ఫిషింగ్ హార్బర్‌లో మునిగిన ట్రాలర్లు, బోట్లు తొలగింపు



6లో

రైల్వే ప్రయాణికుల ఇబ్బందులు స్టేషన్‌లో అధికారులకు పట్టవా.. 6లో

## గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలి

పేకాట స్థావరాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి, దాడులు నిర్వహించాలి -బాణాసంచా దుకాణదారులు, గోడౌన్ల వద్ద భద్రత ప్రమాణాలను పర్యవేక్షించాలి -విశాఖపట్నం రేంజ్ ఎస్పీలతో జూమ్ మీటింగు నిర్వహించిన డిఐజి గోపీనాథ్ జట్టి



11లో



# అబ్బుర పరుస్తున్న అరుదైన పుష్పం..

## ఎత్తు 12.అంగుణాలు, వెడల్పు 18 అంగుణాలు

వి.ఆర్.పురం, అక్టోబర్, 09, ప్రభాతవార్త



మన్యంలో ఒ అరుదైన పుష్పం చూపరులను అబ్బుర పరుస్తుంది. ఈ అరుదైన సంఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా, వి.ఆర్.పురం మండలం, ఉమ్మడివరం గ్రామంలో చోటుచేసుకుంది. ఈ భారీ పుష్పం, ఇక్కడ గడిచిన మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి, గ్రామానికి చెందిన సోడి ముత్తయ్య అనే గిరిజనుడి ఇంటి ప్రక్కన తెల్లటి వర్ణంతో వికసించింది. అతి పెద్ద ఈ పుష్పం పుట్ట గొడుగు జాతికి చెందినదని, అయినప్పటికీ ఇంత పెద్ద సైజులో ఈ జాతి పుష్పం వికసించటం తామెప్పుడు చూడలేదని, నిత్యం ఇక్కడి దట్టమైన అడవుల్లో సంచరించే స్థానిక గిరిజనులు ఆర్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అలాగే అరుదైన వనమూలిక మొక్కల కోసం తరచు శోధించే సవలం రాజేంద్రప్రసాద్ ఇది అద్భుతం అంటున్నాడు. ఇది అద్భుత పుష్పంగా భావించి గ్రామానికి చెందిన గిరిజన మహిళలు కుంకుమ చల్లి పూజలు సైతం నిర్వహిస్తున్నారు. ఈ అరుదైన,అద్భుత పుష్పం యదార్ధ కథనం ప్రభాతవార్త అందిస్తుంది పాఠక దేవుళ్ళ కోసం.

### తాగునీటి చేతిపంపుల ఏర్పాటుకు

# రిగ్గు పనులు ప్రారంభం

వి.ఆర్.పురం, అక్టోబర్, 09, ప్రభాతవార్త



మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోగల లక్ష్మీనగర్, కొప్పల్లి గ్రామాలలో తాగునీటి చేతి పంపుల ఏర్పాటుకు గాను రిగ్గు పనులకు బుధవారం ఎంపిపి కారం లక్ష్మీ, స్దానిక సర్పంచ్ కారం బుచ్చమ్మ లు టెంకాయలు కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుకునూరు నాగరాజు, జస్విని, ఆశ, కళ్యాణ్, నారకొండ లక్ష్మి, ఉయికా సంకూరమ్మ, నారకొండ శేఖర్, నారకొండ భీమయ్య, ఆసు వెంకయ్య, ఉర్మా దేశయ్య, కారం వీరయ్య, కారం సత్యం, ఉర్మా వెంకయ్య, కారం రమేష్, కారం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రాన్ని తరలిస్తే ఉద్యమిస్తాం

## మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 09, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రాన్ని పాడేరు నుండి మైదాన ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నిస్తే ఉద్యమిస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హెచ్చరించారు. బుధవారం ఫోన్లో విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఎటువంటి అభివృద్ధికి నోచుకొని గిరిజన ప్రాంతం గిరిజన ప్రాంతం అభివృద్ధి కోసం గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అల్లూరి సీతారామరాజు జిల్లా పేరిట జిల్లాను ఏర్పాటు చేశారని తెలిపారు.గిరిజన జనమంటే ఏమాత్రం ఇష్టంలేని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కేంద్రాన్ని మైదాన ప్రాంతానికి తరలించే ప్రయత్నాల ఊహగానలు అధికమయ్యామన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాల పునర్విభజన పేరిట పాడేరు జిల్లా కేంద్రంగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లాను మైదనా ప్రాంతం నర్సీపట్నం తరలిస్తున్నారని పలు సామాజిక మధ్యమ లో హల్ చల్ చేస్తున్న వార్తలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశం గిరిజనులకు కలవరపాటుకు గురి చేస్తుందని వ్యక్తం చేశారు. ఇప్పటికే గిరిజన ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం గిరిజన ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం మాత్రం జిల్లాను తరలించి గిరిజన ప్రాంతం కుంటుపడే విధంగా పావులు కదుపుతున్నారని తక్షణమే జిల్లా కేంద్రాన్ని మైదాన ప్రాంతానికి తరలిస్తున్న ఆలోచనను విరమించుకోవాలని లేనిపక్షంలో గిరిజనులందరూ ఏకమై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఆటో వాలా స్వయం కృషి..

## రాళ్ళు,మట్టి వేసి రోడ్డు పై గుంతల పూడ్చివేత

వి.ఆర్.పురం, అక్టోబర్, 09, ప్రభాతవార్త



రోడ్డు పై అడుగడుగున ఎర్పడిన గుంతలతో విసుకు చెంది, ఒ ఆటో డ్రైవర్ స్వయం కృషితో తన ఆటోలో రాళ్ళు తీసుకొని వచ్చి,గుంతలు పూడ్చిన దృశ్యం బుధవారం అన్నవరం గ్రామం వద్ద కనిపించింది. పెద్దమట్టపల్లి ఉప్పరగుంపు కు చెందిన రాంబాబు (జీవన్) ఆటో నడుపుతు జీవనం సాగిస్తున్నాడు. ప్రతీ రోజు తన ఆటోలో ప్రయాణికులను పెద్దమట్టపల్లి నుండి వి.ఆర్.పురం. వి.ఆర్.పురం నుండి పెద్దమట్టపల్లి చేరవేస్తుంటాడు. తన ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు అన్నవరం గ్రామం వద్ద రోడ్డు పై ఏర్పడిన గుంతలతొ ఇబ్బంది పడుతుండటాన్ని అతడు గ్రహించాడు. పౌరుడిగా తన బాధ్యతగా భావించి గుంతలు పూడ్చి తన సహచర ఆటోవాలా లకు ఆదర్శంగా నిలిచాడు. ఇదిలా ఉంటే, పోలవరం ప్రాజెక్టు మూలంగా ముంపు మండలాలోని రోడ్లు నరకానికి నకళ్ళుగా మారాయి. ముఖ్యంగా వి.ఆర్.పురం, చింతూరు మధ్యన గల 35.కిమి ఆర్.అండ్.బి రహదారి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ రహదారి మార్గంలో బస్సు, కారు,ఆటో, ద్విచక్ర వాహనం దేనిపైన ప్రయాణించినా, ఆ ప్రయాణం నరకయాతనే. పోలవరం ప్రాజక్ట్ ముంపులోని రహదారి అనే సాకుతో, ఆర్.అండ్.బి శాఖ వారు ఈ రహదారి వైపు కన్నెత్తి చూడటం మరిచారు. దీంతో గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో ఈ రోడ్డు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. గత అయిదు నెలల క్రితం అదికారంలోకి వచ్చిన కూటమి నేతృత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇంకా రోడ్ల పై దృష్టి పెట్టలేదు. ఇప్పటి వరకు రోడ్ల పై ఏర్పడిన గోతులను చూడలేక, ఆటో వాలా రాంబాబు (జీవన్) లానే చాలా మంది తమ తమ గ్రామాల వెంబడి స్వచ్ఛందంగా గోతులను పూడ్చుకుంటు ప్రయాణాలు సాగిస్తు కాలం వెళ్లదీస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా ముంపు ప్రాంతాలోని రహదారుల పై దృష్టి సారించి, రోడ్లను పునరుద్దరించాలని ప్రజలు కోరుతున్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న బుద్ద

అనకాపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త



ద స రా మహొత్సవాలు సందర్భంగా దేవీ నవరాత్రులు శతకంపట్టు వద్ద వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని బుధవారం మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జ గ దీ శ్వ ర రా వు దర్శించుకున్నారు. దుర్గమ్మకు పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఆహ్వాన కమిటీ వ్యవస్థాపక నిర్వహకులు కాండ్రేగుల నాయుడు నాగ జగదీష్ ను శాలువా తో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయనతోపాటు ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరి చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, పార్టీ నాయకులు కోట్ని రామకృష్ణ, బొడ్డేడ మురళి, మల్ల గణేష్, దొడ్డి జగదీష్, రామోజీ, శ్యాంసుందర్, బుద్ధ భువనేశ్వరరావు, విల్లూరి సత్తిబాబు, దాడి వేణు, పెంటకోట శివరాం, విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్వారీలు కేటాయించి అభివృద్ధికి బాటలు వేయాలి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 09, ప్రభాతవార్త

పల్లూరు జిల్లా పరిధిలో మండలాల్లో కోరిలను గిరిజన యూత్ కేటాయించి అభివృద్ధికి బాటలు వేయాలని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో పనుల కోసం తలపెట్టిన పల్లె పండుగను ప్రభుత్వం ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న కార్యక్రమంలో వందరోజుల అభివృద్ధి పనులు అభినందనీయమని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పనుల్లో మన్యంలో జరగవలసిన పనులు పూర్తి చేయాలని సూచించారు. మండలంలో క్వారీ గిరిజన యువతకు కేటాయించి వారి ఉపాధికి భరోసా కల్పించాలని ప్రభుత్వం, ఘనుల శాఖ మంత్రి , జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.

### తాసిల్దార్ నరసింహమూర్తిని

# సత్కరించిన జనసేన నాయకులు

నక్కపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త



నూతనంగా బాధ్యతలు చేపట్టిన నక్కపల్లి మండల తహసీల్దార్ ఆర్.నరసింహమూర్తిని మండల జనసేన పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. ముందుగా మండలానికి పలు విషయాలు ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగా సుధాకర్, మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజీ తో పాటు మండల జనసేన పార్టీ కార్యదర్శులు , సహాయ కార్యదర్శులు దేవవరపు ఉమా మహశ్వరరావు, బొద్దపు తాతాజి, సఖిరెడ్డి గణపతి, పి జగన్నాధం నాయకులు గింజాల రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూజా కార్యక్రమం వీసం శ్రీనుకు సత్కారం





నక్కపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నక్కపల్లి హెట్రో సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపం లో జరుగుతున్న దేవి పూజా కార్యక్రమంలో భాగంగా భిక్ష అన్న ప్రసాద కార్యక్రమం బుధవారం తొమ్మిదవ రోజుకు చేరుకుంది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భవానీ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భిక్ష ఏర్పాటు చేసిన నక్కపల్లి కి చెందిన గ్రామ పెద్ద వీసం శ్రీనివాసరావు లను, రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, గురు భవానీల సంఘం జాతీయ నాయకులు డి. రాంబాబు, గొడుగుల బంగార్రాజు ,పోలినాటి వీరబాబు, వీసం సురేష్, చందనాడ ప్రసాద్ తదితరులు ఘనంగా సత్కరించారు.

# అనకాపల్లిలో బీజేపీ విజయోత్సవ వేడుకలు

అనకాపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త



హర్యానా ఎన్నికల్లో విజయం సాధించినందుకు గాను బుధవారం అనకాపల్లి అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు అద్వర్యంలో నాలుగు రోడ్ల జంక్షన్లో స్వీట్లు పంచి బాణాసంచా కాల్చి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మీద ఉన్న నమ్మకంతో హర్యానా రాష్ట్ర ప్రజలు ఈరోజు బిజెపికి పట్టం కట్టడం జరిగిందని అన్నారు. అక్కడ ప్రజలు పార్టీ మీద, దేశ ప్రధాని నరేంద్ర మోడీ మీద ఉన్న విశ్వాసాన్ని నమ్మకాన్ని రుజువు చేసుకున్నారని తెలిపారు. నిరంతరం దేశ అభివృద్ధిని రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుతున్న నరేంద్ర మోడీకి హర్యానా రాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వి రమేష్, సీనియర్ నాయకులు కొణతాల అప్పలరాజు, జిల్లా కార్యదర్శి ఓ నాగమణి, జిల్లా యువమోర్చ అధ్యక్షులు జి స్వరూప్, కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ భక్త సాయిరాం, మండల అధ్యక్షుడు నర్సింగ్ యాదవ్, బొడ్డేడ బాస్కరరావు, బి శేషగిరిరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా కేంద్రాన్ని మారిస్తే ఉద్యమం తప్పదు


## చింతపల్లి మాజీ ఏఎంసి చైర్ పర్సన్ జైతి రాజులమ్మ

కొయ్యూరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరును కాదని నర్సీపట్నం జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే గిరిజన ఉద్యమం తప్పదని చింతపల్లి మాజీ ఏఎంసీ చైర్పర్సన్ జైతి రాజులమ్మ ఒక ప్రకటనలో హెచ్చరించారు. అభివృద్ధి నోచుకోని, వెనకబడిన గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఉద్దేశం తో మాజీ సీఎం జగన్ ఏజెన్సీ ప్రాంతాన్ని అల్లూరిజిల్లాగా ప్రకటించి, పాడేరును జిల్లా కేంద్రంగా ఉంచడం జరిగిందన్నారు. దీనివలన గిరిజన ప్రాంత ప్రజలకు, జిల్లాఅధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు చెప్పుకునే విధంగా ఉండేదన్నారు. అదే అల్లూరి జిల్లాకు నర్సీపట్నంను కేంద్రంగా ప్రకటిస్తే గిరిజనులకు అధికారులు అందుబాటులో ఉండరన్నారు. పాడేరును కాదని నర్సీపట్నం కేంద్రంగా ప్రకటిస్తే వైసిపి, అలాగే జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, పలుసంఘాలు ఏకమై ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు. తమ పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామన్నారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చెందని గిరిజన ప్రాంతం స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళైనా అభివృద్ధి నోచుకోని వెనకబడిన ప్రాంతాలు గిరిజన ప్రాంతం అలాంటి ప్రాంతాన్ని ఒక జిల్లాగా ఏర్పడి ఇప్పుడిప్పుడు అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇదే అల్లూరి జిల్లాని నర్సీపట్నం కేంద్రంగా కొనసాగిస్తే ఊరుకోం అని అన్నారు. గిరిజన ప్రాంతం ప్రజలు బాగుపడడం కూటమి ప్రభుత్వానికి ఇష్టంలేదని, అందుకే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. గిరిజన మనోభావాలకు వ్యతిరేకంగా, గిరిజనులను అణచివేసే ప్రయత్నాలు ఆపాలని ఆమె హితవు పలికారు.

# సరస్వతి అవతారంలో అమ్మవారు.. ఘనంగా పూజలు...



నక్కపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త



దు ర్గా దే వి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మండలంలోని కాగిత దుర్గమ్మ వారి ఆలయంలో సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# డియల్‌పురంలో పర్యటించిన కేంద్ర బృందం నిర్వహణపై సంతృప్తి







నక్కపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన ప్రతినిధులు సభ్యులు అనిల్ గైక్వాడ్. అనిల్ నిమ్ బోత్కర్ లు మండలంలోని డి యల్ పురం రమణయ్యపేట గ్రామాల్లో విస్తృతంగా రెండో రోజు బుధవారం పర్యటించారు. గ్రామానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులకు సర్పంచ్ లు కిల్లాడ కృష్ణ కర్రి శ్రీనివాస్ ఎంపీటీసీ కొండ్ర కాసులు సారధ్యంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఇన్చార్జి ఈవో ఆర్డి మజ్జి శ్రీనివాసరావు, ఎంఈఓ లు నరేష్, వేమగిరి నూకరాజు, పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు, బి. కిరణ్, గ్రామస్తులు హారతి పట్టి స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను ఏ విధంగా జీవనోపాధి అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. అనే అంశాలపై గ్రామ సంఘ సభ్యులు ని అడిగి తెలుసుకోవడం జరిగింది. కేంద్ర బృందం గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ అన్ని శాఖల వారి సమీక్షలు చేశారు. గ్రామమంతా డియల్ పురంలో పర్యటించిన కేంద్ర బృందం ముందుగా పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామం అంతా అన్ని విభాగాలు బాగున్నాయని ఆ విధంగానే రికార్డుల నిర్వహణ కూడా సక్రమంగా ఉందని గ్రామానికి సంబంధించిన ప్రజల అవసరాలకు అనుగుణంగా కార్యాలయం ఉండడం కూడా సంతృప్తి కలిగించిందని బృందం సభ్యులు చెబుతూ కార్యదర్శనరసింగరావును అభినందించారు. రమణయ్యపేటలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గ్రామానికి సంబంధించిన పలు విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను గ్రామస్తులు సత్కరించారు. ఈ సమావేశానికి కేంద్ర ప్రభుత్వ బృంద సభ్యులు అనిల్ గైక్వాడ్ ,అనిల్ నిమ్ బెత్కర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ సచిదేవి , అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డైజీ . శ్రీనివాస్, ఎనర్జీ ఎస్ ఏపీవో భాగ్యలక్ష్మి, డియర్ పురం మహిళా పోలీస్,సత్యవేణి, ఏపిఎం శ్రీనివాసరావు . మహిళా సంఘ సభ్యులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయంలో కుంకుమ పూజలు



అనకాపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త

నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహొత్సవాలు బుధవారం శ్రీ వాగ్దేవి వాహిని దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండపంలో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణసతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, కన్వీనర్ పందూరు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు రీస్ అప్పలాచారి, పెదపాటి శ్రీను, శొంఠ్యాణ మల్లిబాబు, పొన్నాడ లక్ష్మణ్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది- వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

### వ్యవసాయ అధికారి "ఉమా ప్రసాద్"

అనకాపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త





పొలం పిలుస్తుంది భాగము గా వరి లో క్షేత్ర పర్యటన బుధవారం చేసి ఆర్ ఏస్ కే సిబ్బంది కి చేపట్టవలసిన చర్యలు పై శిక్షణ ఇచ్చారు. వరి నాటిన 25-30 రోజుల సమయంలో ఎకరాకు 20 కిలోల యూరియా వేసుకోవడం ద్వారా పిలకల సంఖ్య పెరుగుతుందనీ వివరించారు. నాట్లు వేసేటప్పుడు పొటాషియం ఎరువులు వేయకపోయినట్లయితే, 25 రోజుల వయసులో 20 కిలోల యూరియాతోపాటు 20 కిలోల పొటాష్ కూడా వేసుకోవడం ద్వారా పంటలో వ్యాధి నిరోధక శక్తి పెంచవచ్చు నన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆకు మడత మరియు పాము పొడ తెగులు వరి పొలాల్లో అక్కడక్కడ చాలా తక్కువగా గమనించడం అయినది. వీటి నియంత్రణకు ఎకరాకు 400 గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 మిల్లీలీటర్ల హెక్సాకొనజోల్ మందులను కలిపి పిచికారి చేయడం ద్వారా రెండింటిని అదుపులో పెట్టవచ్చు అని చెప్పారు. పిచికారి చేసేటప్పుడు పొలంలో నీటిని పూర్తిగా తీసివేసి పిచికారి చేయడం, అలాగే పొలం బాగా తడిచేలా చూసుకోవడం, గట్లపై కూడా పిచికారి చేయడం ద్వారా సమర్థవంతంగా చీడపీడలను అదుపులో పెట్టవచ్చు అని వివరించారు. ఈ క్షేత్ర పర్యటన లో సిబ్బంది, ఏ ఈ ఓ సత్యనారాయణ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కన్యకలశ పూజలు



అనకాపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రి మహొత్సవం భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ భద్రకాళి దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మండపంలో సామూహిక కన్య కలశపూజలు నిర్వహించారు. ఉదయం బేడసేవ, శ్రీ చక్ర అభిషేకాలు, నక్షత్ర హారతి, గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చినదొడ్డుగల్లులో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

నక్కపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త



స్థానిక సంత మార్కెట్ వద్ద నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన దేవి మండపం వద్ద అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం రోజైనా బుధవారం గ్రామ అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సరస్వతి దేవి పూజ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న విద్యార్థులకు అట్టలు ,జామెంట్రీ బాక్సులు ,పుస్తకాలు మొదలగు విద్యాసామగ్రిని ప్రతి ఏడాదిలాగే ఏడాది కూడా లక్ష్మీనారాయణ ,రజిత దేవి దంపతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులుతో పాటుగా చందక శ్రీనివాస్ ,చింతలపూడి నానాజీ ,ఉద్దండం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కొమరం భీమ్‌యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు



వి.ఆర్.పురం, అక్టోబర్, 09, ప్రభాతవార్త

మండలంలోని కుంజవారిగూడెం గ్రామంలో కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో, నాలుగు మండలాలు స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం అయ్యాయి. బుధవారం ఎంపిపి కారం లక్ష్మి, స్దానిక సర్పంచ్ సవలం మారయ్యలు రిబ్బన్ కత్తిరించి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి మాట్లాడారు. క్రీడలు యువతలో మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అందుకోసం యువకులు క్రీడలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుంజా అర్జమ్మ, మాజీ సర్పంచ్ జల్లి తమ్మయ్య, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, వాలీబాల్ నిర్వాహక కమిటి సభ్యులు కుంజా చంద్రరావు, గుజ్జా రమేష్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

### అరకులోయలో ఘనంగా క్రీడాకారుల

## మెగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**ఓల్డ్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ మూడు రోజులు పాటు పోటీలు**




అరకులోయ, అక్టోబర్, 09 ప్రభాతవార్త

అరకులోయ వాలీబాల్ క్రీడా మైదానంలో గురువారం ఓల్డ్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారుల మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఓల్డ్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బురిడి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి ఎం పౌలు , సంయుక్త కార్యదర్శి కె అప్పలరాజు, ఉపాధ్యక్షులు జి బాబురావు, కే రామారావు , సలహాదారులు మధు ఎస్ఐ , బి రాజారావు, యు రంగరాజు, కే కృష్ణారావు , ఎస్ అప్పల రాం ఆధ్వర్యంలో జరుగుతున్న స్మారక జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు మూడు రోజులపాటు జరగనుండగా , ఈ పోటీలను మండల జడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషిణి , ఎంపీపీ రంజాపల్లి ఉషారాణి , వైస్ ఎంపీపీ, కిలో రామన్న , పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ,, ఎంపీటీసీ రామ్మూర్తి, నాయకులు కమిడీ అశోక్, చందు పాడి, ఎంఈఓ లు వంతల త్రినాధరావు , బాలాజీ, పిడి లక్ష్మణరావు, హెచ్ఎం దయానిది, రామారావు మాస్టారు తదితరులు ప్రారంభించి, క్రీడాకారులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఈ మెగా టోర్నమెంట్లో 32 జట్లు పాల్గొంటుండగా , కోచ్ లుగా అప్పలరాజు, బాలి మాస్టారు , శ్రీను, బాలన్న, కోటి, ప్రసాద్ తదితరులు వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసికంగా ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని, ఇటువంటి క్రీడలను యువత సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు . మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న ఓల్డ్ స్టూడెంట్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ బృందాన్ని ఈ సందర్భంగా వక్తులు అభినందించారు . ఈ కార్యక్రమంలో పబ్లిక్ స్కూల్ వర్మ, పాడి రాధా, వార్డు సభ్యులు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు తాసిల్దారుగా కుమారస్వామి



కొయ్యూరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త

మండల నూతన తహసిల్దారుగా కుమారస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన నూతన తాసిల్దార్ కుమారస్వామిని కార్యాలయ సిబ్బంది డిటి సీతారాం, ఆర్ఐ దొర, వీఆర్వోలు పండయ్య, సత్యనారాయణ, సుజాత, గంగాధర్, బొంకు కుమారి, మరియమ్మ తదితర కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ కుమారస్వామి మాట్లాడుతూ – తమ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను ఎప్పటికప్పుడు అందేలా నిత్యం పర్యవేక్షిస్తానన్నారు. తమ కార్యాలయం ద్వారా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తమ వంతు చర్యలు తీసుకుంటానని అన్నారు.

## సరస్వతి అవతారంలో కనకదుర్గ అమ్మవారు

**భవానీభక్తుల భారీఎత్తు గరగల ఊరేగింపు**



కొయ్యూరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త

దేవినవరాత్రుల సందర్భంగా మండలంలోని కొయ్యూరు గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ వారు ఏడవ రోజు సరస్వతి దేవి అవతారంలో అలంకరింపబడగా భక్తులు చూసి తరించిపోయారు. ఈ సందర్భంగా కొయ్యూరు గ్రామంలో డప్పులు, మేళ తాళాలతో గరగలు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంవివి ప్రసాద్, ఆలయకమిటీ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, మేడిపోయిన చిన్న, పి.ప్రభుదాస్, మట్టపర్తి రాజు రాజశేఖర్, మాకాడబాలరాజు, భవానీలు భక్తులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జాతీయ రహదారి పనుల్లో

## అప్రోచ్ రోడ్లు వేయక ఇబ్బందులు

**(( ప్రభుత్వ ఆసుపత్రి, అంగన్వాడీ కేంద్రం, పాఠాశాలలు, జనసంచార ప్రాంతాల్లో))**




రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి పనుల్లో భాగంగా అత్యవసర ప్రాంతాల్లో అప్రోచ్ రోడ్లు వేయక ఇబ్బందులు పడుతున్నారు. జడ్డంగి గ్రామం నుండి రేవటిపాలెం, చిన్నయ్య పాలెం, కొత్త వెలగలపాలెం, పాత వెలగలపాలెం, దోనెలపాలెం, గొబ్బిలమడుగు, బోనంగిపాలెం గ్రామాలకు వెళ్లే రహదారి ప్రాంతంలో అప్రోచ్ రోడ్డు వేసి మార్కింగ్ వేయాలని గిరిజనులు కోరుతున్నారు. ఇదే రహదారి పై మండల ప్రజా పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠాశాలలు ఉన్నాయి. మండల సివిల్ సప్లై గోడౌన్ ఉంది. మండలంలో గల 24 జి.సి.సీ డిపోలకు సరుకులు ఈ గోడౌన్ నుండి వెళ్ళాలి. 101 అంగన్వాడీ కేంద్రాలు, 100 పాఠాశాలలు, 13 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు సరుకులు రవాణా నిత్యం ఇదే రహదారి పై సాగుతోంది. భఫర్ గోడౌన్ల నుండి కూడా ప్రతీనెలా భారీ లారీలతో స్టాకు వస్తోంది. ఈప్రాంతములో నేటికి అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి కాలేదు. జడ్డంగి నుండి ఐదు పంచాయతీలకు వెళ్లే రహదారి లో కూడా కనీసం మార్కింగ్, అప్రోచ్ రోడ్డు లేదు. జడ్డంగి పి.హెచ్.సి ప్రక్కన అంగన్వాడీ కేంద్రం, పి.హెచ్.సి వద్ద అప్రోచ్ రోడ్లు పూర్తి చేయలేదు. జడ్డంగి పి.హెచ్.సి. నుండి ప్రతీ రోజూ అత్యవసరవైద్య సేవలకు అంబులెన్స్ లో తరలించే సమయంలో రోడ్డు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. వట్టిగడ్డ, ఎర్రంపాడు, గింజర్తి గ్రామాలకు అప్రోచ్ రోడ్డు, తంటికొండ గ్రామానికి అప్రోచ్ రోడ్డు, రాజవొమ్మంగి విద్యుత్ నగర్ అంగన్వాడీ కేంద్రం వద్ద డ్రైనేజీ కట్టి అప్రోచ్ రోడ్డు వేయలేదు. వీధి రోడ్లును కలిపే అప్రోచ్ రోడ్లు ఎప్పటికి పూర్తి చేయించాలని ప్రజలు జిల్లా కలెక్టర్, ఐ. టి.డి.ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, రంపచోడవరం సబ్ కలెక్టర్ ను ప్రజలు కోరుతున్నారు.

## రెండు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ శిబిరాలు



రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త

బుధవారం చికిలింత, దుర్గానగర్ గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరిగింది. జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారిణి డా.యామిని ప్రియ 48 మంది రోగులకు వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈసందర్భంగా డా.యామిని ప్రియ మాట్లాడుతూ జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యసేవలను పొందాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియ, ఏ. ఎన్. ఎం. లు సింహాద్రి, కన్నయ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ కె.రాజబాబు, యం.ఎల్. హెచ్.పి.మురళి, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో ఆవు మూత్రం కీలకం..



రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంలో అన్ని రకాల కషాయాలు తయారీకి ఆవు మూత్రం ఇబ్బంది ఉండకూడదని మండలంలో ఆరు యూనిట్స్ లో పని చేస్తున్న ఎ పి సి యన్ యఫ్ సిబ్బందికి తెలియజేస్తూ ఆవులను ప్రత్యేకంగా పెంచి ఆవు మూత్రాన్ని సేకరిస్తున్నట్లు యం.సి.ఆర్.పి .కోసూరి అప్పలరాజు తెలిపారు. ఉర్లాకులపాడు, కొమరాపురం, చెరుకుంపాలెం, శరభవరం, చికిలింత, బడదనాంపల్లి గ్రామాల్లో ఆవులు ఉన్న రైతులకు పశువుల షెడ్లుకు లైనింగ్ లేనందున ఉదయం ఆవులు దగ్గరకు వెళ్ళి మూత్ర సమయంలో సేకరించి, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఇస్తున్నామని యం.సి.ఆర్.పి. కోసూరి అప్పలరాజు తెలిపారు. రైతులకు ఇబ్బంది ఉండకూడదని ఈవిధంగా చేస్తున్నట్లు అప్పలరాజు అన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఉద్యోగాలకు 10 దరఖాస్తులు..



రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నాన్ టీచింగ్ ఉద్యోగాలకు మొదటి రోజు 10 మంది దరఖాస్తు చేసుకోగా వాటిని మండల కో ఆర్డినేటర్ ఉషాబాల వివరాలను నమోదు చేసినట్లు మండల విద్యాధికారులు కె.వి.వి సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి లు తెలిపారు. ఒకరే రెండు ఉద్యోగాలకు దరఖాస్తులను ఇస్తున్నారని అన్నారు. ఈనెల 15 తేదీ సాయంత్రం వరకూ దరకాస్తులను స్వీకరించడం జరుగుతుందని సత్యనారాయణదొర వెల్లడించారు. ఈకార్యక్రమంలో యం.ఇ.ఓ లు కె.వి.వి సత్యనారాయణ దొర, టి.సూరయ్యరెడ్డి, ఉషాబాల, సుజాత, సిఆర్పీలు శ్రీనివాస్, సతీష్, ఆదినారాయణ రెడ్డి, మంగరాజు, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## సరస్వతిదేవి అవతారంలో అమ్మవారికి పూజలు



రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త

దేవీశరన్నవ రాత్రులులో భాగంగా బుధవారం సరస్వతిదేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. దుర్గాదేవి ఆలయాల్లో సరస్వతీదేవి అవతారంలో విద్యార్థులు పెన్నులు, పుస్తకాలు అమ్మవారి వద్ద ఉంచి పూజలను చేశారు. మండలంలో శరభవరం, కిర్రాబు, లబ్బర్తి, రాజవొమ్మంగి, దూసరపాము, తంటికొండ, గింజర్తి, వట్టిగడ్డ, జడ్డంగి, చెరుకుంపాలెం, వైకుంఠపురం, అమినాబాద్ కాలనీ, చికిలింత, కరుదేవపాలెం, పెదగర్రంగి పలుగ్రామాల్లో దసరా పూజలను చేస్తున్నారు.

## 11న కన్నయ్యమ్మపేట దుర్గమ్మ ఊరేగింపు



రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త

దేవీశరన్నవ రాత్రుల్లో భాగంగా రాజవొమ్మంగి కన్నయ్యమ్మ పేట జాతీయ రహదారి ప్రక్కనే గల శ్రీశ్రీశ్రీ విజయ దుర్గా%శీ%బికా అమ్మవారి ఆలయంలో పూజలు జరుగుతున్నాయి. ఈనెల 11 తేదీన అమ్మవారి ఊరేగింపు, 12 తేదీన ఉదయం నుండి అమ్మవారికి కుంకుమార్చనలను వేద మంత్రాలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు కరాసు లింగబాబు తెలిపారు. 12 న పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లింగబాబు అన్నారు. అమ్మవారి కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరుతున్నారు.

## .పోషణ వాటికకు విద్యానగర్ అంగన్వాడీ కేంద్రం ఎంపిక.. సి.డి.పి.ఓ ఎల్.దేవమణి




రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఐసిడిఎస్ పరిధిలో గల రాజవొమ్మంగి సెక్టార్ రాజవొమ్మంగి విద్యానగర్ లో గల అంగన్వాడీ కేంద్రం పోషణ వాటికకు ఎంపిక జరిగిందని సి.డి.పి.ఓ., ఎల్ దేవమణి తెలిపారు. ఆ అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక త్రాగునీటి పథకం, చిన్నారులు మరుగుదొడ్లు కు రన్నింగ్ వాటర్ సౌకర్యం, కూరగాయలు సాగు, జామ, బొప్పాయి, వివిధ రకాల పండ్ల వనాలను పెంచడం జరుగుతుందన్నారు. మోడల్ అంగన్వాడీగా ఈ కేంద్రం తయారు చేయనున్నామని సి.డి.పి.ఓ తెలిపారు. ప్రాజెక్టు బి.పి.ఏ గా పి.సోనీ విధుల్లోకి చేరినట్లు సి.డి.పి.ఓ తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్లు అరుణలత, అమ్మిరాజు, అమ్మాజీ, నాగజయలక్ష్మి, యు.డి.సి సత్యకుమారి, చక్రవేణి పాల్గొన్నారు.

## భద్రకాళీ అలంకరణలో అమ్మవారు



అనకాపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త

శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో నవరాత్రి మహోత్సవాలు భాగంగా బుధవారం భద్రకాళీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ, కోట శ్రీకర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి అలంకరణ జరిగింది. ఆలయ మండపంలో సామూహిక మహిళలచే సహస్రనామ పూజ నిర్బీజపూజ(కిస్ మిస్) ఫలాలతో అర్చన నిర్వహించారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## రాజవొమ్మంగి బ్లాక్ కోఆర్డినేటర్గా ఎం.సోనీ



రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఐసిడిఎస్ బ్లాక్ కోర్డినేటర్ గా యం. సోని విధుల్లోకి చేరారని సి.డి.పి.ఓ ఎల్. దేవమణి తెలిపారు. 101 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి సాక్ష్యం అంగన్వాడి సెంటర్స్, పోషన్ –2.0 పోషణ ట్రాకర్, పోషణ వాటిక, టి. హెచ్.ర్. ఫేస్ –1 ఫేస్ –2, బాలసంజీవి లబ్ధిదారుల ఈ కేవైసీ, పేస్ అతంటికేషన్ మొదలైన వివరాలను ఆన్ లైన్ చేయిస్తారని సి.డి.పి.ఓ అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ చేసే ఆన్ లైన్ పనులు ఎప్పటికప్పుడు బి.పి.ఏ సోనీ పరిశీలన చేస్తారని అన్నారు. తాను మొదటిగా రాజవొమ్మంగి లో విధుల్లోకి చేరినట్లు సోనీ ప్రభాతవార్తకు తెలిపారు. కార్యాలయం సిబ్బంది, సూపర్ వైజర్లను బి.పి.ఏ. సోనీ పరిచయ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో సి.డి.పి.ఓ ఎల్.దేవమణి, సూపర్ వైజర్స్ అరుణలత, అమ్మిరాజు, అమ్మాజీ, నాగజయలక్ష్మి, సత్యకుమారి, చక్రవేణి పాల్గొన్నారు.

### ఏ ఎల్ పురం కనకదుర్గ ఆలయంలో...

## పిల్లలకు సామూహిక అక్షరభ్యాసం



గొలుగొండ అక్టోబర్, 09 ప్రభాతవార్త

ఏ ఎల్ పురం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం పిల్లలకు సామూహిక అక్షరభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న ఐదేళ్లలోపు పిల్లలు అందరికీ అక్షరభ్యాసం చేయించారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తమ పిల్లలకు అక్షర జ్ఞానం కలిగేలా ఓంకారంతో అక్షరభ్యాసం చేయించారు.

## నేడు జడ్డంగిలో ఉచిత కంటి వైద్య శిబిరం

రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త

గురువారం జడ్డంగి సచివాలయం వద్ద శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి, విజయనగరం వారిచే ఉదయం 9 .00 గంటల నుండి మధ్యాహ్నం 1 .00గంట వరకూ ఉచితకంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కొంగర మురళీకృష్ణ తెలిపారు. కావున కంటి సమస్యలతో బాధపడుతున్నటువంటి ప్రతి ఒక్కరూ కూడా తమ ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకుని రావాలన్నారు. తలపోటు చత్వారం, కంటిచూపు తగ్గుట, కంటి సమస్యలు ఉన్నట్లయితే తమ ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకొని మన గ్రామ సచివాలయం వద్దకు రావాలని, ఈ సదవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మురళీకృష్ణ కోరుతున్నారు.

## డొంకాడకు శాశ్వత గృహాలు మంజూరు చేయాలి : సిపిఎం డిమాండ్.



గొలుగొండ అక్టోబర్, 09 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం పంచాయతీ శివారు ఆరిల్లోవ అటవీ ప్రాంతంలో డొంకాడ గిరిజన గ్రామంగా నివాసం ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్న గిరిజనులకు శాశ్వత గృహాలు మంజూరు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు అడిగర్ల రాజు మాట్లాడుతూ డొంకాడ లో నివాసం ఉంటున్నా వారికి ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం ప్రకారం %ప్రాజ% లు ఇచ్చి,ఇళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఎన్నో ఎళ్ళు గా డొంకాడ లో నివాసం ఉంటున్నా గిరిజనలకు,జీవనాధారంకు సంబదం లేకుండా ఎక్కడో ఇళ్ళు మంజూరు చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. గిరిజన హేతర్లుకు మైనింగలకు అనుమతులు ఇస్తున్నా ప్రభుత్వం నివాసాలకు ఎందుకు ఇవ్వరు అని ప్రశ్నీస్తున్నాము. గిరిజనల జీవనాధారం ఎక్కడ ఉంటే అక్కడ ఇళ్ళు మంజూరు చేయాలి.లేకుంటే రానున్న రోజులులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి టి. సత్తిబాబు, దాసు, సుబ్బావు, పాండురాజు, రాము, బాస్కరరావులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చెర్ల గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం



కశింకోట అక్టోబర్, 09, ప్రభాతవార్త

మండలంలోనిఅచ్చెర్ల లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ శాస్రవేత ఆదిలక్ష్మి , అగ్రికల్చర్ ఎఓ స్వప్న , వెటర్నరీ డాక్టర్ దయానా, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు దొడ్డి నాగేశ్వరరావు. పాల్గొన్నారు

# ఆటోలో తరలిస్తున్న 50 కేజీల గంజాయి పట్టివేత

### నలుగురు వ్యక్తులు అరెస్టు- ఆటో, బైక్ సీజ్



కొయ్యూరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త

ఆటోలో గంజాయి తరలిస్తున్న నలుగురిని అరెస్టు చేసి వీరివద్దనుంచి 50 కేజీల గంజాయి, ఒక ఆటోతో పాటు బైక్ ను స్వాధీనం చేసుకున్నట్టు కొయ్యూరు ఎస్ఐ కె. వి. నాగార్జున తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్ వి నగర్ నుంచి పెదవలస మీదుగా కొయ్యూరు మీదుగా ఆటోలో గంజాయి తరలిస్తున్నట్టుగా ముందస్తు సమాచారం మేరకు బుధవారం ఉదయం చీడిపాలెం మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఉయ్యూరు ఎస్సై నాగార్జున తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా, అదే మార్గంలో ఒక ఆటో, ఒక బైక్ వస్తుందటం గుర్తించి వాటిని తనిఖీ చేయగా సుమారు 50కేజీలు గల మూడు గంజాయి మూటలతో నలుగురు వ్యక్తులు ఉన్నట్టు పోలీసులు గుర్తించి, ఆ మూటలను తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఆటోలో వంచుల గ్రామానికి చెందిన వంతల రాజబాబు, వంతల సుబ్బయ్య, మురగడపల్లికి చెందిన పాంగి సత్తిబాబు, కిల్లో లేకు అనే నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు ఎస్ ఐ నాగార్జున తెలిపారు. వీరి నుంచి ఆటో, బైక్ సీజ్ చేసి ముద్దాయిలను గురువారం రిమాండ్కు తరలించనున్నట్టు కొయ్యూరు ఎస్ ఐ నాగార్జున తెలిపారు.

## పాడేరు మెయిన్ రోడ్డులో ఘనంగా ప్రారంభమైన విజయదశమి మహోత్సవాలు




పాడేరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త

పాడేరు మెయిన్ రోడ్డులో విజయదశమి మహోత్స వాలు బుదవారం అంగరణ వైభవంగా ఘనంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా అమ్మవారికి సారె ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ దుర్గాదేవి విగ్రహాన్ని నిర్వాహకులు ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు, కమిటీ ప్రతినిధులు,నిర్వాహకులు విజయ దుర్గ అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్ట గు ల్లి భాగ్యలక్ష్మి, డా..తామర్బ నరసింగరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జనసేన పార్టీ ఇంచార్జి డా.వ%శీ%పూరు గంగులయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ విజయదశమి మహోత్సవాలు కమిటీ అధ్యక్షులు వెయ్యాకుల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి యాదగిరి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు గంగ పూజారి శివకుమార్,బోనంగి రమణ,సహాయ కార్యదర్శి కూడి రామానాయుడు,ఎం.డీ.తాజుద్దీన్,పాపాన వెంకట్, కోశాధికారి బూరెడ్డి రామునాయుడు,పచ్చ రవీంద్ర,గౌరవ సభ్యులు వర్తన పిన్నయ్య దొర,పచ్చా బుజ్జి,శివరాత్రి నాగేశ్వర రావు,పుసర్ల గోపి,బు కృష్ణారావు, ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులకు మాజీ ఎమ్మెల్యే కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు దంపతులు 10 వేల రూపాయలు చందాను అందజేశారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7. పద్మావతి టవర్స్.
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1) M/s ప్రైమ్ పేపర్స్, డోర్ నెం. 58 15 44, గ్రౌండ్ ఫ్లోర్, శాంతి నగర్, మర్రిపాలెం గ్రామం, విశాఖపట్నం-530009.
2) శ్రీమతి రంభ భవాని, భర్త: ఆర్. నాయుడు, డి.నెం. 5-20, తుమ్మికాపల్లి గేటు, తుమ్మికాపల్లి కొత్తవలస, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535183.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం శాంతిపురం బ్రాంచ్ నుండి M/s ప్రైమ్ పేపర్స్, శ్రీమతి రంభ భవాని పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| MSME-OD/OCC అకౌంట్ నెం. 4488261000107 | రూ.35,00,000/- తేది: 31-03-2021 | రూ. 35,30,236.81 | 11.85% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 27-09-2024న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.35,30,236.81 (అక్షరాల ముప్పై ఐదు లక్షల ముప్పై వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయల ఎనభై ఒక్క పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

విజయనగరం జిల్లా, కొత్తవలస ఎస్.ఆర్.ఒ., కొత్తవలస మండలం, తుమ్మికాపల్లి పంచాయితీ, తుమ్మికాపల్లి గ్రామం, ఖాతా నెం. 272, జిరాయితీ మెట్ట ఎస్.నెం.112-6, మొత్తం 96.8 చ॥గ॥ లేదా 81.312 చ॥మీ॥ మెట్ట భూమి ప్రస్తుతం అందులోని తుమ్మికాపల్లి గ్రామ పంచాయితీ అప్రూవ్ చేసిన నిర్మాణపు ప్లాన్ ప్రకారం నిర్మించిన, అసెస్మెంట్ నెం.1401 గల ఇల్లు. హద్దులు: తూర్పు: పూడి సత్యవతి, భర్త: పైడితల్లికు చెందిన జిరాయితీ మెట్ట భూమి, దక్షిణం: సి.సి. రోడ్డు, పడమర: పూడి ధనమ్మ, భర్త: రాములుకు చెందిన జిరాయితీ మెట్ట భూమి, ఉత్తరం: పూడి రాంబాబు, తండ్రి: పైడితల్లి కి చెందిన జిరాయితీ మెట్ట భూమి. టైటిల్ హోల్డర్: శ్రీమతి రంభ భవాని.

తేది: 05.10.2024, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## జాతీయ బృందం సభ్యులను సత్కరించిన గ్రామస్తులు..



నక్కపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త

మండలంలోని డిఎల్ పురం రమణయ్యపేట,, న్యాయంపూడి, గ్రామాల్లో రెండు రోజులపాటు పర్యటించిన బృందం సభ్యులు అనిల్ గౌక్యాడ్, అనిల్ నింబో లను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఇన్చార్జి ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డియల్ పురం గ్రామ కార్యదర్శి నర్సింగరావు తో పాటు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

## గొలుగొండలో కనకదుర్గమ్మకు సారెతో బోనాలు..

గొలుగొండ అక్టోబర్, 09 ప్రభాతవార్త



శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గొలుగొండ గ్రామంలో కనకదుర్గ అమ్మవారి కి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. అమ్మవారి ఆలయం నుండి గ్రామంలో ఉన్న మహిళలు, మాల ధరించిన భవాని భక్తులు సంయుక్తంగా బోనాలు నెత్తిన ఎత్తుకొని అమ్మవారి గుడి నుండి ప్రారంభించి గ్రామం మొత్తం తిరుగుతూ అమ్మవారి గుడికి చేరుకున్నారు. బోనాలతో పాటు సారె కూడా అమ్మవారికి అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది అమ్మవారికి సారె తో పాటు బోనాల కూడా అందజేస్తామని అన్నారు. భవాని భక్తులతో పాటు గ్రామ మహిళలు, యువకులు, పిల్లలు పెద్దలు సమూహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారి చెంతకు ఈ యొక్క సారే బోనాలను చేర్చారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాన్ని అంతా గ్రామ యువకులు సంయుక్తంగా నిర్వహించారు.

## ఘనంగా స్వామివారి గరుడ వాహన సేవ







నక్కపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఘనంగా గరుడవాహనసేవ పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించారు. సేవకు సిద్దమైన శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారు గరుడాళ్వార్ వారి వాహనం లో భక్తులకు దర్శనం ఇచ్చారు.



## నేడు తపాలా కార్యాలయంలో ఆధార్ క్యాంపు

పాడేరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఉన్న డివిజనల్ తపాలా కార్యాలయంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించినట్లు ఆ శాఖ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ వారోత్సవాల్లో భాగంగా ఆధార్ సంబంధిత సేవలు సేవింగ్స్, మరియు బీమా సేవలు ఈ క్యాంపులో లభిస్తాయి అని చెప్పారు. పరిసరాల గ్రామాల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఐపి పేర్కొన్నారు.. వినియోగదారులు తమ యొక్క ఆధార్ కార్డు పాన్ కార్డు మూడు ఫోటోలు తీసుకురావాలని సూచించారు.

## ఏటి గైరంపేట... సీతకండిలో...
## 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం..

గొలుగొండ అక్టోబర్, 09 ప్రభాతవార్త




సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు ద్వారా రైతులు దిగుబడి సాధించే విధంగా సాగులో మెలకువలు తెలియజేసేందుకు పొలం పిలుస్తుంది కార్యక్రమం అని మండల వ్యవసాయ అధికారి సుధారాణి అన్నారు. ఏటి గైరంపేట.. సీతకండి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా సాగు విధానంలో రైతులు అవలంబించవలసిన పద్ధతులపై తెలియజేశారు. క్షేత్ర సందర్శన ద్వారా నేరుగా పంట పొలాల్లోనే రైతులతో కలియతిరిగి వరి పైరును ఆశిస్తున్న చీడపీడలను ఏ విధంగా ఎదుర్కోవాలో అక్కడే తెలియజేస్తున్నట్లు తెలిపారు. సాగు విధానంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వారిలో ఆకు ముడత దోమకాటు కనిపిస్తుందని వీటికి తగిన మందులను కూడా రైతులకు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, నల్లబెల్లి స్వామి, మాజీ ఎంపీటీసీ, అగ్రికల్చరల్ సహాయకులు,సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విజయవంతమైప విద్యుత్ వినియోగదారుల సదస్సు

పాడేరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త




పాడేరు డివిజన్లోని సి జి అర్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై సదస్సు బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండలాల నుండి వినియోగ దారులు హాజరయ్యారు. ఈ సమస్యలు సమీక్షించడానికి సి జి అర్ ఎఫ్ చైర్పర్సన్ డాక్టర్ బి. సత్యనారాయణ రిటైర్డ్ జడ్జి, సాంకేతిక సభ్యులు ఎస్. మసీలా మణి ,, స్వతంత్ర సభ్యులు డాక్టర్ ఆర్ సురేంద్ర కుమార్,అల్లూరి జిల్లా ఎస్ ఈ .జి ఎన్ ప్రసాద్ పాడేరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ వి యన్ ఎం అప్పారావు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. .ఈ సదస్సులో 21 ఫిర్యాదులు అందాయన్నారు.

## గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ

పాడేరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త




అల్లూరి జిల్లా మారుమూల ప్రాంతాలలో విష జ్వరాలతో ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పోట్టిక సత్యనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: వర్షాలు తగ్గడంతో మారుమూల ప్రాంతాలలో విష జ్వరాలు గ్రామాల్లో పట్టిపీడిస్తుందని అధికారులు చొరవ తీసుకొని మారుమూల గ్రామాల్లో తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వారన్నారు అదేవిధంగా జిల్లా ఆస్పత్రిలో స్కానింగ్ మిషన్లు పని చేయకపోవడంతో, రోగులు అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి జిల్లా ఆస్పత్రిలో కనిపిస్తుంది. జిల్లా ఆస్పత్రిలో స్కానింగ్ లేక ప్రైవేటు ఆశ్రయించాల్సిన పరిస్థితి. వస్తుందని వారన్నారు. అదేవిధంగా జిల్లా ఆస్పత్రిలోనే మందులు కొరత ఎక్కువగా ఏర్పడుతుందని బయట మెడికల్ షాపుల్లో మందులు కొనాలంటే మూడింతల రేటు ఎక్కువ చెప్పి డబ్బులు అడ్డగోలుగా మెడికల్ షాపుల వారవారు వ్యవహరిస్తున్నారని, అందుకని జిల్లా ఆస్పత్రిలో జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కూడ రాధాకృష్ణ సింహాచలం, కే రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు

### రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలి: జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:



పాడేరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త

అర్హత కలిగిన రైతులందరకి కిసాన్ క్రెడిట్ అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఐ టిడి ఏ పి.ఓ.లు, జిల్లా వ్యవసాయాధికారులు, ఉద్యానవన అధికారులు, సెరీ కల్చర్, కాఫీ బోర్డు, స్పైసెస్ బోర్డు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో సాగు చేస్తున్న కాఫీ, ఉద్యానవన తోటలు, జీడి తోటలు, రబ్బరు తోటలు పెంపకం, మిరియాలు సాగులో రైతులు పొందుతున్న ఆదాయం, మార్కెటింగ్ సదుపాయాలు, గిట్టుబాటు ధరలపై సమీక్షించారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందించడానికి అవరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు బ్యాంకు లింకేజీ అందించాలని సూచించారు. రంప చోడవం డివిజన్ పరిధిలో 34 వేల మంది రైతులు 64 వేల ఎకరాలల్లో జీడి తోటల 3180 ఎకరాల్లో జాఫ్రా తోటలు పెంచు తున్నారని చెప్పారు. 3 వేల మంది రబ్బరు సాగు చేస్తున్నారని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతు ఉత్పత్తుల విక్రయాలకు డిజిటల్ తూనిక యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాడేరు ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ మాట్లాడుతూ 1.9 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారని, 75 వేల మెట్రిక్ టన్నుల కాఫీ పళ్లు దిగుబడులు వస్తున్నాయన్నారు. గత ఏడాది కాఫీ రైతులకు కాఫీ పళ్లు కిలోకు రూ.43 లు చెల్లించామని దానికి అదనంగా మరో మూడు రూపాయలు బోనస్ గా అందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది రెండు వేల టన్నుల కాఫీ పళ్లు సేకరణ లక్ష్యంగా నిర్దేశించామని స్పష్టం చేసారు. నాణ్యమైన కాఫీ పళ్లు సరఫరా చేసే లా లైజాన్ వర్కర్లద్వారా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. పామాయిల్ సాగుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా ఉద్యాన వన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రంపచోడవరం పి. ఓ . కె. సింహాచలం, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, కాఫీ బోర్డు డి.డి. రమేష్, స్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర అధికారి బి. కల్యాణి, జిసిసి డి. ఎం లు సింహా చలం, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని వ్యక్తి మృతి...

నక్కపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త



ఎస్ .రాయవరం మండలం పెనుగొల్లు జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. సోమిదపల్లి గ్రామానికి భీమరాజు అప్పారావు (46), చెందిన పెనుగోలు బ్రిడ్జి వైపున నుంచి తుని వైపు నుండి వైజాగ్ వెళుతున్న రోడ్డు వైపు దాటుతుండగా అదే రహదారులు వస్తున్న బైక్ ఢీకొట్టడంతో ప్రమాదానికి గురయ్యాడు. గురైన అప్పారావు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై విభీషణరావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## కొట్టగుల్లి సుబ్బారావు శ్యామల దంపతుల కుమారుడు
## కొట్టగుల్లి నిత్యాల్ అనంత వెంకట పిన్నం నాయుడు అక్షరాభ్యాసం



పాడేరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త

పాడేరు, శ్రీ ఉమా నీలాకాంటేశ్వరస్వామివారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద సామూహిక అక్షరబ్యాసకార్యక్రం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ధర్మకర్తలి మండలి సభ్యులు కొట్టగుల్లి సుబ్బారావు శ్యామల దంపతుల కుమారుడు కొట్టగుల్లి నిత్యాల్ అనంత వెంకట పిన్నం నాయుడు అక్షర అభ్యసాని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రామం నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల లకు" శ్రీ వాసవి మాత" అశ్వీర్వచనం (వాసవి క్లబ్ సహకారం) తో తో పుస్తకములు, పెన్నులు పని. పంపిణి చేయడం జరిగినది. పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కామేశ్వరరావు దంపతులు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, శ్రీనాదు శ్రీను, కిముదు ప్రభాకర్, వాంతినభ రాజుబాబు, దేశిది బాబురావు, సంయుక్త ప్రధాన కార్యదర్శులు సిధానతి కొండలరావు, కొట్టగుల్లి పోతురాజు, కొనే శివ, నాగు మహిళ సేవాబృంద సభ్యులు జ్యోతి, పద్మ, వెనమ్మ ఈశ్వరమ్మ, పద్మావతి అందరూ పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామికి వెండి హస్తం అందజేత


నర్సీపట్నం అక్టోబర్, 09 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్తబయపురెడ్డిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామికి గ్రామానికి చెందిన బయపురెడ్డి నూకినాయుడు వెండి వరద హస్తమును సమర్పించారు. అలాగే నర్సీపట్నంకు చెందిన పచ్చిగోళ్ల వెంకట నాగగణేష్ శ్రీవారికి వెండి కటిహస్తమును సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వాహకులు సుర్ల అప్పలనాయుడు తెలిపారు.

## పట్టుబడిన పిడిఎఫ్ రైస్
## లారీ సీజ్.. కేసు నమోదు..

నక్కపల్లి, అక్టోబర్, 09, ప్రభాతవార్త



అక్రమంగా జాతీయ రహదారిపై లారీలో తరలించకపోతున్న పిడిఎఫ్ బియ్యాన్ని నక్కపల్లి సీఐ కే కుమార్ స్వామి బుధవారం సాయంత్రం పట్టుకున్నారు. నక్కపల్లి ఇన్స్పెక్టర్ కె కుమార స్వామి కి మండలంలోని గుల్లిపాడు నుంచి ఈ అక్రమ పిడిఎఫ్ బియ్యం తో లారీ వెళుతున్నట్లు సమాచారం రావడంతో మండలంలోని వెదుళ్ళ పాలెం వద్ద ఎస్. రాయవరం ఎస్ఐ విభూషణరావు తనిఖీలు నిర్వహించగా పిడిఎఫ్ బియ్యం గా గుర్తించారు. మధ్యవర్థుల సమక్షంలో సరఫరా చేస్తున్న ఏపీ 39 వి 7286 లారీ లో వున్నా 25000 కేజీ ల బియ్యం స్వాధీన పరుచుకుని లారీ సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నక్కపల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ కుమార స్వామి తెలిపారు. విచారణ అనంతరం తాసిల్దార్ కు అప్పచెప్పమని సిఐ తెలిపారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ దుర్గాదేవి ఆలయం వద్ద
## భారీ అన్నసమారాధన

పాడేరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త



దసరా నవరాత్రి మహో ఉత్సవాలు సందర్భంగా పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వెలసిన శ్రీ దుర్గా దేవి దేవాలయం కమిటీ,దసరా నవరాత్రి మహో ఉత్సవాల కమిటీ ఆద్వర్యంలో బుదవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమరాధన కార్యక్రమానికి వేలాది మంది పట్టణ ప్రజలు,భవానీ మాలధారణ స్వాములు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## అల్లూరి జిల్లాలో 40 మద్యం షాపులకు
## 591 దరఖాస్తులు

### దరఖాస్తు గడువు పొడిగించటం తో దరఖాస్తులు పెరిగే అవకాశం:
### విశాఖపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్‌బీ

పాడేరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం విధానంలో భాగంగా అల్లూరిసీతారామరాజు జిల్లాలో 40 షాపులకు ప్రభుత్వం షాపులకు లైసెన్స్ ఇచ్చేందుకు స్థానిక గిరిజనుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందనీ దీంతో 40 షాపులకు మంగళవారం వరకూ 591 దరఖాస్తులు వచ్చాయని విశాఖపట్నం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ వెల్లడించారు. పాడేరు ఎక్సైజ్ స్టేషన్ లో దరఖాస్తులు స్వీకరణ పక్రియను పరిశీలించేందుకు వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ స్థానిక పాత్రికేయులు కలవగా దరఖాస్తుల ప్రక్రియపై అయన మాట్లాడారు. అల్లూరి జిల్లాలో పాడేరు సర్కిల్ లో - 116 దరఖాస్తులు, అరకువేలి అరకు సర్కిల్ లో 76 దరఖాస్తులు, చింతపల్లి సర్కిల్ లో 67 దరఖాస్తులు,రంపచోడవరం - 111 దరఖాస్తులు, చింతూరు సర్కిల్ 221 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఐతే పాడేరులో నాలుగు షాపులకు ఒక్కొక్క శాపుకు 12 నుంచి 15 వరకూ దరఖాస్తులు వచ్చాయన్నారు. అరకు టౌన్ లో షాపులకు 59 దరఖాస్తులు వచ్చాయన్నారు. డంబ్రిగూడ 11 దరఖాస్తులు,అనంతగిరి 20,చింతపల్లి లో ఒక్కొక్క షాపుకు 12 దాఖాస్తులు,జీకే వీధి ఒకటి,కొయ్యూరు 30 దరఖాస్తులు రాగా పెదబయలు మండలంలో రెండు షాపులకు గాను ఇప్పటివరకు రెండు దరఖాస్తులు,జి.మాడుగుల రెండు షాపులకు గాను ఇప్పటివరకు మూడు దరఖాస్తులు మాత్రమే వచ్చాయని ఐతే పర్యాటకంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారం పై స్థానికంగా ఉన్న వారిలో అవగాహన కల్పించి ఎక్కువ దరఖాస్తులు వచ్చేవిధంగా వారిలో చైతన్యం తీసుకు రానున్నమని అయన తెలిపారు. ఈనెల 11 వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నమన్నారు. 14 వ తేదీన జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తు దారుల లైసెన్స్ కేటాయింపుపై నిర్వహించే డ్రా ప్రక్రియను పాడేరు విఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా కలక్టర్ అధ్యక్షతన డ్రా నిర్వహించి డ్రా లో వచ్చిన దరఖాస్తు దారులకు లైసెన్స్ ను కేటాయించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం షాపులను ఆయా లైసెన్స్ దారులు నిర్వహించి కోవాలని అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ స్పష్టం చేసారు. ఏజెన్సీలో బార్లకు అనుమతి లేదన్నారు. అరకు లో ఎటువంటి నిబంధనలు ఉంటే పాడేరులో అలాగే అమలు చేయవచ్చానీ అయన తెలిపారు. ఈ సమావేశం లో సి ఐ రాజారావు పాల్గొన్నారు.

## బాల కార్మిక చట్టం ప్రకారం చర్యలు

పాడేరు, అక్టోబర్, 09, ప్రభాతవార్త



పాడేరు చిన్న పిల్లలను పనిలోకి పెట్టుకుంటే బాల కార్మిక చట్టం ప్రకారం చర్యలు తీసుకున్న పడుతుందని. ఆపరేషన్ స్వేచ్చలో భాగంగా బాల కార్మికులను పనిలోకి పెట్టుకోకూడదని. సహాయ కార్మిక శాఖ కమిషనర్ సుజాత, కార్మిక సహాయక అధికారి సూర్యనారాయణ చోడవరం మరియు పోలీస్ శాఖ సర్వ శిక్ష అభయాన్ సమక్ష హోటల్, బట్టల షాపులు,వాణిజ్య సమాదాయలను తనిఖీ నిర్వహించారు. కార్మిక సహాయక కమిషనర్ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు హోటల్లో, ఇతర దుకాణాల్లో, వాణిజ్య సముదాయ లో 18 సంవత్సరాలు తక్కువగా ఉన్న చిన్నపిల్లలను పనిలోకి పెట్టుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్న పడుతుందని అన్నారు అలా కాదని ఎవరైనా పనిలో పెట్టుకుంటే దుకాణ యజమానిపై 20వేల రూపాయలు జరిమానా మరియు కేసు పెట్టడం జరుగుతుందని దుకాణ యాజమాన్యం వారికి అవగాహన కల్పించారు. కార్మిక శాఖ అధికారులు కలిసి పట్టణంలో దుకాణాలపై తనిఖీలు చేపట్టరు. ఎక్కడ బాల కార్మికులు కనిపించలేదని తెలిపారు.

## గొలుగొండ ఎక్సైజ్ శాఖ అదనపు సిఐగా..
## బి.మధు కుమార్ నియామకం

గొలుగొండ అక్టోబర్, 09 ప్రభాతవార్త



ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ గొలుగొండ శాఖ బి మధు కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మాడుగుల ఎక్సైజ్ శాఖ మొబైల్ టీం సీఐ గా పనిచేసి బదిలీపై గొలుగొండ స్టేషన్ కు అదనపు సీఐగా నియమితులైనట్టు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ మద్యం దుకాణాల కేటాయింపు కు స్వీకరిస్తున్న దరఖాస్తులు గడువు బుధవారంతో ముగిసినప్పటికీ... ఈ నెల 11 వరకు గడువు పొడిగించారని ఆయన అన్నారు. మరిన్ని దరఖాస్తులు చేసుకునేలా దరఖాస్తుదారులకు అవకాశం ఇచ్చేందుకు ప్రభుత్వం గడువు పొడిగించిందన్నారు. అలాగే 11వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు స్వీకరణ కొనసాగుతుందని తెలిపారు. 14వ తేదీ సోమవారం అనకాపల్లిలో కేటాయించిన కళ్యాణ మండపంలో షాపులు కేటాయింపు జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని గమనించాలని, కొత్త దరఖాస్తులు అందించేవారు నేరుగా కార్యాలయానికి అందజేయాలన్నారు.

## గంజాయి వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం : ఎస్ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి అక్టోబర్, 09, ప్రభాతవార్త




గంజాయి వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని జడ్డంగి ఎస్.ఐ. చిన్నబాబు వెల్లడించారు. బుధవారం అమినాబాద్ పంచాయితీ ఏ.వణకరాయి గ్రామంలో పోలీసు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ చిన్నబాబు మాట్లాడుతూ గంజాయి సాగు, అమ్మడం, రవాణా చేయడం నేరమని అన్నారు. గంజాయితో పట్టుబడి జైలుకు వెళ్లడం వల్ల వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని వివరించారు. గంజాయి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 938123100 కు తెలుపవచ్చునని అన్నారు. గంజాయి సమాచారాన్ని తెలిపే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ప్రోత్సాహాన్ని కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ ఐ. చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు..

## పెసా చట్టం గిరిజన ప్రగతికి సోపానం



నర్సీపట్నం అక్టోబర్, 09 ప్రభాతవార్త

షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పైసా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని పలువురు వక్తలు అన్నారు. సమత, గిరిమిత్ర సంస్థల అధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీఓస్ భవనంలో పైసా చట్టం - 1996 పై సమీక్షా అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏపి అదివాసీ హక్కుల సంఘం అధ్యక్షులు ఎన్. కళ్యాణ్ మాట్లాడుతూ గిరిజనలకు రాజ్యాంగం కల్పించిన రక్షణ చట్టాలు గ్రామసభల అమలపై పెసా చట్టాలను నేటి గిరిజన యువత అవగాహన చేసుకొని, స్థానిక వనరులు దొపిడికి గురి కాకుండా పరిరక్షించుకోవాలన్నారు. పెసా కమిటీ సభ్యులు బత్తులకృష్ణ మాట్లాడుతూ గిరిజన వనరులు పరిరక్షణ, గిరిజన పల్లెల ప్రగతి చెందాలంటే పెసా చట్టం ద్వారా గ్రామ సభలు సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. అనకాపల్లి జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు ఎస్. జనార్దన్ ప్రతి యువత గ్రామసభల నిర్వహణ, బాధ్యతలు తెలుసుకుని గిరిజన గ్రామభివృద్ధికి తోడ్పాడాలని పిలుపునిచ్చారు. సమత సభ్యులు (పెద్ద మల్లాపురం) లోతా సుబ్బారావు మాట్లాడుతూ సమత చేస్తున్న రాజ్యాంగ పోరాటాల ఫలితమే నేడు గిరిజన వనరుల పరిరక్షణ అన్నారు. గిరిమిత్ర కార్యదర్శి బి. గంగరాజు అధ్యక్షతన జరిగిన అవగాహన సమావేశంలో అనకాపల్లి జిల్లా బిఎస్పి పార్టీ అధ్యక్షులు బి. నాగరాజు, వికాస వాణి కార్యదర్శి జగ్గారావు, ప్రగతి శిలా కార్యదర్శి శ్రీను, బి. బాలరాజు, వినియోగదారుల చింతపల్లి మండల అధ్యక్షులు పి. చిట్టిబాబు, సమత డైరెక్టర్ సుశాంత్ ప్రాణ్యాగ్రహీ, కో ఆర్డినేటర్లు కె. సతీష్ కుమార్, జి. సైమన్ పెసా చట్టం, గ్రామ సభ ప్రాధాన్యత పై తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో సమత పరిశోధన విద్యార్థులు, గిరిజన యువకులు పాల్గన్నారు. అనంతరం వల్లె ప్రగతికి పట్టాభిషేకం పైసా చట్టం –1996 అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## జ్ఞాన సంపద ప్రసాదించే చదువుల తల్లి 'శ్రీ సరస్వతీ దేవి'గా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

### ఆలయ ఆవరణలో నేడు మధ్యాహ్నం నుంచి మహా అన్నదానం

మాధవధార, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మాధవధార, సీతాన్నగార్డెన్స్‌లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం జ్ఞాన సంపద ప్రసాదించే చదువుల తల్లి 'శ్రీ సరస్వతీ దేవి'గా భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం అయినా మూల నక్షత్రం రోజు అవ్వడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రానికి ఎంతో విశిష్టత ఉంది. ఈరోజు అమ్మవారు శ్రీ సరస్వతీ దేవిగా దర్శనం ఇస్తున్నారని ఈరోజు ఎవరైతే అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారో వారికి అపారమైన జ్ఞాన సంపద కలుగుతుందని భక్తుల విశ్వసిస్తారు. మరోవైపు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్త సనపల కీర్తి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున్న సామూహిక కుంకుమ పూజలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. సనపల కీర్తి మాట్లాడుతూ శరన్నవరాత్రుల్లో ఏడవ రోజు సరస్వతి దేవిగా దర్శనమిస్తున్నారని శరన్నవ రాత్రుల్లో మూలా నక్షత్రానికి ప్రత్యేకత ఉందని చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో దుర్గాదేవి దర్శన మిచ్చే పవిత్రమైన రోజు. ఈరోజు ఎవరైతే అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారో వారికి అపారమైన జ్ఞాన సంపద కలుగు తుందని భక్తులు నమ్ముతారని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద ఎత్తున్న ఏర్పాట్లు చేసినట్లు, ఆలయ ఆవరణలో శ్రీ ధర్మ కర్త సనపల కీర్తి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మధ్యాహ్నం 12గంటల నుంచి ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున్న అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు విచ్చేసి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ ధర్మకర్త సనపల కీర్తి కోరుతున్నట్లు తెలిపారు.

## జీవీఎంసీ క్రికెట్ జట్టు అద్భుత ఘన విజయం

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో గల కోర్టు మైదానంలో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో జీవీఎంసీ జట్టు అద్భుత విజయం సాధించిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి తెలిపారు. కోర్టు మైదానంలో బుధవారం జరిగిన వీడిసిప ఇన్విటేషన్ ఫుల్ "సి" గ్రూప్ మ్యాచ్లో జీవీఎంసీ క్రికెట్ జట్టు పది వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించిందని ఆయన తెలిపారు. ముందుగా బ్యాటింగ్ చేసిన వివిటిపిఎస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయి 97 పరుగులు సాధించిందని, జీవీఎంసీ జట్టు క్రికెటర్ ప్రకాష్ రెండు వికెట్లు తీశారని, అనంతరం బ్యాటింగ్ చేసిన జీవీఎంసీ జట్టు 13.4 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 100 పరుగులు సాధించి అద్భుత విజయాన్ని పొందిందన్నారు. జీవీఎంసీ తరఫున బ్యాటింగ్ చేసిన ప్రశాంత్ 52 సునంద 40 పరుగులు చేసి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. జీవీఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి జివిఎంసి క్రికెట్ జట్టు టీమ్ సభ్యులను, టీమ్ మేనేజర్ సన్యాసిరావులను అభినందిస్తూ అలాగే జీవీఎంసీ కి మరిన్ని విజయాలు అందించే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు.

### ఎన్.ఏ.డి ఫ్లైఓవర్ వద్ద నిర్మిస్తున్న ఆర్ఓబి నిర్మాణ ప్రగతిని పరిశీలించిన

## విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా విఎంఆర్డిఏ ఎన్ఏడి ఫ్లైఓవర్ వద్ద నిర్మిస్తున్న ఆర్ఓబి (రైల్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణ ప్రగతిని ఇంజనీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో కలిసి విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆర్ఓబికి ఇరువైపుల అబట్మెంట్ పనులు, పియర్ పనులను రైల్వే శాఖ వర్గాలతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఆర్ఓబి గర్డర్స్ భారతీయ రైల్వేస్ అండ్ రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ (ఆర్డిఎస్ఓ) సర్టిఫై చేసిన సంస్థకు త్వరగా ఆర్డర్స్ ప్లేస్ చేసే విధంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. కాకాని నగర వద్ద సబ్ వే అలైన్మెంట్ సాధ్యమైనంత త్వరగా ఖరారు చేయాలన్నారు. భారీ వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అప్పర్ రోటరీ మీదుగానే వెళ్ళాలని, లోయర్ రోటరీ మీదుగా వెళ్లే అవకాశం లేకుండా హైట్ బ్యారియర్స్ ఏర్పాటు చెయ్యాలని చెప్పారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ విశ్వనాథ్, గుత్తేదారు ప్రతినిధి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి హెూమం నిర్వహించిన మహాంకాళి ప్రసన్న దేవి యూత్

మాధవధార, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మహాంకాళి ప్రసన్న దేవి యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సరస్వతి హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం ఆవరణలో హెూమం నిర్వహించి విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిల్, పెన్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ పాల్గొని ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు. శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రానికి ప్రత్యేకత ఉందని చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో దుర్గాదేవి దర్శనమిచ్చే పవిత్రమైన రోజు. ఈరోజు ఎవరైతే అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారో వారికి అపారమైన జ్ఞాన సంపద కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొండల మదన్మోహన్ రాజు, బాగాతి సుధాకర్, ఉప్పాడ మదన్మోహన్, సనపల మురళి పాల్గొన్నారు.

## ఎయిర్ కమెూడోర్ వి.ఎం.రెడ్డి సందర్శన

మాధవధార, అక్టోబర్ 9, ప్రభాతవార్త



స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో జరుగుతున్న కంబైండ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్‌లో ఎయిర్ కమోడోర్ వి.ఎం. రెడ్డి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్.సి.సి డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సందర్శించారు. ఈ పది రోజుల క్యాంపులో జరుగుతున్న డ్రిల్, ఆయుధ శిక్షణ, మ్యాప్ పఠనం, ప్రథమ చికిత్స, ట్రెక్కింగ్, సమాజ సేవ వంటి కార్యక్రమాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్.సి.సి క్యాడెట్స్‌లో ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దాని కోసం ప్రతి సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచనలు చేశారు. లక్ష్యసాధన కోసం కృషి చేయడం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. అలాగే, భారతదేశ సైన్యంలో చేరాలనుకునే యువతకు అవసరమైన అర్హతలు, శిక్షణ, సైన్యంలో చేరడానికి అనుసరించాల్సిన విధానాలపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. సైన్యంలో చేరడానికి కావలసిన మానసిక, శారీరక శక్తి గురించి, అలాగే దేశ సేవకు అంకితభావం ఉన్నవారు ఎలా సైన్యంలో చేరవచ్చో క్షుణ్ణంగా వివరించారు. వివిధ పోటీల్లో సేవయ సాధించిన ఎన్సీసీ క్యాడెట్స్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, సీతం కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ డివి రామ్మూర్తి, క్యాంప్ కమాండెంట్ తపన్ మండల్, డిప్యూటీ కమాండెంట్ పల్లవి వర్మ, సుబేదార్ మేజర్ అనిల్, అసోసియేట్ ఎన్సీసీ అధికారులైన మేజర్ శ్రీనివాసరావు, కెప్టెన్ సత్యవేణి, లెఫ్టినెంట్ కృష్ణ కిషోర్, లెఫ్టినెంట్ దినేష్, లెఫ్టినెంట్ లక్ష్మి, లెఫ్టినెంట్ ప్రశాంత్, సతీష్, సిఎస్ఓ కె.సత్యనారాయణ, పిడి మహేశ్వరరావు, ఎన్సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు.

## వచ్చే మార్చి నాటికి పదివేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి

### అధికారులు కాంట్రాక్టర్లకు కలెక్టర్ ఆదేశం -ఆనందపురం మండలం గిడిజాల కనమాం గ్రామాలలో కలెక్టర్ హరీంధ్ర ప్రసాద్ పర్యటన

ఆనందపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వచ్చే ఏడాది మార్చి నాటికి పదివేల ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి కావాలని కలెక్టర్ హరీంధ్ర ప్రసాద్ అధికారులు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆయన బుధవారం మండలంలోని గిడిజాల, కనమాం గ్రామాలలో అర్బన్ హౌసింగ్ పథకం కింద నిర్మిస్తున్న కాలనీ ఇళ్ల సముదాయాలను సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ ఇల్లు ఏ దశలో ఉన్నాయో తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి పర్యటన చేశారు. పట్టణ ప్రాంతంలో ఉన్నవారికి అర్బన్ హౌసింగ్ స్కీం కింద ఒక సెంటు స్థలంలో గిరిడి జాలలో 2100 కాలనీ ఇళ్లు కనమాంలో 2000 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వాటి నిర్మాణ పనులను కాంట్రా క్టర్లకు అప్పగించారు. నిర్మాణ పనులను వారు మధ్యలోనే వదిలిపెట్టి వెళ్లిపోయారు. దీంతో ఎక్కడ పను లు అక్కడే నిలిచిపోయాయి. దీంతో కాలనీ పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో కలెక్టర్ హరీంధ్ర ప్రసాద్ కాంట్రాక్టర్లను రప్పించి మాట్లాడారు. అధికారులు కాంట్రాక్టర్లు సమన్వయంతో వ్యవహరించి ప్రభుత్వ నిర్దేశించిన కాలంలో వివిధ దశల పథకాల కింద మంజూరైన కాలనీలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యతలను పరిశీలించారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పిడి ఎ.శ్రీనివాసరావు, విశాఖ, భీమిలి డివిజన్ ఈఈలు కె.సుబ్బారావు, నాగరాజు జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ రమణమూర్తి, ఆనందపురం తహసీల్దార్ శ్యాంప్రసాద్ ఉన్నారు.

## ఉత్సాహంగా మండల స్థాయి కోలాటం పోటీలు

ఆనందపురం అక్టోబర్9, ప్రభాతవార్త



ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో గంటా నారాయణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సందర్భంగా మండల స్థాయి కోలాటం పోటీలను నిర్వహించారు. ఆనందపురం మండలంలోని సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో మండల స్థాయి పోటీలకు ఎంపీడీఓ జానకి, తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ఆనందపురం మండలం నుంచి ఒక సీనియర్, ఒక జూనియర్ బృందాన్ని ఎంపిక చేశారు. పోటీలలో జూనియర్ విభాగం నుంచి చందక గ్రామం శ్రీ జానకి రామ మహిళా కోలాట బృందం మొదటి స్థానంలోను, అలాగే సీనియర్ విభాగం నుంచి ముచ్చెర్ల గ్రామం శ్రీ రామ కోలాటం బృందం మొదటి స్థానంలోను నిలిచాయి. ఈ రెండు బృందాలు ఈనెల 12న భీమిలిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించే ఫైనల్స్‌లో మిగతా మండలాల నుంచి వచ్చే బృందాలతో పోటీకి దిగుతాయి. అక్కడ జరిగే సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో మొదటి బహుమతిగా రూ.50,116, రెండవ బహుమతిగా రూ.25,116, మూడవ బహుమతిగా రూ.15,116 ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేస్తారు.

## కఠోర శ్రమతోనే ఉత్తమ ఫలితాలు : జిల్లా ఆడిట్ రిజిస్టర్ మన్మధరావు

ఆనందపురం అక్టోబర్9, ప్రభాతవార్త



కఠోర శ్రమ చేసిన వారికి విజయం సొంతమవుతుందని జిల్లా ఆడిట్ రిజిస్టర్ కే.మన్మధరావు చెప్పారు. ఆనందపురం గాయత్రీ డిగ్రీ కాలేజ్‌లో బుధవారం జరిగిన డిగ్రీ కాలేజ్ ఫెస్ట్-2 కే-24ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో డిగ్రీ చదువు నిర్ణయాత్మకమైనదన్నారు. ఈ దశలోనే కన్న కలలు నిజం చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. సమయ పాలన, పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలరని చెప్పారు. కళాశాల డైరెక్టర్ బెల్లాన రామకృష్ణ మాట్లాడుతూ విద్యా నైపుణ్యాలతోనే మానవ అభివృద్ధి జరుగుతుందని, ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రశంసా పత్రాలను అందించారు. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధునిక నృత్యాలు, జానపద నృత్యాలు లఘు నాటికలు విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వై.వెంకటరావు, ప్రిన్సిపాల్ దుక్క అప్పలరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆర్డీవో దృష్టికి ఎస్సీ, ఎస్టీ కేసులు

ఆనందపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



భీమిలి ఆర్డీవో కె.సంగీత్ మాధుర్‌ని డివిజనల్ ఎస్సీ, ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యులు బోనేల యేసేపు, జలగడుగుల శ్రీనివాసు, దుమ్మెద అప్పల సూరి, ప్రొఫెసర్ సుబ్బారాయుడు కలిశారు. భీమిలి డివిజన్‌లో జరుగుతున్న ఎస్సీ, ఎస్టీ కేసుల గురించి ఈ సందర్భంగా ఆర్డీవోతో చర్చించారు. దళితులకు రక్షణ కల్పించి అన్యా క్రాంత మవుతున్న వారి ఆస్తులను కాపాడాలని ఆర్డీఓను కోరగా సానుకూలంగా స్పందించారని సభ్యులు తెలిపారు.

### మల్టీ లెవెల్ కార్ పార్కింగ్.. కమర్షియల్ కాంప్లెక్స్‌ను సందర్శించిన

## విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా బుధవారం సిరిపురం జంక్షన్లో నిర్మిస్తున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్‌ను విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమీషనర్ కేఎస్ విశ్వనాథన్ సందర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులకు నిర్దిష్ట కాలపరిమితి విధించి, ఎట్టిపరిస్థితుల్లో వాటికి లోబడి, ప్రతీ వస్తు సామాగ్రిని సిద్ధం చేసుకొని త్వరితగతిన పనులను పూర్తి చేయాలని గుత్తేదారు ప్రతినిధులను ఆదేశించారు. అదేవిధంగా నవంబర్ నెలాఖరు నాటికి వాణిజ్య సముదాయం అన్నివిధాలుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి సమావేశ మందిరంలో జరిగిన ప్రణాళికా విభాగపు సమీక్షా సమావేశంలో పాల్గొని పెండింగ్ కోర్టు కేసులకు సంబంధించి సత్వరమే కౌంటర్స్ ఫైల్ చేయాలని, వేగవంతంగా దస్త్రాలను క్లియర్ చేయాలని, ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్ పర్యవేక్షక ఇంజినీర్ బలరామరాజు, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సూచనలు పాటిస్తే అధికోత్పత్తి

ఆనందపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలు పాటిస్తే అధికోత్పత్తి సాధించవచ్చని పలువురు శాస్త్ర వేత్తలు చెప్పారు. ఆనందపురం మండలంలోనీ గొట్టిపల్లి, కుసులువాడ గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కీటక శాస్త్రవేత విశాలాక్షి మట్లాడుతూ సమగ్ర సస్యరక్షణలో భాగంగా వరిలో ఆశించే చీడ పీడలు వాటి నివారణ చర్యలు గురించి వివరించారు. జిల్లా పరిశోధన కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు సుబ్రమణ్యం సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా వరిలో ఏ దశలో ఎంత మోతాదులో ఎరువులు వేసుకోవాలో తెలిపారు. వ్యవసాయ అధికారి సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అవశ్యకత పంటలను పండించే విధానం తెలిపారు. కసులువాడ సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆధునిక పద్ధతులను అవలంభిస్తే మంచి దిగుబడులను పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొట్టిపల్లి అగ్రికల్చర్ అసిస్టెంట్ జి.రాజేశ్వరి పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలనీ విశాఖవట్నం రేంజ్ ఎస్పీలకు డీఐజీ గోపీనాథ్ జట్టి ఆదేశించారు. బుధవారం ఆయన. విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల ఎస్పీలతో జూమ్ మీటింగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి నియంత్రణలో భాగంగా డైనమిక్ వెహికల్ చెకింగ్సు ఆకస్మికంగా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. పేకాట స్థావరాలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి, దాడులు నిర్వహించాలన్నారు. బాణసంచా దుకాణదారులు, గోడౌన్లు వద్ద భద్రత ప్రమాణాలను పర్యవేక్షించాలన్నారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలో ఎక్కడ గంజాయి సాగు జరగకుండా చూడాలని, గంజాయి పండించే రైతులు తమ జీవనోపాధికి ప్రత్యామ్నాయ వంటలను సాగు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి సాగు, విక్రయాలు, రవాణ, వినియోగం చేయడం వలన విధించే శిక్షలు, ఎదుర్కొనే న్యాయపరమైన చిక్కులను రైతులకు వివరించాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు 'సంకల్పం' కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతీ జిల్లాలో గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు మరింత పటిష్టంగా డైనమిక్ వాహన తనిఖీలను ఆకస్మికంగా చేపట్టాలన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహన తనిఖీలను కుణ్ణంగా చేపట్టాలని, ఆధునిక సాంకేతికతను, స్నిఫర్ డాగ్స్ ఇప్పటికే గుర్తించిన హాట్ స్పాట్ల వద్ద తనిఖీలు చేపట్టాలన్నారు. గంజాయి అక్రమ రవాణకు తరుచూ పాల్పడే వారిపై పీడీ యాక్టును ప్రయోగించాలన్నారు. గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న నిందితులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వారిని అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీలకు రేంజ్ డిఐజి ఆదేశించారు. దీపావళి పండగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా విక్రయించే షాపులు, గోడౌన్లను తనిఖీ చేసి, వారి లైసెన్సులు తనిఖీ చేయాలని, భద్రత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనధికారంగా బాణసంచా విక్రయాలు జరగకుండా చూడాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. బాణసంచా షావులు, గోడౌన్లు వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను డిఐజి ఆదేశించారు. పేకాట స్థావరాలను గుర్తించేందుకు నిఘా పెట్టాలని, జిల్లాల్లో ఎక్కడా జూదం, క్రికెట్ బెట్టింగు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నేరాలను నియంత్రించుటలో భాగంగా ప్రతీ జిల్లాలోను క్రైం ప్రోన్ ఏరియాలను గుర్తించి, సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఏ తరహా నేరం జరిగినా సిసి కెమెరాల్లో నేరానికి సంబంధించిన వీడియోలు నిక్షిప్తమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి, పంపాలన్నారు. సైబరు నేరాలను నియంత్రించుటలో భాగంగా ప్రజలకు సైబరు మోసాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు సైబరు మోసాలకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సైబరు మోసానికి గురైతే 1930కు ఫిర్యాదు చేసే విధంగా చూడాలని, గతంలో నమోదైన సైబరు కేసుల్లో బ్యాంకు అకౌంట్లలో ఫ్రీజ్ అయిన నగదు బాధితులకు తిరిగి చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దర్యాప్తులో ఉన్న హత్య కేసులు, లాంగ్ పెండింగు కేసులను, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు సంబంధించి నమోదైన రేప్, వరకట్న మరణాలు, పోక్సో కేసులను రేంజ్ డిఐజి సమీక్షించి, దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలని, నిందితులు న్యాయస్థానాల్లో శిక్షింపబడే విధంగా సాక్ష్యాలను, సాంకేతిక ఆధారాలను సేకరించే విధంగా దర్యాప్తు అధికారులు చర్యలు చేపట్టే విధంగా చూడాలని జిల్లా ఎస్పీలను ఆదేశించారు. అదే విధంగా బాలికలు, బాలుర అదృశ్యం కేసుల్లో అలసత్వం వహించకుండా, కేసు నమోదైన వెంటనే వారిని అచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని జిల్లాల ఎస్పీలను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్సులో అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఎ.ఎస్.ఆర్. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కే.వి.మహేశ్వర రెడ్డి, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి పాల్గొన్నారు.

## విశాఖలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### బతుకమ్మలను ఏర్పాటు చేసి ఘనంగా ఆడి పాడిన మహిళలు -శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



తెలుగుదనం ఉట్టిపడేలా తెలంగాణాలో బోనాలు, బతుకమ్మ పండుగలు ప్రతి ఏటా జరుపుకుంటున్నారు. అదే మాదిరిగా ఆంధ్రలోని విశాఖ నగరంలో ఏ మాత్రం తీసిపోలేదు. తెలంగాణ కన్నా రెండింతలు ఉత్సాహంతో అటు బోనాలను, ఇటు బతుకమ్మ సంబరాలు జరుపుతున్నారు. దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలను పురస్కరించు కొని మధురవాడ ,టైలర్స్ కోలనీలో శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో తెలుగింటి సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మకు వన్నెతెచ్చేలా విభిన్న పుష్పాలతో అలంకరణ చేసి, నృత్యాలతో అలరించారు. మహిళలు బతుకమ్మలను ఏర్పాటు చేసి ఘనంగా ఆడి పాడారు. చూసేందుకు రెండు కళ్ళు చాలనంతగా కనువిందు చేశారు. శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఈ ఏడాది నుండి బతుకమ్మను సంబరాలుగా జరుపుకోవడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని ఆట, పాటలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇకపై ప్రతీ సంవత్సరం ఇలాగే బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, బంగారు ఝాన్సీ, తెంటు మాధవి, వట్టికుల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా ఉత్సవాలు

ఆనందపురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సత్య కళ్యాణ్ గృహ సముదాయంలో ఎస్కె భక్తి గ్రూప్ ఆధ్వర్యంలో వైభవంగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. 7వ రోజు సరస్వతీ దేవి రూపంలో అమ్మవారు పూజలు అందు కున్నారు. సందర్భంగా భక్తులు సరస్వతీ హెూమం, కుంకుమ పూజలు, సరస్వతి పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మంది భక్తులకు డా.రాజేష్ దంపతుల సౌజన్యంతో భక్తి గ్రూప్ మహిళలు అన్న ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న పి.ఎన్.బి అధినేత పోతిన నగేష్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి మహెూత్సవములను పురస్కరించుకొని శ్రీ సరస్వతి దేవి అవతారంలో కొలువుతీరిన అమ్మవారిని బుధవారం రాత్రి పి.ఎన్.బి అధినేత పోతిన నగేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ అమ్మవారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచ నాలు అందజేసి దంపతులను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, బంగారు లక్ష్మీ ధర్మకర్త మండల సభ్యులు, బంగారు ప్రకాశ్, బంగారు అశోక్ కుమార్, బంగారు ఝాన్సీ, తెంటు మాధవి, వట్టికుల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంరాజు ఆద్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు

గాజువాక,అక్టోబర్ 8,ప్రభాతవార్త



గాజువాక జీవీఎంసీ 70వ వార్డు కుంచమాంబ కోలనీ డ్రైవర్స్ కాలనీలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు దీనం కొండ కృష్ణంరాజు ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం జరిగింది. నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. గాజువాకలో ఇప్పటికే పదిహేను వేల సభ్యత్వం పూర్తి అయ్యిందని అన్నారు. అక్టోబర్ పదహేనువ తేదీ నాటికి ఇరవై ఐదు వేల సభ్యత్వాలు పూర్తి చేయాలని అన్నారు. ఆ దిశగా అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డ్ బీజేపీ అధ్యక్షురాలు దీనం కొండ పావని,రాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ శ్రీ భరత్‌తో ఉక్కు పోరాట కమిటీ సభ్యులు భేటీ

### ఆర్థిక పరిపుష్టి,రివైవల్ ప్యాకేజీ కోసం కేంద్రంపై ఒత్తిడి : విశాఖ ఎంపి శ్రీభరత్

గాజువాక,అక్టోబర్ 9,ప్రభాతవార్త



ఆర్థిక పరి పుష్టికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చిందని, రివైవల్ ప్యాకేజ్ కోసం ప్రయత్నం చేస్తున్నామని విశాఖ ఎంపీ శ్రీ భరత్ అన్నారు. నవంబర్ మొదటి వారంలో కేంద్ర ఆర్థిక మంత్రి, నిర్మల సీతారామన్, ఉక్కు శాఖ మంత్రి హెచ్డి కుమారస్వామి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో మారు కలిసి నిర్దిష్టమైన ప్రణాళిక రూపకల్పన చేస్తారని ఎంపీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీ వేయనున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి పై ఆందోళన పడవలసిన అవసరం లేదన్నారు. కార్మిక సంఘాలు పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆంక్షలు నేటికీ కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్పత్తికి కావలసిన రా మెటీరియల్ ఇవ్వట్లేదని సాధారణ ఉత్పత్తి దిశగా ప్లాంటు నడిపించాలన్నారు. యాజమాన్య నిర్ణయాలతో వందలాది మంది కార్మికులు ఉద్యోగులు పదవి విరమణ చేసి వెళ్ళిపోతున్నారన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా త్వరితగతులు ప్లాంటును కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో ఉక్కు పోరాట కమిటీ ప్రతినిధులు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జే.అయోధ్యరామ్, వరసల శ్రీనివాస రావు, ఎస్ ఎన్ రావు, యు రామస్వామి, విల్లా రామ్ మోహన్ కుమార్, బొడ్డు పైడిరాజు, గణపతి రెడ్డి, జ రామకృష్ణ, దొమ్మటి అప్పారావు, మశేన్ రావు,శివ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కక్షసాధింపు చర్యల వల్లే వైసిపి 11కు పరిమితం అయ్యింది

### జమాల్‌ఖాన్ సేవలను కొనియాడిన మంత్రి సుభాష్ -మంత్రి సుభాష్‌కు చింతూరులో ఘనస్వాగతం







చింతూరు అక్టోబర్ 09ప్రభాతవార్త

వైసిపి కక్షసాధింపు చర్యల వల్లె 11 సీట్లకు పరిమితం అయ్యిందని మంత్రి సుభాష్ అన్నారు. బుధవారం చింతూరు పర్యటనకు వచ్చిన ఆయనకు చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్, కుటమి నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.కొమ్ముకోయ డ్యాన్స్‌తో గిరిజన సాంప్రదాయ పద్దతిలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమములో మంత్రి మాట్లాడుతూ గోదావరి,శబరి నదులకు వరదలు సంభవిస్తె ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతుంటె వారిని ఆదుకోవటంలో జమాల్‌ఖాన్ చేసిన కృషికి అభినందనలు తెలిపారు.యూట్యూబ్‌లో జమాల్‌ఖాన్ గురించి తెలుసుకున్నతాను ఆయను కలవాలని అనుకున్నానని,ఆయతో ఫోటో దిగాలి అని అనుకున్నట్టు మంత్రి వేదిక మీద తెలిపారు.ఒక రోజు ఆయనే తనను కలవటానికి రామ చంద్రాపురం వచ్చినందుకు తాను ఆశ్చరపోయానని,తమ రామచంద్రాపురంలో కూడా ఆయన సేవలు కొనసాగించాలని కోరినట్టు మంత్రి తెలిపారు.వైసిపి ప్రభుత్వంలో సమాజసేవ చేసే వారిని సైతం ఇబ్బంది పెట్టారని,జమాల్‌ఖాన్ సేవలను సైతం నిలిపివేయాలని ప్రయత్నం చేశారని,రంపచోడవరం యంయల్ఏ శిరీషాదేవిని గెలిపించటంలో జమాల్‌ఖాన్ కీలకపాత్రపోషించినట్టు మంత్రి పెర్కొన్నారు.ఈ ఏడాది గోదావరి, శబరి వరదల్లో ఆయన చేసిన సేవలు మరువలేనివి అని,విజయవాడ వరదల్లో కూడా రూ॥10లక్షల వెచ్చించి నిత్యవసర సరుకులు పంపిణిచేశారని ఆయన తెలిపారు.తనచేతుల మీదుగా వేదిక వద్ద 30 గృహాల నిర్మాణానికి రేకులు, పైపులు అందజేస్తున్నారని,ఎటపాక పంచాయితీలో చెత్త ఎత్తటానికి ట్రాలీని వితరణ చేశారని ఆయన అన్నారు.ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని,ఆయన ఎందరో హృదాయాల్లో చిరస్దాయిగా ఆయన సేవలు నిలిచిపోతాయని ,ఆయన సేవలకు శిరసు వంచి నమస్కరిస్తున్నాని సుభాష్ అన్నారు.ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆయనను మనం కాపాడుకోవాలని ఆయన అన్నారు.జమాల్‌ఖాన్ సేవలే శిరీషాదేవి గెలుపుకు కారణం అయ్యాయని ఆయన అన్నారు.జమాల్‌ఖాన్ సేవలు 11 మండలాలకు విస్తరించాలని,జమాల్‌ఖాన్ సేవల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి ,లోకేష్‌బాబు దృష్టికి ,పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్తానని,పార్టీకి జమాల్‌ఖాన్ సేవలను ఉపయోగించుకుంటామని అన్నారు.విజయవాడ వరదల్లో రాత్రి. పగలు తేడాలేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 8రోజుల్లో పరిస్దితిని చక్కదిద్దిన ఘనత చంద్రబాబుదే అని,రాష్ట్రంలోని అగ్నిమాపక కేంద్రాలతో విజయవాడలో ఇండ్లు,రహదారులు శుభ్రం చేయించారని, ముఖ్యమంత్రి సహాయ నిధికి సుమారు 400కోట్లు ప్రజలు విరాళంగా ఇచ్చారు అంటె ప్రజల్లో చంద్రబబాబుపై ఎంత నమ్మకం ఉందో అర్ధం చేసుకోవచ్చని అన్నారు.జమాల్‌ఖాన్ సేవలు మరింత విస్తరించాలని, పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమములో అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్, షేక్ సుభాని,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు భారీ ఎత్తున పాల్గోన్నారు.

## డీఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన ఓలార్‌వరల్డ్ ఎనర్జీ సొల్యూషన్స్

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

సోలార్‌వరల్డ్ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ 2024 డ్రాఫ్మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాతో రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ కంపెనీ ఈక్విటీ షేర్ల ఆఫర్ ద్వారా ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌ల ద్వారా రూ6వేల మిలియన్ వరకువ నిధులను సేకరించాలని యోచిస్తోంది. ఈ ఆఫర్‌లో రూ.5500 మిలియన్లు తాజా ఇష్యూ ఈక్విటీ షేర్‌ల తాజా ఇష్యూ రూ500మిలియన్లు వరక విక్రయించే వాటాదారుల ద్వారా అమ్మకానికి ఆఫర్ ఉంటుంది. రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందించబడే ఈక్విటీ షేర్లను బీఎస్ఈ లిమిటెడ్ నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో జాబితా చేయాలని ప్రతిపాదించబడింది.

## శ్రీమహాలక్ష్మి అవతారంలో శ్రీమహాలక్ష్మి దుర్గ అమ్మవారు

విశాఖపట్నం, అక్టోబర్ 3 ప్రభాతవార్త



శ్రీ మహాలక్ష్మి అవతారంలో శ్రీ మహాలక్ష్మి దుర్గ అమ్మ వారు, శ్రీ వరహా నరసింహా స్వామి అవతారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులకు దర్శినం ఇచ్చారు. సీతమ్మధారలో వేంచేసి యున్న శ్రీమహాగణపతి ప్రసన్నవేంకటేశ్వర శ్రీ అయ్యప్ప, శ్రీ షిర్డి సాయిబాబా వారి దేవాలంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ దేవీ నవరాత్రులతోపాటు శ్రీ ప్రసన్న వేంకటే శ్వర స్వామి వారి బ్రహోత్సవాలు గురువారం నుండి ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఉదయం 6గంటల నుండి దుర్గా హోమం, ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం తోపాటు మహాలక్ష్మి దుర్గ అమ్మవారికి అభిషేకం ,బ్రహోత్సవాలు నిర వ్రహిస్తూన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు నారాయణసేవ (అన్నధాన )కార్యక్రమం నిర్వహించారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో సమూల మార్పులు



చీపురుపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం నూతన ఆదేశాలతో సబ్ రిజిష్టర్ శాఖలో సమూల మార్పులు చోటు చేసుకున్నాయి. సబ్ రిజిష్టర్ కార్యాలయంలో సబ్ రిజిష్టర్ ప్రత్యేక పోడియంపై కూర్చొని విధులను నిర్వహించేవారు, ప్రభుత్వ నూతన ఆదేశాలతో రిజిష్టర్లు పోడియం దిగి మిగిలిన ఉద్యోగుల మాదిరిగానే సబ్ రిజిష్టర్ కూర్చొని రిజిస్ట్రేషన్‌కు సంబందించిన అన్ని రకాల రికార్డులను తన ముందు ఏర్పాటు చేసిన ప్రత్యేక బెంచిపైన ఉంచుతున్నారు. గతంలో ప్రత్యేక పోడియం పైన కూర్చొని విధులు నిర్వహించే రిజిష్టర్లు ప్రస్తుతం అందరూ ఉద్యోగులు మాదిరిగానే సమాన హోదాలో కూర్చొని విధులు నిర్వహిస్తున్నారు. సబ్ రిజిష్టర్లకు లబ్దిదారులకు మధ్య బేటుల్ తప్ప మరేది ఉండకూడదన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు చీపురుపల్లి సబ్ రిజిష్టర్ కార్యాలయంలో సమూల మార్పులు చోటుచేసుకున్నాయి. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం పని మీద వచ్చిన లబ్దిదారులకు గౌరవం ఇవ్వాలని సంప్రదాయాన్ని కూటమి ప్రభుత్వం తెచ్చింది. రిజిస్ట్రేషన్ శాఖాపరమైన మార్పులు జరిపిన ప్రభుత్వం కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌ల కోసం తిరుగుతున్న పలువురు లబ్దిదారులకు దళారులు దోచుకోవడం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో నూతన పాలసీలను అవలంబించినట్టే ఆ కార్యాలయంలో పనులు కోసం లబ్దిదారులను దోచుకునే దళారుల పైన కూడా సంబందిత శాఖాధికారులు చర్యలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## దేశం నాయకులు విగ్రహాలు ఆవిష్కరణ



గరివిడి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని చుక్కవలస ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో దేశ నాయకులు విగ్రహాలు ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. డాక్టర్ అబ్దుల్ కలాం, జవహర్‌లాల్ నెహ్రూ, సావిత్రిబాయిపూలే, అంబేడ్కర్ విగ్రహాలను బుధవారం గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ నాయకులు సేవలను వక్తలు మననం చేసుకున్నారు. విగ్రహాలను ఉపాధ్యాయులు బి.రాజేశేఖర్ బందువులు సొంత నిధులతో సమకూర్చారు. విగ్రహదాతలకు ఈ సందర్భంగా వక్తలు ఆహూతులు గ్రామ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పి.రామారావు యుటిఎఫ్ నాయకులు ఎ.సత్యశ్రీనివాస్, సర్పంచ్ అన్నెంనాయుడు, మాజీ సర్పంచ్ బోడి నాయుడు, ఉప సర్పంచ్ కవి రమణ, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు దసరా ఉత్సవాలను ఉత్సాహంగా నిర్వమించారు. తమ చిననాటి పాటలు ఇప్పటి విద్యార్థుల నోట నుంచి పాటలు రూపంలో రావడంతో తల్లిదండ్రులు పులకించి పోయారు.

## వైభవంగా అమ్మవారికి పూజలు

మక్కువ, అక్టోబర్ 9 ప్రభాతవార్త : శంబర గ్రామంలో వేం చేసి ఉన్న ప్రముఖ ఇల వేల్పు ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఏడో రోజు సందర్భంగా మండప పున: పూజలు, వివేష హోమాలు సప్త ప్రార సేవ అత్యంత వైభవోతపేతంగా జరిపారు. పోలమాంబ అమ్మవారి ఉత్సవం మూర్తిని చదురుగుడి నుంచి ఊరేగింపుగా వేదమంత్రోచ్చారణ మంగళ వాయిద్యాల మధ్య హర్షద్వానాలు మధ్య వివిధ రాకాల పిండి పంటలు, వివిధ రకాల పండ్ల రసాలు, ఊరేగింపుగా వనంగుడి వద్దకు తరలివచ్చి అమ్మవారి ఆలయం చుట్టూ ఏడు పర్యాయాలు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యంగా ప్రసాదాలు భక్తులు చెల్లించడమైంది. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ సూచనలు సలహాలతో తగు ఏర్పాట్లు చేశారు.

## మధుపాడలో భూ ఆక్రమణలను అడ్డుకోండి..

### రిటైర్డ్ విఆర్ఓ ఫిర్యాదు

గజపతినగరం,అక్టోబరు 9 ప్రభాతవార్త : మండలంలోని మధుపాడ గ్రామంలో ప్రభుత్వ భూ ఆక్రమణలు యధేచ్చగా జరుగుతున్నాయని, ఈ ఆక్రమణలను అడ్డుకొని ప్రభుత్వ భూములను ఆక్రమణల చెరనుంచి కాపాడాలని ఆ గ్రామానికి చెందిన రిటైర్డు విఆర్ఓ నగర అసిరివాడు తహసీల్దార్ బి.రత్నకుమార్‌కు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ప్రతిని మంగళవారం ఆయన ప్రభాతవారతకు అందజేశారు. ఈ ఫిర్యాదులో నగర అసిరివాడు ప్రధాన ఆరోపణలు ఇలా ఉన్నాయి. తమ గ్రామంలో కొందరు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకుని ప్రభుత్వ భూములను వారికి ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. తమ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సర్వే నం.201లో 2 ఎకరాల 31 సెంట్లు దర్మకోనేరును కబ్జా చేసి ఆక్రమించాడని, ఆ ఆక్రమణపై అప్పటి తహసీల్దార్‌కు పిర్యాదు చేసుకోగా ఆక్రమణలను అడ్డుకుని, ఆ స్థలంలో అధికారులు బోర్డులను సైతం ఏర్పాటుచేశారని అన్నారు.అయితే అదే స్థలంలో సదరు నిందితుడు దర్జాగా వ్యవసాయం చేసుకుంటున్నాడని ఆయన తెలిపారు. గ్రామంలోని ఒక లింకు రోడ్డును అక్రమించుకుని మరోవ్యక్తి ఇల్లు నిర్మాణం చేసుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. శ్యామల చెరువు నుంచి పాలధార చెరువుకు వెళ్లే పెద్ద కలువను ఒక వ్యక్తి ఆక్రమించి ఇళ్లు నిర్మాణం చేశాడని, మరి కొన్ని చెరువులు కాల్వలను కూడ కబ్జాచేశారని, ఆక్రమణ దారులపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని అసిరివాడు డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి తహసీల్దార్ రత్నకుమార్ స్పందిస్తూ తనకు ఫిర్యాదు అందిన తర్వాత విఆర్ఓతో విచారణ చేయడం జరిగిందని, అసిరివాడు ఆరోపణల్లో వాస్తవలు లేవని ఆయన స్పష్టం చేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



రామభద్రపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని మామిడివలస గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు, పార్టీ ఆరంభం నుంచి పని చేసిన నడిపూడి చిన్నంనాయుడు కొన్ని రోజుల క్రితం గుండెపోటుకి గురై మృతి చెందారు. ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు దృష్టికి రావడంతో వారి కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహయ నిధి నుంచి రెండు లక్షలను మంజూరు చేయించారు. ఆ చెక్కును ప్రజాదర్బార్‌లో కార్యక్రమంలో వారి కుటుంబీకులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ, టిడిపి మండల ప్రెసెడెంట్ విజయబాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షా తరగతులు సద్వినియోగం చేసుకోవాలి


గజపతినగరం, అక్టోబరు 9 ప్రభాతవార్త : రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జిఎస్) పథకం కార్యాచరణపై ఇస్తున్న శిక్షణను వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌లు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా పంచాయితీల అభివృద్ధికి మరింత కృషి చేయాలని జెడ్‌పిటిసి గార తౌడు అన్నారు. ఆర్‌జిఎస్ఎ కార్యాచరణపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన రెండో విడత శిక్షణా తరగతులుల్లో ఆయన బుధవారం పాల్గొని మాట్లాడారు. తొలి విడత శిక్షణ తరగతులు విజయవంతంగా జరిగాయని, రెండో విడత శిక్షణా తరగతు లను విజయవంతం చేయాలని అన్నారు ఈ శక్షణా తరగతులు పంచాయితీల పాలన అభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరు హాజరై అవగాహన ఏర్పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్, ఈఓపిఆర్‌డి సిహెచ్,సుగుణాకరరావు, ఉపసర్పంచ్‌లు, వార్డు సబ్యులు పాల్గొన్నారు.

## వరి పంటలకు సస్యరక్షణ చేపట్టాలి



గుర్ల, అక్టోబర్ 9 ప్రభాతవార్త : వరి పంటలకు రైతులు తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి తిరుపతిరావు తెలిపారు. మండలంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం గూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పంట పొలాలను పరిశీలించారు. అనంతరం గ్రామ సభను నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ వరి పంటలో ఆకు ముడత, తెల్లదోమ తెగుళ్ళు ఉన్నాయని వాటి నివారణకు రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై.లక్ష్మణరావు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, సూర్యం, శ్రీను, విఏఓ హారిక తదితరులు పాల్గొన్నారు.

## రిఫ్రెష్ ట్రైనింగ్ కార్యక్రమం



బలిజిపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ అధ్యక్షతన ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు రెండు రోజుల పాటు రిఫ్రెష్ ట్రైనింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండలంలో గల ఉప సర్పంచ్‌లు వార్డుమెంబర్లు, పంచాతీ కార్యదర్శిలు హాజరయ్యారు.

## మార్క్‌ఫెడ్ చైర్మన్ పదవికి బంగార్రాజు వన్నెతేవాలి

### - రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



నెల్లిమర్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీలో కష్టపడే కార్యకర్తలను, నాయకులను అధిష్టానం ఎల్లపుడూ గుర్తిస్తుందని రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా నియమితులైన టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ఆ పదవీ బాద్యతలు చేపట్టి తొలిసారి నియోజక వర్గంలో అడుగుపెట్టిన సందర్బంగా డెంకాడ మండలం నాతవలస టోల్‌గేట్ సమీపంలో బుధవారం ఏర్పాటుచేసిన భారీ అభినందన సభకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడారు.తెలుగుదేశం బలోపేతానికి బంగార్రాజు దశాబ్దాల కాలంగా చేస్తున్న కృషే ఆయనకు రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవిని కట్టబెట్టిందని ఆయన పేర్కొన్నారు. రైతులకు మేలు జరిగేలా చర్యలు చేపట్టి ఆ పదవికి బంగార్రాజు వన్నె తేవాలని, అలాగే రాష్ట్రంలోని రైతులందరి దగ్గర మంచి పేరు సాధించాలని మంత్రి శ్రీనివాస్ అన్నారు. ఆర్థికంగా వెనుక బడి ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని ఆయన సూచించారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తలకు, నాయకులకు అధిష్టానం వద్ద ఎల్లపుడే గుర్తింపు ,ఆదరణ ఉంటాయని అన్నారు.కూటమి ప్రభుత్వంలో వంద రోజుల పాలనపై ప్రజలు జేజేలు పలుకుతున్నారని అన్నారు.బంగార్రాజుకు రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి ఇవ్వడం అభినందనీయమని అన్నారు. నెల్లిమర్ల నియోజక వర్గంలో చురుకైన నాయకులు ఉన్నారని, ఏ కార్యక్రమాన్ని అయినా విజయవంతంగా నిర్వహిస్తారని అన్నారు. మంత్రి కొండపల్లితో పాటు పలువురు ఎంఎల్‌ఎలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బంగార్రాజును సత్కారాలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్,చీపురుపల్లి,విజయనగరం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం కిమిడి కళావెంకటరావు, అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎన్.ఈశ్వరరావు, గోండు శంకర్,పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, పార్టీ నాయకులు సువ్వాడ రవిశేఖర్,కర్రోతు సత్యనారాయణ,జిల్లా మహిళా అద్యక్షురాలు సువ్వాడ వనజాక్షి,మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు,కడగల ఆనంద్ కుమార్, పతివాడ తమ్మినాయుడు,డైరెక్టర్ ఆనెం రామకృష్ణ,గొంప కృష్ణ, గండి బాబ్జీ,ఐవిపి రాజు, పసుపులేటి గోపి, పతివాడ అప్పలనారాయణ,పల్లె భాస్కరరావు, పాణిరాజు,అవనాపు సత్యనారాయణ, బూర్లె శ్రీధర్, దుక్క రాజు, కర్రోతు రాజు,గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, అట్టాడ బుజ్జి, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, జనాప్రసాద్, ఎం.ఎం.నాయుడు, ఎడ్లగోవిందరావు, పతివాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు రాజాపులోవ జంక్షన్ నుంచి విజయనగరం, డెంకాడ మీదుగా సభా స్థలం వరకు భారీ బైక్ర్యాలీ జరిగింది.

## జనసేన జరజాపు బ్రదర్స్ భంజ్‌దేవ్‌తో భేటి



సాలూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త : గత వైసిపి ప్రభుత్వంలో ఎంతో కీలక పాత్ర వహించిన జరజాపు సోదరుడు ఈశ్వరరావు, సూరిబాబు తమకు పార్టీలో నమ్మక ద్రోహం జరిగిదంటూ ఈ మధ్యన జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న విషయం అందరికీ తెలిసిందే. అలాగే జనసేన పార్టీ బలోపేతానికి పాచికలు కదుపుతున్నారు. అందులో భాగంగా జరజాపు బ్రదర్స్ ఇంకా వైసిపిని వీడి జనసేన కండువ కప్పుకుని కొందరు కౌన్సిలర్లు ఈ మద్యన మంత్రి సంద్యారాణిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అంతేకాకుండా బుధవారం ఉదయం టిడిపి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కీలక నాయకుడు ఆర్.పి.భంజ్‌దేవ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం కూటమి ప్రభుత్వం ప్రతిష్ట పెంచే విధంగా భవిష్యత్ కార్యాచరణ కోసం జరజాపు సోదరులు భంజ్‌దేవ్‌తో కొంతసేపు బేటీ అయ్యారు. జనసేన పార్టీ నాయకులు గొర్లె తిరుపతినాయుడు, కౌన్సిలర్లు గొల్లపల్లి వరప్రసాద, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లతోనే పంచాయతీల అభివృద్ధి



దత్తిరాజేరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త : వార్డు మెంబర్లతోనే గ్రామ పంచాయ తీల అభివృద్ధి జరుగుతుందని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు శిక్షణా తరగతులను బుదవారం ఎంపిపి, జడ్పీటీసీ సభ్యులు రౌతు రాజేశ్వరి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు వార్డు మెంబర్లు ఎంతో కీలకమన్నారు. ముఖ్యంగా గ్రామానికి తాఉగనీరు పారిశుద్ద్య, వ్యర్థాల నిర్వహణ వీధి దీపాలు వంటివి ముఖ్యంగా వార్డు మెంబర్లు సర్పంచ్‌లకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత పెంపొదించినప్పుడే పంచాయతీల అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి వాణిశ్రీ, శిక్షణ కార్యదర్శిలు శివరామకృష్ణ, జగన్నాథం, సూరినాయుడు, ఏవో చిరంజీవి పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సభ



భోగాపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త : మండలంలో ప్రజాపరిషత్ కార్యాల యంలో మండలం నుంచి బదిలీ కాబడిన మండలస్థాయి అధికారులు, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బందిలకు ఎంపిపి ఉప్పాడ అనూషరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యఓఉడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. 40 మంది కనబరిచిన అధికారులకు శాలువలు కప్పి పూలమాలలు వేసి మెమోంటోలు అందజేశారు.

## బంగారం చోరీపై అనుమానాస్పద కేసు నమోదు

చీపురుపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని మెట్లపల్లిలో జరిగిన ఏడు తులాల బంగారం అపహరణ కేసులో అనుమానస్పద కేసు నమోదు చేసినట్లు చీపురుపల్లి ఎస్.ఐ దామోదర్‌రావు బుధవారం విలేకర్లకు తెలిపారు. ఎస్.ఐ సమాచారం మేరకు మెట్టపల్లి గ్రామానికి చంఎదిన ఎస్.కృష్ణ, జయమ్మ దపంతులు మంగళవారం ఉదయం జొన్నలు అడించుట కోసం ఇంటికి తాళం వేసి పొలం వద్దకు వెళ్ళారు. జొన్నలు అడించడానికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు ఇంటి వద్ద మరిచిపోవడంతో ఆరగంటలో ఇంటికి చేరుకున్నారు. ఇంటి తలుపులు తెరచి ఉండటంతో హడావుడిగా ఇంట్లో సామాగ్రిని పరిశీలించారు. ఈ మేరకు ఇంట్లో ఉన్న ఏడు తులాల బంగారం ఆపహారణకు గురైనట్లు బాదితులు బావించడంతో చీపురుపల్లి పోలీసులను ఆశ్రయించారు. బుధవారం నాడు ఎస్.ఐ దామోదరరావుకి సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించి బాదితుల ఫిర్యాదు మేరకు అనుమానస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్టీ కమిషన్ చైర్మన్ సందర్శన



మక్కువ, అక్టోబర్ 9 ప్రభాతవార్త : శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డి.వి.జి.శంకరరావు బుదవారం సందర్శించారు. గర్భిణీల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చూపించరాదని ఆయన వైద్య సిబ్బందదితో అన్నారు. స్థానికంగా గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్ కిరణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని అప్పుడప్పుడు వైద్యులు సలహాలు తీసుకుని పాటించాలని వారికి వివరించారు. అనంతరం నూతనంగా నిర్మించి ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు.

## ఎంపిడిఓగా పాత్రో బాధ్యతలు స్వీకరణ



పాచిపెంట, అక్టోబర్ 9 ప్రభాతవార్త : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పాత్రో బాద్యతలు బుధవారం స్వీకరించారు. ఇక్కడ పని చేసిన పి.లక్ష్మీకాంత్ కొద్ది రోజులు క్రితం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలపై వెళ్లడంతో ఆన స్థానంలో ఇక్కడ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పని చేసిన పాత్రోకి ఇన్‌చార్జి ఎంపిడివో ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేడంతో ఆ మేరకు బుధవారం ఆన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు సమస్యలు పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

## శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త : ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్ర మాలను గ్రామ పంచాయితీల్లోని ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ అంభళ్ల సుధారాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజుల పాటు జరుగునున్న శిక్షణా కార్యక్ర మాన్ని బుధవారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామ పంచాయితీలకు ప్రభుత్వంనుంచి, పన్నుల రూపేణా వచ్చే ఆదాయం, అలాగే మౌలిక సదుపాయల కల్పనకు అయ్యే ఖర్చు మార్గాలను తెలుసుకుని ముందు చూపుతో వ్యవహరించాలని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమయ్యే విద్య, వైద్యం, వీధి లైట్లు, తాగునీటి వ్యవస్థ, పారిశుద్య వ్యవస్థలపై దృష్టి సారించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ రామకృష్ణరాజు, ఇఓపిఆర్‌డి శంకర్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత

### - మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు



విజయనగరం, అక్టోబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి : సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకెళుతోందని ర్రా ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాళశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఘోషాసుపత్రిలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితిగజపతిరాజు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ అవసరమైన చోట క్రొగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఘోషాసుపత్రిలోని భవనాన్ని సుమారు రూ.35 లక్షలతో ఆధునీకరించి అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఘోషాసుపత్రిలో రోగుల సహాయకులకు, పనిచేసేవారికి ఈ క్యాంటీన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యే అదితిగజపతిరాజు మాట్లాడుతూ పట్టణంలో మూడవ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్‌ను ద్వారా అతి తక్కువ ధరకే నాణ్యమైన భోజనాన్ని అందజేస్తున్నామని ఇది ఆసుపత్రికి వచ్చే రోగి సహయకులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దేశంలోనే సంక్షేమ కార్యక్రమాలకు ఎన్టీఆర్ ఆద్యులని, ఆయన బాటలో ముఖ్యమంత్రి నడస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణకు ప్రతీ ఒక్కఊ తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. తమ మాతృమూర్తి, విజయనగరం మున్సిపాలిటీ తొలి చైర్‌పర్సన్ సునీలా గజపతిరాజు తరపున అన్న క్యాంటీన్ల నిర్వహణకు లక్ష రూపాయలను చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, జనసేన నాయకులు పావలస యశస్విని, టిడిపి నాయకులు కనకల మురళీనమోహన్, అవనాపు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అందరం కలిసి అభివృద్ధి చేద్దాం : ఎమ్మెల్యే విజయచంద్ర



పార్వతీపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త : పుర ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. పార్వతీపురం పుర పాలక సంఘంలో వివిధశాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి పురపాలక సంఘం పరిధిలో ఉన్న ప్రాంతాలన్నీ అభివృద్ధి పరచడానికి అన్ని శాఖాధికారులు సహకరించి సూచనలను తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. పట్టణంల పారిశుద్యనికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని స్వచ్ఛమైన పార్వతీపురం లక్ష్యంగా సంబందిత అధికారులు సిబ్బంది పని చేయాలని ఎమ్మెల్యే అన్నారు. తాగునీటి వెతలపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని మంచినీటి సమస్య లేకుండా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. గత ప్రభుత్వం సామాన్య, మధ్య తరగతి వర్గాలపై చెత్త పన్ను విధించి ఆర్థిక భారం మోపిందని తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్తిక బారం పడకూడదని చెత్తపై పన్ను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అలాగే పన్నుల విషయంలో తొలుత నుంచి ప్రణాళిక బద్దంగా వసూలు చేసి పురపాలక సంఘ ఆర్థిక పరిపుష్టికి ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. దీనిపై ప్రజలు కూడా స్పందించి అధికారులకు సహకరించి పురపాలక ఆర్థిక పరిపుష్టికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చకెక్క పరిశ్రమ తెరిపించే దిశలో లేదా

### ఉమ్మడి జిల్లా చెరుకు పంట అంతరించిపోతుంది

### ఎన్‌సిఎస్ సంస్థ దివాలా తీయడంతో పరిశ్రమ మూత

### ఉపాధి లేక ఉసూరుమంటున్న కార్మికులు



బొబ్బిలి, అక్టోబర్8, ప్రభాతవార్త : ధశాబ్ధాలు నుంచి ఈప్రాంత చెరుకు రైతులు అక్రందన విన్న నాధుడే కరువయ్యాడు .ప్రభుత్వాలు మారినా చెరుకు రైతులు గోడువిన్న నాదుడే లేడన్న విషయం విధితమే. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు స్వతహాగా వ్యవసాయాభిమాని , నిత్య కృషివలుడు, ఈప్రాంతరైతులు బాదలు తెలిసినవారు కావడంతో మూతపడిన పరిశ్రమ తెరిచేయందుకు న్యాయ పరమైన సంప్రదింపులు జరిపి చెరుకు రైతులకు తీపికబురు అందించితారని పలువురు రైతులు కార్మికులు వేయకళ్ళుతో ఎదురు చూస్తూన్నరు..మూడు జిల్లాలో సీతానగరం మండలం లచ్చయ్యపేట నందు 4900 సామద్యం కలది, సంకిలి 5000 టన్నులు సామద్యం కలది, భీమసింగ్ 1250 టన్నులుసామద్యం కలిగి ఉండేవి.. ఎన్‌సిఎస్ పరిశ్రమయాజమాన్యం సుమారు 20 కోట్లు రూపాయులు బకాయి పడపడంతో రైతులు కోర్టుకు ఆశ్రయించడంతో 19 కోట్లు ఎన్‌సిఎస్ యాజమాన్యం సొంతభూమిన అమ్మించి రైతులు రుణాలు చెల్లించారు. ఇటీవల భీమ్‌సింగ్‌కూడా మూతపడ్డాది. శ్రీకాకుళం జిల్లాలో సంకిలి పరిశ్ర ఒక్కటే 5000 టన్నులు సామద్యం ఉన్నది. ఇక్కడ పండించే చెరుకు సంకిలి ప్యాక్టరీకి సుగర్‌క్యాన్ అధికార్లు తరలించి డబ్బు చెల్లింపులు జరుపుతున్నారు.2023-24 సంవత్సరంలో ఎన్‌సిఎస్ సుగర్స్‌లిమిటెడ్ ,5952.49 చెరుకు విస్తీర్ణం ఉంది. చెరుకు ఉత్పత్తి 42వేల977మెట్రిక్‌ట్నులు అవుతుంది.ఎన్‌సిఎస్ పరిశ్రమ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ పరిదిలో ఉంది. గతనెల 14న కంపెనీ తెరుచటకు బిడ్స్ ఎన్‌సిఎల్‌టి వారు ప్రకటించారు.14న అనివార్య కార్యాలవలన బిడ్స్‌తెరవడం వాయిదాపడ్డాది. ఆక్టోబర్‌నెలాఖరుకు వాయిదా వేసారు. ప్రత్యక్షంగా 3వందమంది, పరోక్షంగా 5వందలమంది పని చేసేవారు. ఈపరిశ్రమలు తెరిపిస్తే 10 వేల మందికి ఉపాధితోపాటు, ప్రాంత చెరుకు రైతులకు ఉత్సాహంతో అధిక పంటపండించే దిశలో పయినిస్తారు అనడంలో సందేహంలేదు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్,
బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
1) M/s ప్రైమ్ పేపర్స్, డోర్ నెం. 58 15 44, గ్రౌండ్ ఫ్లోర్, శాంతి నగర్, మర్రిపాలెం గ్రామం, విశాఖపట్నం-530009.
2) శ్రీమతి రంభ భవాని, భర్త: ఆర్. నాయుడు, డి.నెం. 5-20, తుమ్మికాపల్లి గేటు, తుమ్మికాపల్లి కొత్తవలస, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535183.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

సమా కెనరా బ్యాంక్, విశాఖపట్నం శాంతిపురం బ్రాంచ్ నుండి M/s ప్రైమ్ పేపర్స్, శ్రీమతి రంభ భవాని పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
| --- | --- | --- | --- |
| MSME-OD/OCC అకౌంట్ నెం. 4488261000107 | రూ.35,00,000/- తేది: 31-03-2021 | రూ. 35,30,236.81 | 11.85% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 27-09-2024న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.35,30,236.81 (అక్షరాల ముప్పై ఐదు లక్షల ముప్పై వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయల ఎనభై ఒక్క పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

విజయనగరం జిల్లా, కొత్తవలస ఎస్.ఆర్.ఒ., కొత్తవలస మండలం, తుమ్మికాపల్లి పంచాయితి, తుమ్మికాపల్లి గ్రామం, ఖాతా నెం. 272, జిరాయితీ మెట్ట ఎస్.నెం.112-6, మొత్తం 96.8 చ॥గ॥ లేదా 81.312 చ॥మీ॥ మెట్ట భూమి ప్రస్తుతం అందులోని తుమ్మికాపల్లి గ్రామ పంచాయితీ అప్రూవ్ చేసిన నిర్మాణపు ప్లాన్ ప్రకారం నిర్మించిన, అసెస్‌మెంట్ నెం.1401 గల ఇల్లు. హద్దులు: తూర్పు: పూడి సత్యవతి, భర్త: పైడితల్లికు చెందిన జిరాయితీ మెట్ట భూమి, దక్షిణం: సి.సి. రోడ్డు, పడమర: పూడి ధనమ్మ, భర్త: రాములుకు చెందిన జిరాయితీ మెట్ట భూమి, ఉత్తరం: పూడి రాంబాబు, తండ్రి: పైడితల్లి కి చెందిన జిరాయితీ మెట్ట భూమి. టైటిల్ హోల్డర్: శ్రీమతి రంభ భవాని.

తేది: 05.10.2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# అంతరించిపోయిన సంస్కృతికి అంకురార్పణ చేసిన చిన్నారులు



**కోటబొమ్మాళి, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** అంతరించిపోయిన సంస్కృతికి అంకురార్పణ చేసిన కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం వీధుల్లో తిరుగుతూ పాతతరాన్ని గుర్తించేశారు. 30 సంవత్సరాల క్రితం పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలతో కలసి బాణాలుతో పువ్వులు విసిరి దసరా పాటలతో వీధుల్లో తిరిగితే గ్రామస్తులు పిల్లలను తమ ఇంటివద్దకు పిలిపించుకొని దసరా పాటలు పాడిరచుకొని చిన్నారుల దీవెనలు పొందితే సిరిసంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలుతో వుంటామని విశ్వసించేవారు. కానీ ఈ ఆధునిక కంప్యూటర్, చరవాని యుగంలో పాత సంస్కృతి సంప్రదాయాలు మట్టికలిసిపోయాయి. కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన పిల్లలు సరస్వతీ పూజ అనంతరం నేటి కాలంలోని ఆధునికతను దసరా పాటలకు జోడిస్తూ సామాజిక చ్కైతన్యం కలిగించేలా అనాటి కాలాన్ని గుర్తు చేస్తూ సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు, మాయమైపోయాడు మనగాంది తాత, కొత్తపల్లి లోన భాగోతలాట, సారాలు తాగొద్దు ఖైనీలు వద్దు అంటూ 20 పాటలను వీధులలో వేషధారణలో తిరిగి పూలతో బాణాలు వేసి ఆకట్టుకున్నారు. చిన్నారులను మెచ్చి ఇచ్చిన కానుకలను తాము క్రీడా సామగ్రి కొంటామని విద్యార్థి నాయకులు చక్రి, లావణ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. గోవిందరావు,ఉపాధ్యాయులు షణ్ముఖరావు, రాము, గోపి, అప్పలనాయడు గ్రామస్తులు, విద్యార్థులు ఉన్నారు.

# అధునాతన పద్ధతులతో అధిక దిగుబడులు




**ఆమదాలవలస, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు వరి పంటలకు తగిన ఆధునాతన పద్ధతులతో అధిక దిగుబడుల సాధ్యమని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం పెద్ద జొన్నవలస, గాజుల కొల్లివలస గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రం ఆవరణలో సమావేశం నిర్వహించారు. రైతులకు పంటల యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, పంటలలో వచ్చే చీడపీడలు, తెగుళ్ళను ఏ విధంగా ఎదుర్కోవాలనే విషయాల గురించి ఏవో వివరించారు. ఆర్థిక పరిమిత స్థాయి దాటితేనే మందులు పిచికారీ చేయాలనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరి పొలాలను పరిశీలించారు. పొలం పరిశీలనలో భాగంగా కుళ్ళు తెగులును గుర్తించడం జరిగింది. దీని నివారణకు హెక్సకొనజోల్ రెండు ఎం ఎల్ లీటరు నీటికి పిచికారీ చేయాలని సూచించారు. ఆకు ముడత నివారణకు 300గ్రాములు/ఎకరాకు, తెల్లదోమ నివారణకు బుప్రోజిన్ 320మి.లీ ఎకరాకు 200లీ నీటిలో పిచికారీ చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ సలహా లేనిదే తెగుళ్ల నివారణకు పురుగుల మందులు వాడరాదని చెప్పారు. రైతులు శాస్త్రవేత్తల, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలను పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. వరి పంటలకు అధికంగా రసాయనికి ఎరువులువాడరాదని తెలియజేశారు. మోతాదుకు మించి ఎరువులు వాడటం వలన ప్రమాదం ఉందని చెప్పారు. ఈ-పంట ఈకేవైసీ నకు ఈ రోజుతో పూర్తవుతోందని వివరించారు.ఇంకా ఈకేవైసి చేయించుకొని రైతులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు మెట్ట దీప్తి, అజయ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విజయవంతంగా శస్త్ర చికిత్స




**ఇచ్ఛాపురం, అక్టోబర్ 09, ప్రభాత వార్త :** స్థానిక వికేఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో(మునుకు)రీప్లేస్మెంట్ ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. చిన్న మేధర వీధికి చెందిన వి కె ఆర్ హాస్పిటల్ లో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వెచ్చ సంతోష్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. కేర్ హాస్పిటల్ కి చెందిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ సహకారంతో ఈదుపురంకి చెందిన జుత్తు లింగయ్య అనే 65 ఏళ్ల వృద్ధుడికి ఆపరేషన్ చేశారు. వంకగా ఉన్న కాలు మరియు 15 సెంటీమీటర్లు వరకు పొట్టిగా ఉన్న కాలు భాగాన్ని సరి చేసి మునుకు భాగంలో రిప్లేస్మెంట్ చేసినట్లు చెప్పారు. వైజాగ్ ,హైదరాబాద్ ,బెంగళూరు వంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మాత్రమే జరిగే ఈ అరుదైన ఖరీదైన సర్జరీ ని స్థానికంగానే విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు.

# నేడు ఆధార్ స్పెషల్ డ్రైవ్



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 09, ప్రభాత వార్త :** ఇచ్ఛాపురం మరియు కంచిలి సబ్ పోస్ట్ ఆఫీసు లలో గురువారం ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుందని సోంపేట సబ్ డివిజన్ల్ ఇన్స్పెక్టర్ నక్కా శ్రీకాంత్ తెలిపారు. ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు అన్ని రకాల ఆధార్ సేవలు చేయబడతాయని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సంతబొమ్మాళి ఎంపిడిఓగా జయంత్ ప్రసాద్



**సంతబొమ్మాళి, అక్టోబర్ 9,ప్రభాత వార్త :** సంతబొమ్మాళి మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిగా (ఎంపీడీఓ)పి జయంత్ ప్రసాద్ బుధవారం పదవి భాద్యతలు చేపట్టారు. ఈయన ఇంతకు ముందు పాతపట్నం ఎంపీడీఓగా పనిచేసి ఇక్కడ కు బదిలీ పై వచ్చారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ ప్రేమలీల ఎల్ ఎన్ పేట మండలానికి బదిలీ పై వెళ్లారు. అలాగే ఈ కార్యాలయం ఏఓగా పనిచేసిన ఉమాసుందరి టెక్కలి మండలానికి బదిలీ పై వెళ్లగా, కంచిలి మండలం నుంచి కుమార్ పట్నాయక్ ఏఓగా ఇక్కడ భాద్యతలు చేపట్టారు. అలాగే ఈఓపిఆర్థి గా పద్మలత ఎల్ ఎన్ పేట మండలం నుంచి బదిలీ పై వచ్చి ఇక్కడ భాద్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన గోపాలరావు ఆమదాల వలస మండలానికి బదిలీ పై వెళ్లారు. అలాగే సీనియర్ అసిస్టెంట్ బి నర్సింగరావు నందిగాం మండలం నుంచి బదిలీ పై రాగా ఇక్కడ పనిచేసిన పార్వతీశం కోటబొమ్మాళి బదిలీ పై వెళ్లారు. నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎంపీడీఓ కు కార్యాలయం సిబ్బంది, పలువురు పంచాయతీ కార్యదర్శులు పుష్ప గుత్యం అందించి స్వాగతం పలికారు.

# అంబేద్కర్ కలల పంట కాన్షీరాం వర్ధంతి వేడుకలు



**కొత్తూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** మండలంలోని నేతాజీ నగర్ కాలనీలో బుదవారం బాబాసాహెబ్ డా.బి ఆర్ అంబేద్కర్ కలల పంట కాన్షీరామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా బహుజన సమాజ్ పార్టీ పాతపట్నం నియోజకవర్గం ఇన్చార్జి బొడ్డేపల్లి కృష్ణారావు కాన్షీరామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొడ్డేపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేడ్కర్ కలలను సాకారం చేయడంతో పాటు మనువాదుల గుండెలదిరేలా ఇండియాకు గుండెకాయ లాంటి ఉత్తరప్రదేశ్ కు బెహెన్ కుమారి మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి ని చేసి బియస్పీ పార్టీని మూడవ అతిపెద్ద జాతీయ పార్టీగా నిలిపిన నిఖార్సయిన అంబేడ్కర్ వారసుడు కాన్షీరామ్ అని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు వడమ శ్రీనివాసరావు ,ఎండు నాయుడు, దండు ప్రకాశరావు, పోలయ్య, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పాముపోడ తెగులకు నివారణ చర్యలు పాటించాలి



**కోటబొమ్మాళి, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** ప్రస్తుత వరి సాగుకు సోకిన పాముపోడ తెగులకు నివారణకు హెక్సాకోనజోల్ మందు ఒక లీటర్ నీరులో 2 మిల్లీలీటర్ కలిపి పిచికారి చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్. గోవిందరావు తెలిపారు. ఆయన బుధవారం మండలం పెద్దబమ్మిడి పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరిసాగులో పాముపొడ తెగులు, పోటాష్ లోపాలను గుర్తించటం జరిగిందని ఆయన తెలిపారు. పాముపొడ తెగులు నివారణకు ప్రోపకోనజిల్ 1మిల్లీలీటర్ మందును ఒక లీటర్ నీరులో కలిపి పిచికారి చేయాలని అలాగే పోటాష్లోపం నివారణకు 30కేజీల యురియతో పాటు 25 కేజీల పోటాష్ను 3వ ఎరువుగా వాడుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిమ్మ నారాయణరావు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకున్న

# పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఎంజీఆర్**

**15 రోజుల్లో అధికారులు అర్జీలను ప్రజలకు వివరించాలన్న ఎమ్మెల్యే మామిడి**



**మెలియాపుట్టి, అక్టోబర్9, ప్రభాత వార్త :** పాతపట్నం నియోజకవర్గం మెలియా పుట్టి మండలంకు చెందిన ప్రజా సమస్యలపై పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బుధవారం నాడు మెలియాపుట్టి మండల తహసీల్దార్ కార్యాలయం నందు ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కృషి పట్ల పలువురు అభినందించారు. ముఖ్యంగా మెలియాపుట్టి మండల తహసీల్దార్ కార్యాలయంలో "ప్రజా ధర్బార్" కు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు రెవెన్యూ లతో పాటు రహదారుల సమస్యలు,విద్యుత్ కోతలు,తాగునీటి సమస్యలు,ప్రధాన సమస్యలే ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి.దీనితోపాటు రేషన్ కార్డులు కావాలని పింఛనులు కావాలని.ఇల్లు స్థలాలు కావాలని.గృహ నిర్మాణాలు చేపట్టాలని. వృద్ధులు వికలాంగులు,వితంతువులు.. వ్యక్తిగత ఫిర్యాదులు కూడా వచ్చాయి. .ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజా దర్బార్కు హాజరై ఆయా వినతులు. అందుకని వాటిని పరిష్కరించే దిశలో వెళ్లాలని ఆదేశించారు కూటమి పాలనలో భాగముగా బిజెపి, జనసేన నాయకులు కూడా పాల్గొనడం జరిగింది. ప్రజా దర్బార్లో ఆయా రెవిన్యూ,విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ, ఐటీడీఏ, ఐసిడిఎస్,మండల పరిషత్తు, పంచాయితీరాజ్,ఆర్డబ్ల్యూఎస్, పలు శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# పిల్లలను పనులు పెట్టుకుంటే కఠిన చర్యలు

## జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.మనీ



**ఆమదాలవలస, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** బడి బయట ఉన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జూనియర్ సివిల్ జడ్జి ఎస్. మనీ అన్నారు. బుధవారం ఐసిడిఎస్ కార్యాల యంలో మాట్లాడుతూ ఆరు సంవత్సరముల నుండి 14 సంవత్సరాల వరకు పిల్లలు బడిలో ఉండాలని అన్నారు. చదువుకున్న పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. చిన్నపిల్లలకు పెళ్లిళ్లు చేస్తే వాటిపై అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మహిళలకు సూచించారు. చదువుకోలేని పిల్లలను బడి బయటి ఉంటే వెంటనే వాళ్లను బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, ఐసిడిఎస్ పిఓ అనురాధ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# సంతబొమ్మాళి నూతన తహసీల్దార్గా రమేష్ కుమార్



**సంతబొమ్మాళి, అక్టోబర్ 9,ప్రభాత వార్త :** సంతబొమ్మాలి మండలం రెవెన్యూ కార్యాలయం నూతన తాసిల్దారుగా ఆర్ రమేష్ కుమార్ పట్నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన మన్యం జిల్లా కొమరవాడ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. భాద్యతలు చేపట్టిన తహ సీల్దార్కు కార్యాలయం డెప్యూటీ తహసీల్దార్ నారాయణ రావు, సిబ్బంది, వీఆరోలు పుష్ప గుత్యం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## కొత్తూరు వెలుగు ఎపిఎంగా

# నూతన బాధ్యతలు చేపట్టిన అక్రుడు లలిత



**కొత్తూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ఇటీవల జిల్లాలో జరుగుతున్న బదిలీల్లో భాగంగా కొత్తూరు వెలుగు ఏపిఎంగా అక్రుడు లలిత బుదవారం నూతన బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఆమె మెళియాపుట్టి మండలంలో ఎపిఎమ్ గా పనిచేసి బదిలీపై కొత్తూరు ఎపిఎం గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని స్వయం సహాయక సంఘాల బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. సంఘాల బలోపేతంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వెలుగు సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, ఎంఎంఎస్ అధ్యక్షులంతా పూర్తి సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.

# దసరాకు పస్తులేనా...

## రెండు నెలలుగా జీతాలు లేక కాంట్రాక్టు ఉద్యోగులు






**సోంపేట /కాశిబుగ్గ, అక్టోబర్9, ప్రభాత వార్త :** సర్వశిక్షా అభియాన్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు గత రెండు నెలలుగా జీతాలు లేకపోవటం తో దసరా పండగకు సైతం పస్తులు ఉండే పరిస్థితి నెలకొందని పలువురు ఉద్యోగులు తమ ఆవేదన ను వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం సర్వ శిక్షా అభియాన్ పరిధిలో సిఆర్పిలు కస్తూరి భా గాంధీ విద్యాలయాలలో పని చేస్తున్న ప్రిన్సిపాల్లు సిఆర్టిలుతో పాటుగా నాన్ టీచింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు అందక కుటుంబం తో అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ అప్పులు చేస్తూ దసరా పండుగకు కూడా సంతోషం లేక నిరాశే మిగిలిందని తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి సకాలంలో జీతాలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మద్యం దరఖాస్తులకు గడువు పొడిగింపు



**టెక్కలి, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతన మద్యం విధానం 2024-26లో భాగంగా మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయుటకు ప్రభుత్వం వారు మరో రెండు రోజులు అనగా 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు దరఖాస్తు చేయుటకు గడువు పొడిగించినట్లు ఎక్సైజ్ సీఐ మీరా సాహెబ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం దుకాణాల కోసం దరఖా స్తులు చేసుకున్నవారికి 14వ తేదీన ఉదయం 8 గంటల నుండి ఆర్ట్స్ కాలేజ్, అంబేద్కర్ ఆడిటోరియం శ్రీకాకుళంలో లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. టెక్కలి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోకి వచ్చే టెక్కలి, నందిగాం,మెలియాపుట్టి మండలాల నుండి మద్యం దుకాణాల కోసం ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా వేసుకోవచ్చుని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.



**పాతపట్నం, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** పాతపట్నం మండలం కోట దుర్గమ్మ గుడి కాలనీ కాపురస్తులు సీనియర్ పాత్రికేయులు నిరంజన్ పట్నాయక్ సోదరుడు సుధాకర్ పట్నాయక్ ఇటీవల కాలం చేసినందున మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి మండల నాయకులతో వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# శ్రీకాకుళం వార్త

# రాజాంలో అన్నా కాంటీన్ను ప్రారంభించిన కోండ్రు





**రాజాం, అక్టోబర్ 09, ప్రభాతవార్త :** రాజాం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అన్నా క్యాంటీన్ ను బుధవారం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ చేతుల మీదుగా పునః ప్రారంభించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆకలితో అలమటించే పేద ప్రజలకు తక్కువ ధరతో పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని అందించే క్రమంలో అన్నా క్యాంటీన్ ను ఏర్పాటు చేశారు. 2019 లో వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో వాటిని కనుమరయ్యే విధంగా మూసి వేశారు. గత ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తక్కువ ధరకే పేదలకు కడుపు నింపే అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పడంతో , గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారం చేపట్టడంతో ఎన్నికలు ఇచ్చిన మాట ప్రకారం మరల అన్నా క్యాంటీన్లను ప్రారంభించారు. అదేవిధంగా రాష్ట్రంలో మొదటి విడతలో కొన్ని అన్నా క్యాంటీన్ ప్రారంభించిగా, మరల రెండవ విడతలో మరికొన్ని క్యాంటీన్లను ప్రారంభోత్సవం చేశారు. ఈ నేపథ్యంలో రాజాం లో అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. అనంతరం అన్న క్యాంటీన్లో భోజనాలు వడ్డిస్తూ అందరితో కలిసి భోజనం చేశారు.

# నీలమణి దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** శరన్నవరాత్రులలో భాగంగా మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. పూజారులు మర్యాదపూర్వకంగా దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం సీనియర్ న్యాయవాది ఆద్వర్యంలో జరిగిన అన్న సంతర్పణ నందు పాల్గొన్నారు.

# పలాసలో నేడు పోస్టుఆఫీస్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్



**కాశీబుగ్గ, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** నేషనల్ పోస్టర్ వీక్ సెలబ్రేషన్లో బాగాంగా ఈ నెల 10న పలాస కాశీబుగ్గ ఉప తపాలా కార్యాలయం లో ప్రతేక ఆధార్ సేవా శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గా కాశీబుగ్గ సబడివిజన్ ఇన్స్పెక్టర్ వై ఇంద్రసేన ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సేవలు ఉ 8గ నుండి ఉంటాయని తెలిపాలు. పలాస కాశీబుగ్గ పరిసరాల ప్రాంతం ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అయన కోరారు.

# ప్రపంచ కళాజాతరకు 'దుర్దశ' నాటిక ఎంపిక



**కాశీబుగ్గ, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** ప్రపంచ కళాజాతరకు 'దుర్దశ' నాటిక ఎంపికైనట్లు నటుడు డాక్టర్ కుమార్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19న పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బుద్దాల. వెంకన్న కళా ప్రాంగణములో జరుగు ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరకు దుర్దశ ఒడియా నాటికను ఎంపిక చేశారని నటుడు డాక్టర్. కుమార్ నాయక్ తెలిపారు. ఐ.ఎస్.ఓ. గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి. రమావతి, జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్థసారథి, కమిటీ నుండి తనకు ఆహ్వానం అందింది అని డా. కుమార్ నాయక్ తెలిపారు. డా. తిరుపతి సాహూ రచన దర్శకత్వంలో ఒడియా కళాకార్ మహాసంగ్ కళాకారులు సురేష్ పాణిగ్రహి, కుర గౌడ, కుమార్ నాయక్, రమేష్ చంద్ర, జె.బి. సామంత, శ్రీమతి కుమిలిని ప్రధాన్, ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

# గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలి




**శ్రీకాకుళం, అక్టోబర్ 9, ప్రభాత వార్త :** విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల ఎస్పీలతో విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి జూమ్ మీటింగు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి మాట్లాడుతూ రేంజ్ పరిధిలో గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాల న్నారు. రేంజ్ పరిధిలో ఎక్కడ గంజాయి సాగు జరగకుండా చూడాలని, గంజాయి పండించే రైతులు తమ జీవనోపాధికి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే విధంగా చర్యలు చేపట్టా లన్నారు. గంజాయి సాగు, విక్రయాలు, రవాణ, వినియోగం చేయడం వలన విధించే శిక్షలు, ఎదుర్కొనే న్యాయపరమైన చిక్కులను రైతులకు వివరించాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు 'సంకల్పం' కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతీ జిల్లాలో గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు మరింత పటిష్టంగా డైనమిక్ వాహన తనిఖీలను ఆకస్మికంగా చేపట్టాలన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహన తనిఖీలను కుణ్ణంగా చేపట్టాలని, ఆధునిక సాంకేతికతను, స్నిఫర్ డాగ్స్ ఇప్పటికే గుర్తించిన హాట్ స్పాట్ల వద్ద తనిఖీలు చేపట్టాలన్నారు. గంజాయి అక్రమ రవాణకు తరుచూ పాల్పడే వారిపై పీడీ యాక్టును ప్రయోగించాలన్నారు. గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న నిందితులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వారిని అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీలకు రేంజ్ డిఐజి ఆదేశించారు. దీపావళి పండగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా విక్రయించే షాపులు, గోడౌన్లును తనిఖీ చేసి, వారి లైసెన్సులు తనిఖీ చేయాలని, భద్రత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనధికారంగా బాణసంచా విక్రయాలు జరగకుండా చూడాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. బాణనంచా షాపులు, గోడౌన్లు వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను డిఐజి ఆదేశించారు. పేకాట స్థావరాలను గుర్తించేందుకు నిఘా పెట్టాలని, జిల్లాల్లో ఎక్కడా జూదం, క్రికెట్ బెట్టింగు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నేరాలను నియంత్రించుటలో భాగంగా ప్రతీ జిల్లాలోను క్రైం ప్రోన్ ఏరియాలను గుర్తించి, సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఏ తరహా నేరం జరిగినా సిసి కెమెరాల్లో నేరానికి సంబంధించిన వీడియోలు నిక్షిప్తమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి, పంపాలన్నారు. సైబరు నేరాలను నియంత్రించుటలో భాగంగా ప్రజలకు సైబరు మోసాలు పట్ల అవగాహన కల్పించాలన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు సైబరు మోసాలకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సైబరు మోసానికి గురైతే 1930కు ఫిర్యాదు చేసే విధంగా చూడాలని, గతంలో నమోదైన సైబరు కేసుల్లో బ్యాంకు అకౌంట్లలో ఫ్రీజ్ అయిన నగదు బాధితులకు తిరిగి చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దర్యాప్తులో ఉన్న హత్య కేసులు, లాంగ్ పెండింగు కేసులను, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు సంబంధించి నమోదైన రేప్, వరకట్న మరణాలు, పోక్సో కేసులను రేంజ్ డిఐజి సమీక్షించి, దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలని, నిందితులు న్యాయస్థానాల్లో శిక్షింపబడే విధంగా సాక్ష్యాలను, సాంకేతిక ఆధారాలను సేకరించే విధంగా దర్యాప్తు అధికారులు చర్యలు చేపట్టే విధంగా చూడాలని జిల్లా ఎస్పీలను ఆదేశించారు.

10-10pg10exHMNWJQE.qxdo/p:10-10pg10exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1





# రెండో యూత్ టెస్టులో భారత్ భారీ స్కోరు

## ఆస్ట్రేలియాపై తొలి ఇన్నింగ్స్‌లో 492 పరుగులు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో యూత్ టెస్టులో భారత్ అండర్-19 జట్టు భారీ స్కోరు చేసింది. యువ భారత్ బ్యాటర్ హర్వంశ్ సింగ్ పంగాలియా 143 బంతుల్లో 117 పరుగులు, 7 ఫోర్లు, 6 సిక్సులతో శతక్కొట్టడంతో ఈ మ్యాచ్ రెండో రోజు భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 133.3 ఓవర్లలో 492 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. సౌరాష్ట్ర వికెట్ కీపర్, బ్యాటర్ హర్వంశ్ వీరోచిత సెంచరీతో అదరగొట్టాడు. ఓవర్ నైట్ స్కోరు 316/5తో ఆట కొనసాగించిన భారత్ జట్టు ఆరంభంలోనే క్రితం రోజు బ్యాటర్ కెప్టెన్ సోహమ్ పట్వర్ధన్ 63 పరుగులు, 6 ఫోర్లు చేసి వికెట్‌ను కోల్పోయింది. ఓవర్ నైట్ స్కోరుకు కేవలం2 పరుగులు మాత్రమే జోడించి అతను పెవిలియన్ చేరుకున్నాడు. ఈ దశలో హర్వంశ్ లోయర్ ఆర్డర్ బ్యాటర్లతో కలిసి జట్టును నడిపించాడు. మొహమ్మద్ ఇనాన్ 26 పరుగులు, 4 ఫోర్లు చేసి సహకారం అందించడంతోట 7వ వికెట్‌కు వీరిద్దరూ 54 పరుగులు జోడించారు. ఇనాన్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన సమర్థ్ నాగరాజ్ 20 పరుగులు, 1 ఫోరు, 2 సిక్స్‌లుతో కలిసి జట్టు స్కోరును 400కు పైగా చేర్చాడు. అయితే కాసేపటికే సమర్థ్‌తో పాటు, చేతన్ శర్మ ఒక్క పరుగు కూడా చేయకుండానే లచ్లాన్ రనాల్డ్ ఒకే ఓవర్లో పెవిలియన్ చేర్చడంతో 401 పరుగులకు భారత్ 9 వికెట్లు కోల్పోయింది. ఇక ఆలౌట్ లాంఛనమే అనుకున్న దశలో ఆఖరి వరుస బ్యాటర్ అన్‌మోల్ జీత్ సింగ్ 50 పరుగులతో క్రీజులో మొండిగా నిలువడంతో హర్వంవ్ పరుగుల్ని చక్కబెట్టాడు. ఈ క్రమంలో అతను సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 10వ వికెట్‌కు ఏకంగా 90 పరుగులు జోడించాక హర్వంశ్‌ను కింగ్సెల్ పెవిలియన్ చేర్చడంతో భారత్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆస్ట్రేలియా అండర్-19 జట్టులో ఏకంగా తొమ్మిది మంది బౌలింగ్‌కు దిగడం గమనార్హం. ?ఇందులో ఓలీ పాటర్సన్, హ్యారీ, క్రిస్టియాన్ హోవ్, రనాల్డో తలా 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా జట్టు ఆట నిలిచే సమయానికి 44 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. ఓపెనర్లు రిలే కింగ్సెల్ 4 పరుగులు, సమన్ బడ్జ్ 5 పరుగులు చేసే టప్పటికి భారత్ బౌలర్లు వారిని కట్టడి చేశారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ ఓలీవర్ పెక్ 61 పరుగులు, 8 ఫోర్లు, 1 సిక్స్ చేయగా, అలెక్స్ లీ 45 పరుగులు, 6 ఫోర్లతో అభేద్యమైన 4వ వికెట్‌కు సరిగ్గా 100 పరుగులు జోడించారు. మొహమ్మద్ ఎనాన్‌కు 2 వికెట్లు దక్కగా, అన్‌మోల్ జీత్ 1 వికెట్ తీశాడు.



### మహిళా టి20 వరల్డ్ కప్:

# దూసుకుపోతున్న ఆస్ట్రేలియా

## 60 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చిత్తు

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024లో ఆస్ట్రేలియా మహిళా జట్టు వరుస విజయాలతో దూసుకుపోతోంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 60 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 88 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేసింది. బెత్ మూబీ 40 పరుగులు, ఎల్లిస్ ఫెర్రీ 30 పరుగులు, అలైసా హీలీ 26 పరుగలు చేసి ఓ మోస్తరు స్కోర్లతో రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో అమేలియా కెర్ 4 వికెట్లతో సత్తా చాటింది. అలాగే బ్రూక్ హ్యాలీడే 2 వికెట్లు, రోస్‌మేరీ మెయిర్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం 149 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ జట్టు ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి 19.2 ఓవర్లలో 88 పరుగులకే కుప్పకూలింది. మెగాన్ షట్ 3 వికెట్లు, సదర్ ల్యాండ్ 3 వికెట్లు తీసి న్యూజిలాండ్‌ను కోలుకోలేని దెబ్బకొట్టారు. సోఫీ మాలినెక్స్ 2 వికెట్లు, జార్జియా వేర్హమ్ 1 వికెట్లు, తహిళ మెక్‌గ్రాత్ 1 వికెట్‌ను దక్కించుకున్నారు. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో జార్జియా ప్లిమ్మర్ 29 పరుగులు, సుజీ బెట్స్ 20 పరుగులు, లియా తహుహు 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఈ గెలుపుతో ఆస్ట్రేలియా గ్రూప్-ఎలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. పాక్, న్యూజిలాండ్ రెండు మూడు స్థానాలను దక్కించుకోగా, భారత్ 4వ స్థానంలోనూ, శ్రీలంక 5వ స్థానంలో కొనసాగుతున్నాయి.

# ప్లేయర్ ఆఫ్ ది మంత్ నుండి భారత్ ఔట్

## ఆస్ట్రేలియా, శ్రీలంకకు దక్కిన ఛాన్స్

### టీమిండియాకు ఊహించని షాక్ ఇచ్చిన ఐసిసి

**ఢిల్లీ:** టీమిండియాకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఊహించని షాక్ ఇచ్చింది. సెప్టెంబరు నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ కావడానికి రేసులో ఉన్న పోటీదారుల పేర్లను క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించి గత నెలల్లో పలు జట్ల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ మ్యాచ్‌ల్లో ఆడిన ఆటగాళ్ల పెర్ఫామెన్స్ ఆధారంగా బలమైన ప్లేయర్లను ఎంపిక చేశారు. అయితే స్వదేశంలో బాంగ్లాదేశ్‌ను ఘోరంగా ఓడించిన టీమిండియాకు ఆ నెలలో ప్లేయర్ ఆఫ్ ది మంత్‌కు పోటీలో మాత్రం చోటు దక్కలేదు. ఈ పోటీదారులుగా ఒక్క భారతీయ ఆటగాడు కూడా ఎంపిక కాకపోవడంతో టీమిండియా తీవ్ర నిరాశను కలిగించింది. పురుషుల విభాగంలో ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్, శ్రీలంకకు చెందిన ప్రభాత్ జయసూర్య, కమిందు మెండిస్‌లు ఎంపికయ్యారు.

ఈ ముగ్గురు ఆటగాళ్లు తమ జట్టు కోసం అద్భుతంగా రాణించారు. ఈ జాబితాలో మొదటి పేరు ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్‌ది కావడం గమనార్హం. గత నెలలో స్కాట్లాండ్, ఇంగ్లండ్‌లపై తన ప్రదర్శనతో ట్రావిస్ వార్తల్లో నిలిచాడు. స్కాట్లాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ల, హెడ్ తొలి మ్యాచ్లఓనే 80 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత సౌతాంప్టన్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో 59 పరుగులు చేశాడు. అతను నాటింగ్‌హామ్ వన్ డే ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లో 154 పరుగులతో అజేయమైన ఇన్నింగ్స్ ఆడాడు. బౌలింగ్‌లో 2 వికెట్లు కూడా తీసుకున్నాడు. దీని తర్వాత బ్రిస్టల్‌లో బ్యాట్‌తో 31 పరుగులు చేసి 4 వికెట్లు పడగొట్టాడు. ఈ విధంగా ఓవరాల్‌గా సెప్టెంబరు నెలలో ట్రావిస్ హెడ్ 9 వైట్ బాల్ మ్యాచ్లట్ల 430 పరుగులు చేసి 6 వికెట్లు కూడా తీశాడు. అలాగే ఈసారి ఐసీసీ శ్రీలంక నుండి ప్లేయర్ ఆఫ్ ది మంత్ కోసం ఇద్దరు ఆటగాళ్లను ఎంపిక చేసింది. వారిలో ఒకరు స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య, మరొకరు కమిందు మెండిస్. జయసూర్య ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లపై మొత్తం 3 టెస్టులు ఆడి 27.90 సగటుతో 21 వికెట్లు పడగొట్టాడు. 15 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్ విజయంలో జయసూర్య బౌలింగ్ కీలకంగా మారింది. మరోవైపు తన బ్యాటింగ్‌తో వరుస రికార్డులు సృష్టించిన కమిందు నిత్యం వార్తల్లో నిలుస్తున్నాడు.

అతను సెప్టెంబరు నెలలో నాలుగు టెస్టుల్లో 90.20 సగటుతో 451 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను తన రంగేట్రం తర్వాత మొదటి ఎనిమిది టెస్టుల్లో వరుసగా 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసి రికార్డును కూడా సృష్టించాడు. ఇక మహిళా విభాగంలో ప్లేయర్ ఆఫ్ ద మంత్ కోసం ఐసీసీ ముగ్గురు ఆటగాళ్లను ఎంపిక చేసింది. వారి ప్రదర్శన ప్రశంసనీయమైనది. ఈ జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన టామీ బ్యూమాంట్, ఐర్లాండ్‌కు చెందిన అమీ మాగ్వైర్, యూఏఈకి చెందిన ఇషా ఓజాలకు చోటు దక్కింది. ఈ ఆటగాళ్లు సెప్టెంబరు నెలలో తమ జట్ల తరపున అద్భుతాలు సృష్టించారు. వారిలో ఎవరు విజేతగా నిలుస్తున్నారనేది ఆసక్తికరమైంది.



### ఐటీఎఫ్ మహిళా టోర్నీలో

# రష్మిక, స్మృతి విజయం

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నమెంట్‌లో తెలంగాణ క్రీడాకారిణులు భమిడిపాటి శ్రీవల్లి రష్మిక, స్మృతి భాసిన్ శుభారంభం చేశారు. ఈ మహిళల టోర్నమెంట్ సింగిల్స్‌లో తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో రష్మిక 7-5, 6-1తో భారత్‌కే చెందిన సోనల్ పాటిల్‌పై నెగ్గింది. అలాగే స్మృతి 4-6, 6-0, 6-2తో ఫ్రాన్స్‌కు చెందిన ఐదో సీడ్ కరోలాన్ డెలానేపై సంచలన విజయం సాధించింది. తెలంగాణకే చెందిన మరో ప్లేయర్ హుమేరా బహార్మస్ కూడా రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. తొలి రౌండ్‌లో హుమేరా 7-5, 6-4తో భారత్‌కు చెందిన అమోదిని నాయక్‌పై గెలిచింది. ఇక డబుల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ చిలకలపూడి శ్రావ్య శివాని-ఫ్రాన్స్‌కు చెందిన కరోలాన్ డెలానే జోడీ క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. తొలి రౌండ్‌లో శ్రావ్య శివాని-కరోలాన్ ద్వయం 7-6 (7/3), 6-3తో శ్రీనిధి బాలాజీ-హర్షిని నాగరాజ్ జంటను ఓడించింది.

### షాంఘై ఓపెన్ మాస్టర్స్ టెన్నిస్‌లో..

# ఓడిన బోపన్న జోడీ

**ఢిల్లీ:** షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ప్రొఫెషనల్స్-1000 టోర్నీలో భారత్‌కు నిరాశే ఎదురైంది. భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్నకు ఈ టోర్నీలో చుక్కెదురైంది. షాంఘై ఓపెన్ మాస్టర్స్ టోర్నీ నుండి రోహన్ బోపన్న- క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్ ద్వయం ప్రీక్వార్టర్స్ ఫైనల్లో నిష్క్రమించింది. షాంఘైలో జరిగిన ఈ టెన్నిస్ టోర్నమెంట్‌లో పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్స్ ఫైనల్లో ఐదో సీడ్ బోపన్న-డొడిగ్ జోడీ 6-7 (5/7), 6-2, 12-14తో సూపర్ ట్రైబ్రేక్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన వెస్లీ కూలాఫ్-క్రొయేషయాకు చెందని నికోలా మెక్‌టిక్ ద్వయం చేతిలో పోరాడి ఓడిపోటమి పాలైంది. గంటా 45 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న-డొడిగ్ జోడీ నాలుగు ఏఎస్‌లు సంధించి, రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ఈ నేపథ్యంలో తమ సర్వీస్‌ను రెండు సార్లు కోల్పోవాల్సి వచ్చింది.



ప్రీక్వార్టర్ ఫైనల్లో ఓడిన బోపన్న-డోడిఇగ్‌లకు 34,100 డాలర్లు (భారత్ కరెన్సీలో 28 లక్షల 63 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. కాగా ఇదే టోర్నీ పురుషుల సింగిల్స్ విభాగంలో సెర్బియా దిగ్గజం నోవాక్ జోకోవిచ్ ప్రీక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. మూడో రౌండ్‌లో జోకోవిచ్ 6-1, 6-2తో ఇటలీకి చెందిన ఫ్లావియో బొబోలిపై గెలుపొందాడు. టాప్ సీడ్, ఇటలీకి చెందిన యానిక్ సినెర్, మూడో సీడ్ స్పెయిన్‌కు చెందిన అల్‌కరాజ్, రెండో సీడ్ జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్ కూడా ప్రీక్వార్టర్సలోక ప్రవేశించారు.

# యుపిఐ లైట్, వ్యాలెట్ పరిమితుల పెంపు..

**ముంబై, అక్టోబరు 9:** డిజిటల్ పేమెంట్స్‌కు సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక నిర్ణయాలను ప్రకటిం చింది. యుపిఐ లైట్ వ్యాలెట్ పరిమితి రూ. 5వేలకు పెంచింది. ఆర్‌బిఐ ద్రవ్య పరిమితి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను ప్రకటిస్తూ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ విషయాన్ని వెల్లడిం చారు. యుపిఐ లావాదేవీల్లో నగదు చెల్లింపు పరిమితుల పెంపు వినియోగ దారులకు డిజిటల్




చెల్లింపులను మరింత సులభ తరం చేయడానికి దోహదపడు తుందని చెప్పారు. ప్రతి లావాదేవీకి యుపిఐ లైట్ పరిమితిని ప్రస్తుతమున్న రూ.500 నుంచి రూ.1000కి పెంచు తున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. అలాగే యుపిఐ లైట్ వ్యాలెట్ పరిమితిని ప్రస్తుతమున్న రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రతి లావాదేవీకి యుపిఐ 123పే లిమిట్‌ను కూడా రూ.5వేల నుంచి రూ.10వేల కు పెంచారు. యుపిఐ సేవల ద్వారా డిజి టల్ చెల్లింపులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా భారత ఆర్థిక రంగం పూర్తిగా మారిపోయింది. ఎలాంటి పిన్ ఎంటర్ చేయకుండా నే యుపిఐ పేమెంట్స్ చేయడానికి యుపిఐ లైట్ సేవలు సహకరిస్తాయి. ప్రస్తుతం ప్రతి లావాదేవికి దీని పరిమితి రూ.500ఉండగా, ఆమొత్తాన్ని రూ.వెయ్యికి పెంచారు. ఇక యుపిఐ లైట్ సేవలు పొందా లంటే, అందు కోసంయుపిఐవ్యాలెట్ లో బ్యాలెన్స్ ఉం డాలి. తాజాగా దాని పరిమితి ని కూడా పెంచారు. యుపిఐ 123పే అనేది స్మార్ట్ ఫోన్ కాకుండా ఫీచర్ ఫోన్లు ఉపయో గించే విని యోగ దారులకు సంబంధించి నది.






# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఉదయమంతా లాభాల్లో కొనసాగిన సూచీ, ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి షేర్లలో అమ్మ కాలు సూచీలను పడేశాయి. వరుసగా ఆరు రోజుల అనంతరం మంగళ వారం లాభాల్లో ముగియగా, బుధ వారం మరోసారి సూచీలకు నష్టాలు తప్పలేదు. దీంతో నిఫ్టీ మరోసారి 25వేల దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 167 పాయింట్లు నష్టపోయి 81,467 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 31.20 పాయింట్ల నష్టంతో 24,981 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.96గా ఉంది. ఐటిసి, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్ అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోగా, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, మారుతి సుజుకీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.